ప్రగతి

సచిత్ర వారపత్రిక

❖ 29-11-74

60 పైసలు

నీరాజనం

[నవంబరు 30న గురజాడ వర్ధంతి]

ఓ కవీ! గురజాడ సుకవీ!
చీకటిని పోకార్చిన రవీ,
నీదు వర్ధంత్యుత్సవాంచిత
వీధిలో నీరాజనమ్ములు.

ఎందుకా? ఆకాశమందున
అందకుండా బోవు భాషా
సుందరిని భువి జేర్చినందుకు—
అందరికి అందించినందుకు—

ఎందుకా? పండితుల కొరకే
విందుసల్పెడి సాహితీ సుధ
పామరులకును పంచినందుకు—
పదుగురకు మేలూర్చినందుకు—

కాల్పనిక గాథాళి నీలో
కన్ను గానని కవికి, దివిటీ
లెన్ను జూపి, సమాజ వృత్తము
లెన్నుకొనుటను నేర్పినందుకు

భాషలో, భావమున, పదముల
ప్రయోగములో కొత్త వాకిలి
తెరిచినందుకు నిన్ను తలతుము
నడచి ముందుకు నిన్ను కొలుతుము

మెత్తగా ముత్యాల సరముల
కొత్త ఛందము లిచ్చినాడవు
మారుమూల పద్యములకు కా
వ్యముల గౌరవ మిచ్చినాడవు

చిట్టి ముత్తైదువను, 'పూర్ణ'ను
ఎట్టులెవ్వరు మరువ జాలుదు
రట్టులే మీ 'మధుర వాణి'ని
అట్టులే మీ మధురవాణిని—

'డామనూ, పిథియసు'ల స్నేహము
'లవణ రాజు' కు కలుగు మోహము
'కన్య' రాజాన కాదు మాటలు
కావ్యముల కాపాడు కోటలు

దేశమంటే మట్టికాదని
దేశమంటే మనుషులేనని
తెలియజెప్పిన నీదు గీతము
దివ్వెవలె—మాకాయె వేదము

అందుకే మా వందనమ్ములు!
అందుకో మా వందనమ్ములు
నీదు నామము తలచినంతనే
నిజము మా హృది నందనమ్ములు!

— నాగభైరవ కోటేశ్వరరావు

సంపుటి . 6   సంచిక 35

ప్రగతి

సచిత్రవారపత్రిక

విజయవాడ – 4

29–11–74

ఎడిటర్

ముక్కామల నాగభూషణం

★ ★ ★

విషయసూచిక

సీరియల్స్ :

అసతోమా సద్గమయ	6
స్పందన	17
రాబిన్ హుడ్	62

కథలు :

సూర్యుడి మార్కు టార్చిలైటు - (వ్యంగ్యరచన)	16
మాయని గాయం (విశ్వసాహితి)	39
నూతన జీవితం	55

కవితలు .

నీరాజనం	1
కలియుగ ధర్మాలు	4
కలువ కోరిక	13
ఒక్క మాట	15
వృథా	23
మద్దె తరిగతోడు	30
మంజరి	48
పరిణామాలు	50
సుఖం	64

చెణుకులు

పదముగ్గురు సిండికేట్ కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. —

— పాట్నా వార్త

అంతే మరి. ఎప్పటి కెయ్యది లాభమో - అప్పటి కా సంస్థలోన జేరగవలయున్

* • *

వ్యవసాయదారులకు ఎక్కువ ఋణ సదుపాయాలు కల్పించాలి.

—బ్యాంకు ఉద్యోగుల డిమాండ్

లేకపోతే ప్రజలంతా సున్నం కలిపిన అన్నం తినక తప్పదుగా!—

ఇంకా:

సినిమా, వనితావాణి, వైద్యసలహాలు, ఆరోగ్యనిధి, నవ్వులు – పువ్వులు, మొ॥

ముఖచిత్రం :

"రాము రహీమ్" చిత్రంలో

బాలకృష్ణ

వ్యయప్రయాసలతో కూడిన విద్యావిధానం మారాలి

మూడవ తరగతి విద్యార్థి మూడు భాషలు నేర్చుకోవాలి. వాటితో పాటు ఎన్విరాన్‌మెంటల్ సైన్సు, మోరల్ సైన్సు, సోషల్ స్టడీస్ లాంటి సబ్జక్టులు కూడా చదివి తీరాలి. ఇవన్నీ చాలవని కాబోలు, సంస్కృత భాషను కూడా మూడవ తరగతి నుండీ బోధించాలని సలహాలిస్తున్నారు. —

ఉగ్గుపాలతోనే దేశభక్తిని రంగరించిపోయాలని కొందరు, పిన్నవయసులోనే సెక్సు బోధించడం ముఖ్యమని కొందరు, భారతీయ సంస్కృతిని అద్దంపట్టి చూపించడం అవసరమని మరికొందరు వాదిస్తున్నారు.

రకరకాల సూచనలు చేస్తున్న వివిధ రకాల విద్యావేత్తలు బహుశా తమ చిన్ననాటి విషయాలు మర్చిపోయి వుండాలి. లేదా? తాము చదువుకున్న రోజుల్లో విద్యార్థులు మూడు భాషలు చదువవలసిన పనిలేదని, ఇన్ని సబ్జక్టులానాడు లేవనీ, మాటిమాటికి "సిలబస్"ను మార్చలేదనీ, అయినప్పటికీ తాము అన్ని సబ్జక్టులలోనూ ప్రవీణులు కాలేకపోయామనీ వారికి తెలియదా? —

తెలిసివున్నట్లయితే పిల్లల నెత్తిన బండెడు బరువు పెట్టడానికి వారెందుకు సిద్ధపడుతున్నట్లు? పిల్లల మేధ వికసించకుండా, వారిని హడలగొట్టే పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నది దేనికు? భావి భారత పౌరులను సకల విద్యాపారంగతులను చేయడం కొరకేనా? —

నాలుగు వేదాలనూ పఠించడానికి, బ్రహ్మదేవుడంతటి వానికి నాలుగు ముఖాలు కావలసి వచ్చాయట. మరి, మనపిల్లలు ఒకేనోటితో పన్నెండు సబ్జక్టుల నెలా పఠించగలరు?" పైగా, విద్య గరపడానికి అనువైన పరిస్థితులను కల్పించవలసిన అవసరాన్ని గుర్తించకుండా, మాటిమాటికీ సిలబస్‌ను మార్చడం, రెగ్యులేషన్సు మార్చడం, పరీక్షలు పెట్టడం, తీసివేయడం, చివరకు డిగ్రీల ప్రసక్తే లేకుండా చేయాలనుకోవడం దేనికి?

విద్యావిధానంలో రోజుకొక మార్పురావడం, 'పాఠ్య పుస్తకాలు సరిగా లభించకపోవడం, రాజకీయవేత్తలు తమ స్వార్థంకొరకు విద్యార్థులను ప్రోత్సహించి సమ్మెలు చేయించడం, ఆపైన సీట్ల కొరత, అధికవ్యయం, నిరుద్యోగం మున్నగు సమస్యల వల్ల, విద్యార్థులకు చదువుమీద శ్రద్ధ పోయింది. ఎంత చదివినా లాభం లేదనే భావం ప్రబలింది. ఏదో ఒక వక్రమార్గంద్వారా 'పాస్' కావడానికి ప్రయత్నించడం ఎక్కువైంది. —

కాగా, విద్యావేత్తలు ఆశిస్తున్నదొకటి. ఆచరణలో జరుగుతున్నది మరొకటి అనే విషయం అందరికీ తెలిసినదే. కాబట్టి, డిగ్రీలు ఉంచడమా? తీసివేయడమా? అని కాకుండా, సులభమైన పద్ధతిలో, పిల్లలను ఆకర్షించే రీతిలో ఏదో ఒక వృత్తికి తోడ్పడే విధంగా విద్య గరపే విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. పిల్లల శారీరక, మానసిక శక్తిని వృద్ధి చేసే మార్గాలను అవలంబించాలి. —

కలియుగ ధర్మాలు

తధ్యమురా శిష్యా తధ్యమురా — ఇంక ఆనంద జీవితము తధ్యమయా ॥త॥
తధ్యమయా గురువ తధ్యమయా — ఇంక ఆనందజీవితము తధ్యమురా ॥త॥

సంసారులకు లేని స్వర్గసౌఖ్యాలింక
సన్యాసులకు లభ్యమవుతాయిరా ॥త॥
పీలికలు పేలికలు కలిసి కుట్టిన బొంత
విలువ బాగా పెరిగిపోతుందిరా ॥త॥

కనికట్టు విద్యలకు, గారడీ చేష్టలకు
గొప్పవారే మోసపోతారురా ॥త॥
మంత్రాలు తంత్రాలు మాయ మర్మాలకు
మంత్రులే ముగ్ధులై పోతారురా ॥త॥

కట్నాలు కానుకలు కలవారలిచ్చేటి
కనకంతో కాంతలను కొనవచ్చురా ॥త॥
కాషాయ వస్త్రాల వేషాల ముసుగులో
కలికి చెలువంతోడ కులకొచ్చురా ॥త॥

మృష్టాన్నముతో పాటు మద్యాన్ని సేవించి
యోగనిద్రలో మునిగిపోతున్నారా ॥త॥
గంజాయి దమ్మేసి, బంధనాల్ త్రెంచివేసి
బ్రహ్మలో లీనమైపోతున్నారా ॥త॥

“ నా ము ”

సంసారి కేముంది ? ఒంటరితనం తప్ప
సౌఖ్య మెక్కడనుండి వస్తుందయా ; ॥త॥
పొగలలో మరలలో, పొలములో పొగిలేటి
కష్టజీవుల కర్మ కంతేదిరా ! ॥త॥

సంసార సాగరపు దరి చేరవలెనంటె
సన్యాసులలో కలిసిపోవాలయా ॥త॥
మేము చెప్పినమాట మరచిపోకండమా
మళ్ళి తిరిగొస్తాము సెలవండయా ॥త॥

అసహాయ సిద్ధమయ్య

సీరియల్

ఎం.సి.ఆర్ రాధాకృష్ణ

(గత సంచిక తరువాయి)

3

ఇంటిముందు కారు ఆగిన శబ్దంవిని బయటకు వచ్చిన రామం, కారులో నుంచి దిగుతున్న మాధవ్‌ను చూసి ఆశ్చర్యపోయాడు.

"ఎవర్రా వచ్చారు?" అంటూ వచ్చిన శేషగిరి కూడా ఆశ్చర్యంలో మునిగిపోయాడు.

కళ్ళు పెద్దవిచేసి బాగా చూశాడు. సందేహంలేదు వచ్చినది జమీందారు గారి అబ్బాయే!

మాధవ్ దగ్గరకు రావటంతో, శేషగిరిలో చలనం వచ్చింది.

"దయచెయ్యండి....దయచెయ్యండి...." అంటూ, హడావుడిగా, పక్కనే ఉన్న నులక మంచాన్ని వేశాడు, కూర్చోమన్నట్లు చేతులు చూపుతూ!

మాధవ్ కూర్చున్న తరువాత, రెండు చేతులు కట్టుకొని పక్కనే నిలబడ్డాడు శేషగిరి.

తండ్రి ప్రవర్తన రామానికి జుగుప్స కలిగించింది.

"బాగున్నావా రామం?" అంటూ నవ్వుతూ అడిగాడు మాధవ్.

రామం మాట్లాడలేదు.

"నా మీద కోపం పోలేదన్నమాట!"

"అబ్బే... అదేం లేదండి" రామం తడబడ్డాడు.

"ఎంత మాట శెలవిచ్చారు.... తమమీద కోపమా!" అంటూ శేషగిరి మాధవ్‌తో అని "అదేమిట్రా! చినబాబుగారు రమ్మంటే మాత్రం అందరి యిండ్లకూ వస్తారా! ఏదో తాతలనాటి నుండి వారి దివాణంలో పని చేశాం. ఆ అభిమానంకొద్దీ వారు వచ్చారు. ఏమయినా వారు ప్రభువులు; మనం వారి భృత్యులం. చినబాబుగారికి నమస్కారం చెయ్యి." అన్నాడు రామాన్ని కోప్పడే ధోరణిలో.

"ఫరవాలేదు లెండి. మీతో చిన్న పని వుండి వచ్చాను." అన్నాడు మాధవ్!

"ఎంత మాట! తమరు స్వయంగా రావాలా. కాకితో కబురుచేస్తే వచ్చి వాలక పోయేవాడినా?" అన్నాడు శేషగిరి. నొచ్చుకుంటున్నట్లు.

"దానికేముంది." చినబాబు లేచి, కారు వైపు దారితీశాడు. చేతులు కట్టుకొని శేషగిరి అతని వెనుకనే వెళ్ళాడు.

శేషగిరితో మాధవ్ ఏదో అనడం, శేషగిరి తలవూపి గబగబ ఇంటిలోనికి వెళ్ళి చొక్కా వేసుకొని, ఎవరితో ఒక్క మాట

కూడా చెప్పకుండా వెళ్ళి కారెక్కటం. కారు కదిలి వెళ్ళిపోవటం....... క్షణంలో జరిగిపోయింది.

రామం, నులక మంచంమీద కూర్చుని ఆలోచనలో పడ్డాడు.

"ఆనాడు వాళ్ళు తండ్రిని తన్ని తగిలేశారు. తత్ఫలితంగా, వచ్చే కొద్దిపాటి ఆదాయం నిలిచిపోయింది.

ఆ దివాణంలో బ్రతికినంత కాలం, తండ్రి ఎంత లేకిగా బ్రతికాడో తనకు తెలుసు

అది ఆయన తప్పుకాక పోవచ్చు. గంపెడు సంసారం .... తక్కువ ఆదాయం. అతను మాత్రం చేయగలిగేదేముంది?

కానీ...కానీ....ఆరోజు అంత పరాభవం జరిగిన తరువాత కూడా, ఈ రోజు అక్కడికే వెళ్తున్నాడు. ఆ నాటి సంఘటన

అతనికి చీమ కుట్టి నట్లయినా అనిపించ లేదన్న మాట

"ఏమిట్రా అన్నయ్యా ... అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్!" అంటూ, వసుంధర రావటంతో రామం ఆలోచనలకు అంతరాయం కలిగింది.

నవ్వుతూ, అన్నవైపే చూస్తున్నది వసుంధర.

చిరిగిన పరికిణీ, అతుకుల బొంత లాంటి వోణీ అవికూడా మాసినవి, దాలీదాలకుండా ఉన్నాయి.

యవ్వనపు ఛాయలు భారంగా తొంగి చూస్తున్నాయి

"ఏమిటలా చూస్తున్నావ్. అడిగిన దానికి సమాధానం చెప్పకుండా!" చక్రల్లాంటి కళ్ళను గిర్రున తిప్పి, విచిత్రంగా చూస్తూ అడిగింది

"ఎంత చూసినా ఏం లాభం చెల్లీ, నేను నీ కోసం చేయ గలిగే దేముంది!" నిట్టూర్పుతూ అన్నాడు, రామం.

వసుంధర కోపంగా చూసింది ..." ఏమిటన్నయ్యా ఎప్పుడు చూసినా వేదాంతం మాట్లాడతావ్ ఇలా అయితే నేను నీతో మాట్లాడనే, మాట్లాడను."

రామం గట్టిగా నవ్వేశాడు.

"చెల్లాయిగారికి కోపం వచ్చిందన్న మాట ఏం లేదూ.... మా చెల్లాయి కోపం ఏమితేవటమా అని ఆలోచిస్తున్నాను."

"అదేమిటి! నువ్వేక్కడి కయినా వెళ్తున్నావా!" ఆశ్చర్యంగా అడిగింది.

ఆహా! ప్రస్తుతం కాదనుకో. కాని, ఎప్పుడైనా అమెరికా వెళతానుగా. అప్పుడు ఏం తేవాలా అని ఆలోచిస్తున్నాను"

"అదా సంగతి అయ్యగారు తిరుబడిగా పగటి కలలు కంటున్నారన్న మాట!

అప్పుడే అటుగా వచ్చిన దుర్గమ్మ అందుకొని అంది,

"ఇంకేం పని! తీరుబడిగా తిని, తిరగడం కోసం, ఆలోచనలతో కుస్తీ పడుతున్నాడు పాపం!"

ఆమె రాకతో, అన్నా చెల్లెల్లు నోరు మూసుకున్నారు.

మారుటి తల్లి నోట్లో నోరు పెట్టి మాట్లాడ గలిగే ధైర్యం వాళ్ళకేకాదు, ఆ పేటలోని మొత్తం జనాభాలోనే ఎవరికి లేదు.

"ఏమిటలా దిగేసిన మేకల్లా చూస్తున్నారు ఈ ఇంటి దారిద్రం, నా వక్కర్తి వల్ల అయేది కాదు. అన్నగారితో బాతాఖానీ వేయకపోతే, కాస్త సాయం రావచ్చుగా. నా తలరాత కొద్దీ దొరికారు ముదనష్టపు సంత!" అంటూ తిట్లకు లంకించుకుంది దుర్గమ్మ.

వసుంధర మాట్లాడకుండా వంట యింటి లోనికి వెళ్ళిపోయింది.

ఇంతలో వగర్చుకుంటూవచ్చాడు శేషగిరి.

"ఏదిఏమైనా వాళ్ళ తరహాయే వేరు. తిట్టినా, తిమ్మినా వాళ్ళకే చెల్లింది. ఎంత పెద్ద మనసు దొరగారిది! నన్ను పిలిచి, కూర్చొబెట్టి, మళ్ళీ ఉద్యోగం యిచ్చారు ఈ సారి ఏకంగా గుమాస్తాగా వేసేశారు. పెద బాబుగారితోనే మన పనంతా...." చెప్పుకొని పోతున్నాడు ఉత్సాహంగా.

"అదేమిటి నాన్నా! మళ్ళీ అదేకొలువా!"

పూర్వకథ

[శేషగిరి దివాణంలో నౌకర్. అతడికి పది మంది సంతానం. రెండో భార్య దుర్గమ్మ. శేషగిరి పెద్ద కొడుకు రాము. కూతురు వసుంధర. శేషగిరిని దివాన్ కొట్టగా విదేశాలనుంచి వచ్చిన చినబాబు మాధవ్, అతడికి బుద్ధి చెప్పాడు.]

రామం ఆశ్చర్యంగా అడిగాడు.

"దానికేముందిలే. ఏదో నాలుగు తగిలించారే అనుకో .... మరి ఈ రోజు పిలిచి ఉద్యోగం యివ్వలేదూ ? బ్రతుకున్న తరువాత ఏదో సర్దుకుపోవాలి మరి."

"అందుకే మన బ్రతుకులంటే వాళ్ళకు అంత చులకన." రామం కోపంగా అన్నాడు.

"ఏమిటిరా, నీగోల ?" శేషగిరి విసుక్కున్నాడు.

"కాకపోతే ఏమిటి నాన్నా ఇది? ఆరోజు యింటికి వచ్చిన తరువాత, వాళ్ళను ఎంతగా ఈసడించుకున్నావ్ ? ఛస్తే, వాళ్ళ ముఖం చూడనన్నావు. మళ్ళీ యిదేమిటి ? నాకేం నచ్చలేదు ?"

"చాల్లేవోయ్, నీ గోల ! కోపంలో ఏదో వాగాను. అయితే ? దానికేముంది. అలా అని మడికట్టుకొని కూర్చుంటే, బ్రతుకు తెరువు మాటేమిటి ?"

"బాగానే ఉంది వరస ; మింగ మెతుకు లేదుగాని, మీసాలకు సంపంగి నూనె" అన్నట్లు. అందరూ మింగేవాళ్ళేగాని, సంపాదించేవాళ్ళు ; అబ్బాకి నీతులు చెప్తున్నాడు. ఏదో ఆ దేముని దయవలన మళ్ళీ ఉద్యోగం వచ్చింది. సంతోషించక, పాడుగోల .... పాడుగోల ...." అంటూ విసుక్కుంది దుర్గమ్మ ;

"సరి.... సరి... అసలు సంగతి మర్చిపోయాను. ఈ గొడవలోపడి ; రేపు తెల్లవారగానే నీ ప్రయాణం. నిన్ను విశాఖపట్నం తీసుకువెళ్ళిపోతారట చినబాబుగారు. అక్కడ నీకు చదువు చెప్పిస్తారట కూడా ; నువ్వంటే వారికి చాలా యిష్టం ;" శేషగిరి సంబరంగా అన్నాడు.

"నేను వెళ్ళను...." రామం స్థిరంగా అన్నాడు

"అదృష్టం అందలం ఎక్కిస్తానంటే, బుద్ధి బురదలోకి లాగిందట. వారు ముచ్చటపడి, చదివిస్తానంటుంటే, ఇదేం పొయ్యేకాలం...." అంటూ రుస రుస లాడింది. దుర్గమ్మ ;

శేషగిరి, క్షణం రామం వైపు చూసి.... తరువాత అన్నాడు.

"ఒరే.... నే నొక మాట చెప్తాను, వింటావా ?"

"ఏమిటి, నాన్నా అది ?"

"నీకు వాళ్ళ తీరు నచ్చక పోవచ్చు. కాని చదువు చేదు కాదుగా ; అదీకాక, అక్కడ నీకు బాగులేకపోతే, వెంటనే వచ్చెసెయ్.... కాదనను. కాని, నువ్వు చదివి ప్రయోజకుడివి కావాలి. నీ తరువాత చెల్లెళ్ళు, తమ్ముళ్ళు ఉన్నారు. వాళ్ళందర్నీ నా ఒక్కడి రెక్కల కష్టంతో అభివృద్ధి లోనికి తేవడం. వట్టిమాట. వసుంధర వెళ్ళిచేయాలి.... ఎదిగే ఆడపిల్లల అవసరాలు చూడాలి. నా బాధ్యతల్ని మోసేందుకు నిన్ను కనక పోయినా, ఈ బాధ్యతలలో నువ్వు కొన్ని స్వీకరించక తప్పదు."

రామం, మాట్లాడకలేక పోయాడు.

"ఏమంటావ్ ?" శేషగిరి రెట్టించాడు.

"నీ యిష్టం...."

"నీ చదువయిపోతే, వారి ఫ్యాక్టరీలోనే ఏదో ఉద్యోగం కూడా వారే ఇప్పిస్తారు"

'సృష్టిలో మధురాతిమధురమైనది స్నేహం'

మీరు 125 దేశాలలోని లక్షలాది స్త్రీ, పురుషులతో కలం స్నేహం చేయాలంటే, విదేశాలలో "ఇండియన్ ఫ్రెండ్స్ హాబీ ట్రాటర్"గా వ్యవహరింపబడుచున్న ఈ సంఘంలో సభ్యులుగాచేరండి. వివరాలుగల 10 పేజీల ఉచిత ప్రాస్పెక్టస్‌కై 65 న. పై. ల స్టాంపులు పంపుతూ వ్రాయండి.

Bhagat Sing Pen-Friends Association,
PAMIDIPADU
Addanki (T.k.), Prakasam (Dt), A. P.

అక్కడి వ్యవహారాలన్నీ చినబాబు గారేగా చూసేది. మనకు మంచిరోజులు వచ్చాయి...." అన్నాడు. శేషగిరి

4

"ఏటిమావా . అగుపడ్డమె మానీశావ్." గ్లాసు అందిస్తూ అడిగింది సీతాలు

"ఏటిసెయ్యమంటావె ఈమధ్దినటొత్తిగా యీలు సిక్కడంనేదు ఒక్కడిన్ని... ఎంత కనిపెస్తాను, ఎదవది. సుక్కను కోడాని కూడా యీలు పడ్డంనేదు," అన్నాడు. సింహాచలం ముందు చప్పరిస్తూ.

"కాల్చిన సేపముక్క ఉంది. సంజు కిస్మంటావేటి ?"

"ఒట్టాయే ఏదో ఒకటి. ముందేసు కున్నపుడు జిహ్వకి పదిరగా తగలాల. నేక పోతే, దీనబ్బ మజా ఉంనెదు"

సీతాలు, అందించిన చేపముక్క కొరుకుతూ, గ్లాసు ఖాళీచేశాడు. సింహాచలం.

"మరోగలాసు ఇచ్చేనా ?"

"ఇవ్వు. సుక్క మొగం సూసి శాన్నాళ్ళయింది."

రెండో గ్లాసు కూడా ఖాళీచేసి నెమ్మదిగా లేచాడు సింహాచలం

"డబ్బులు మాటేటి మావా .... సల్లగ ఎల్లిపోతన్నావ్ " సీతాలు గటిగా అడిగింది.

"పాత బాకీలో నెక్కేసుకో." అన్నాడు సింహాచలం మత్తుగా.

సీతాలు ఏదో గొణుక్కుంది.

సింహాచలం మెల్లిగా బయటపడ్డాడు.

తెలని వెన్నెల పిండారబోసినట్లు వుంది. సముద్రం హోరుమంటూ తెక్కిస్తూంది. ఇసుకలో నెమ్మదిగా కాళ్ళీడ్చుకుంటూ గుడిసెవైపు దారితీశాడు సింహాచలం.

"నొరేడి? సింహాచలమేనా ?" పోలయ్య పలకరించాడు

"నేనే... నేన్రా. ఏటి కావాల నీకు?" వరమిచ్చే దేవుడిలా అడిగాడు.

"ఓహో .. సుక్కమీదున్నావేటి ?" ఎటి కత మావో. ఇయ్యాల సేపలు దండిగా తగిలాయా. బలే ఖుషీగున్నావే ?" పోలయ్య నవ్వాడు గటిగా ,

"ఓరే ... పోరా , పొడుపు సూసి వొలెయ్యాల్రా. గండుబిల్లి సన్నాసి, నా సామిరంగా. పడకేటి సేస్తాయి? సర్లేగానొరే పోలయ్యా, నువ్వేడకెళ్తన్నావ్. సుక్కకేనేటి ?"

"సర్లే అందరికీ నీలాగా జరగొద్దూ, నీకయితె సంపాయించి పెట్టడానికి సెట్టంత కొడుకున్నాడు. నాకెవరున్నారు ?"

కొడుకు ప్రశక్తి రాగానే సింహాచలం కస్సుమన్నాడు.

"కొడుకా ? ఆడు కొడుకేట్రా....కొరివి. నాను సస్తే, నా తలకొర్రివికూడా ఎట్టడు. ఎదవ. ఆ డూసెత్తకు"

"అదేటి మావా. కాదంటే మాత్తరం ఆడు నీ కొడు గాకుండా పోతాడేటి ?"

"ఓరే.... పోలి.... నానొకటి సెప్తాను, ఇనుకో : నాను కన్నంతలో ఆడు నా కొడుకూ గాడు.... నేనాడి అయ్యనిగాను. అదీ సంగెస్సెం.... ఈ నోకంలో ఎవుడికెవుర్రా ? అంతామాయి.... సుక్కమాయ." అన్నాడు, సింహాచలం.... వేదాంత రహస్యం చెప్తున్నట్లు.

పోలయ్య నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

ఇసుకలో చతికిలబడి.... పాట అందుకున్నాడు. సింహాచలం.

"సలవి ఎన్నెల్లో నా సామిరంగా
సక్కని వొలేస్తే నా సామిరంగా
తప్పెలుగ సేపలు నా సామిరంగా
సక్కంగ పడతాయి నా సామిరంగా"

"ఓరయ్:.... నువ్విడనున్నావా.... ఎతకలేక సచ్చాననుకో, సర్లే... గుడిసెకి పోదాం పద."

"ఎవ్వడాడు ?" మత్తుగా అడిగాడు.

సింహాచలం.

"నేనయ్యా. రామిగాడిని. అమ్మ నిన్ను రమ్మంది."

"ఎందుకురమ్మన్నాదా! నానేటి పేస్నాల్లనేటి. పొట్టకిపోడానికి నాను రాను...." మొండిగా అన్నాడు. సింహాచలం

"ఏహె... ఏటియాగి సేస్తన్నావ్. తప్ప తాగి ఏటి కూస్తున్నావో. తెలీదం నేడేటి, నెగు. నెగు...పొద్దుపోనాది!" రామిగాడు కసిరాడు.

సింహాచలం, నెమ్మదిగా లేచి గుడిశ ముఖం పట్టాడు.

అది విశాఖపట్టణంలో ఒక బెస్తవాడ. అక్కడ చేపలు పట్టేవాళ్ళు లున్నారు. వాళ్లలో కొందరు, పక్క 'బిజినెస్' లు కూడా చేస్తుంటారు. ఆ వాడలో గుడిశలున్నాయి. గుడిశలమధ్య రోడ్డుగా చలామణి అవుతున్న మురిగి కాలువ ఉంది. అక్కడి మనుషులు అందులోనే, నిశ్చింతగా నడిచిపోతుంటారు. పగలు, మగవాళ్ళు. చిన్న పడవలమీద సముద్రం మీదికి పోతారు ఆడవాళ్ళు. చెట్ల కింద చేరి పిచ్చా పాటీ మాట్లాడుకుంటారు. పిల్లలు, మురికాల్వలలో కేరింతలు కొడుతూ, పందులతో పోటీపడి ఆడుకుంటారు 'మరీ పిల్లకాయలు. పెద్దకాయలు కాని వాళ్ళు. ఏ మర్రిచెట్టు నీడలోనో చేరి పేకాట ఆడుకుంటారు. రోడ్డుమీద ఏరుకొని వచ్చిన బీడీ పీకలూ, సిగరెట్ పీకలూ పందెం పెట్టి సీరియస్‌గా ఆడేస్తుంటారు

ఆ వాడలో కొందరున్నారు. వాళ్ళు చేపలు పట్టారు. ఏ కిళ్ళీకొట్టు దాపులలోనో తచ్చాడుతుంటారు. అప్పుడప్పుడు వీళ్ళకు ఏ కాకి ద్వారానో కబురు వస్తుంది. పిలిపించిన పెద్దవాళ్ళ పనులుచేసి పెట్టి, చిత్తుగా డబ్బు సంపాదిస్తారు. ఆ డబ్బుతో సుఖం కొనుక్కుంటారు. మస్తుగా తాగుతారు. జల్సాగా గడిపేస్తారు డబ్బు అయిపోగానే, మళ్ళీ పిలుపుకోసం ఎదురు చూస్తుంటారు.

వీరిలోనే, ఇంకొకరకం వ్యక్తులున్నారు. వాళ్ళు "స్మగ్లింగ్" వ్యాపారం చేస్తారు. వీళ్ళ పరిచయాలన్నీ బంగళాలలో ఉండే పెద్ద పెద్ద దొరబాబులతోనే! ఈ బిజినెస్‌లో బాగా సంపాదిస్తారు సంపాదించిన డబ్బుతో ఆడవాళ్ళను కొంటారు. తిరిగి లాభాలకు అమ్ముకుంటారు. 'బ్రోతల్' గృహాలలో పెట్టుబడులుంటాయి. వీళ్ళకు సారాభట్టీల దగ్గర నుండి, దొంగ బంగారం రవాణా వరకూ, అన్నింటిలోనూ ఆరితేరి ఉంటారు.

ఉదయాన్నే లేచి, రామిగాడు "టౌన్" కు బయల్దేరాడు. నా గుండెల్లో ఏదో గుబులుగా ఉంది. చేయబోయే పని తలచుకోగానే ఒళ్ళు జలదరించింది

ఇంతలో రాజయ్య వచ్చి కలిశాడు

"ఏటన్నార్రా దొర!" అడిగాడు రామి.

"పని పూర్తిసేస్తే తలకోపాతిక ఇస్తాడట!"

"పాతికేనా!"

"ఈ యాలికి సరుకోమన్నాడు. ఏటోరా రామి. మనం పస్తేసి పెడితే అల్లకి ఏలకు ఏలు నాబాలొస్తాయి మనకొక పని ఎక్కువయ్య



అనేక యోగ్యతా పత్రములు పొందిన
దివ్య ఔషధం

దానికి గింజుకుంటారు" అన్నాడు రాజయ్య.

రామి మాట్లాడలేదు

"ఈ పన్లు చేసేకంటే చేపలమ్ముకుని బతకడం సుకం. గవర్నమెంటోడు వల కొనుక్కోడానికి అప్పిస్తాడట" అన్నాడు రాజయ్య.

"అప్పు నీకూ,నాకూ ఎవలిస్తార్రా! అల్లి కాడ అప్పు తేవాలంటే మద్ది నున్నోడికి సగం ముట్టచెప్పాల అక్కడున్నంది డబ్బులు కక్కమని రోజూ పేణాలు తోడేస్తారు. ఆ బాద లెవడు పడమన్నాడు! చేపలు పట్టినా ఏటి మిగులుద్ది? కంపెనీసరుకేడ దొరుకుద్ది? పిల్లెమ్మ లేడనుండొత్తారు? ఈ పన్లు కష్టమయితున్నా దిగాని, డబ్బులొచ్చినాక సుకం గుండొచ్చు" అన్నాడు రామి.

మాటల్లోనే ఇదరూ దొరబంగళా చేరారు.

"ఇంత ఆలీశమేట్రా.... దొర అగ్గయిపోతన్నాడు" అన్నాడు గుమ్మం దగ్గర ఎదురైన నౌకరు

ఇద్దరూ లోపలికి వెళ్ళారు.

తెల్లని ట్వీడ్ సూటులో, ఉలిపిరి కాగితం చుట్టిన యాపిలు పండులా ఉన్నాడు దొర సైపుకాలుస్తూ, ఠీవిగా నిలబడ్డాడు.

"ఎక్కడుంచద్దారు ఇంత సేపు.డబ్బు తీసుకొని పనిచేయడానికి కూడా ఇంత లేటా..." దొర చిరాగ్గా అన్నాడు.

ఎవరూ మాట్లాడలేదు.

"వెట్వాల్ రైట్. ఆ పెట్టెలు తీసుకుపోండి నేను చెప్పిన దగర అవి యిచ్చేసి తిరిగి వచ్చేయండి. అప్పుడు డబ్బిస్తాను. బట్ యుసీ.... ఎవరికీ అనుమానం కలగకుండా జాగ్రత్తగా ముగించుకు రావాలి పని. యునో...."

ఇద్దరూ తలలు ఊపారు.

"వెర్రివేషాలు వేశారో.. మీరూ, మీ పెళ్లాం పిల్లలు. అంతా సఫా! ఒళ్ళు దగ్గిర పెట్టుకొని, పనిచేసుకురండి" అన్నాడు దొర.

అతను ఇచ్చిన పెట్టెలు తీసుకుని బయట పడ్డారు

"పెళ్ళాం పిల్లల్ని సంపుతానంటాడు. మనకు పెళ్ళాలూ, పిల్లలూ ఏడున్నార్రా, కుర్రనాయాళ్ళం!" అంటూ నవ్వాడు రామి.

"నవ్వమాకు దొరకాన దేంజర్. ఏదయినా అయితే పీక తీసేయించాడు. ఇంతకుముందు ముడసర్లోవోడొకడు ఇన్నేసేవోడు. ఆడేదో కక్కుర్తి పడ్డాడని సంపించేసేడు." అన్నాడు రాజయ్య నవ్వకుండా.

పనిపూర్తిచేసి, దొర యిచ్చిన డబ్బు తీసుకొని ఇద్దరూ బయట పడ్డారు

"జాలరి పేటలో కొత్త గుంటొచ్చింది. దాన్ని మాటాడేసుకుంటే, మరో పాతిక డబ్బులేసుకో వచ్చు "అన్నాడు రాజయ్య.

"అదేటి! అది మనకి డబ్బులిస్తాదా?" ఆశ్చర్యంగా అడిగాడు, రామి

రాజయ్య నవ్వాడు .... "నువ్వొట్టి గొర్రివిరా. దాన్ని పాతిక్కి మాట్లాడుకుంటే, యూనివర్శిటీ కుర్రాడొకడున్నాడే.. ఆడికి పిచ్చెకానా ఉంది... దీన్ని. ఆడి కొప్పజెప్పామంటే. ఆడు ఏభై యిస్తాడు. నువ్వుండు. నానెళ్లి సెటిలు చేసుకొచ్చేస్తాను."

రాజయ్య వెళ్ళాడు... కొద్దిసేపట్లోనే తిరిగివచ్చాడు.

"బేరం ఫైనలు చేసేశాను ఆడు యీడనే మార్కెటు కాడ ఉండమన్నాడు. పోదాం పద"

ఇద్దరూ కురుపాం మార్కెటు దగ్గరకు వచ్చారు.

"ఒరే. రాజీ..." ఎవరో పిలిచారు.

"అదిగో... ఆడే...." రాజయ్య చూపించాడు.

రామి అటువైపు చూశాడు.

ఖరీదైన దుస్తులు, కొద్దిగా మాసి ఉన్నాయి .... జుత్తు చిందర వందరగా .... చెదిరి ఉంది... చేతివ్రేళ్ళమధ్య ఆత్మహూతి

కావించు కుంటున్న సిగరెట్టు....

ఆ వ్యక్తి పడిపడిగా రాజయ్య దగ్గరకు వచ్చాడు.

"అంత తొందరేటి బాబూ .... తఁవరి సంగతి నాకు తెలేదేటి అంతా మాట్లా దేశాను. గుంట అర పై కి తగ్గనన్నాడు. ఏటైకి ఒప్పించేసరికి. నా పేణం పోనా దనుకో" అన్నాడు రాజయ్య.

ఆ యువకుడు చిన్నగా నవ్వాడు. "ఎంత యితేనేం లేరా....సరుకు బాగా ఉండాలిగాని" అన్నాడు.

"అమమ్మ. అ యిసయం నాకొగ్గేయండి. వికార్పయిన సరుకు తవరి కేటి కావాలో నాకు తెలవదేటి. కొత్తనాగ సెప్తున్నారు." అన్నాడు రాజయ్య.

"సరే. పదు ..."

"ఏరా. రామిగా. నువ్వొస్తావా ?" రాజయ్య అడిగాడు.

ఈ వ్యవహారం రామిగాడికి కుతూహలంగా ఉంది

"నేనూ వొస్తాన్లె" అన్నాడు.

"వీడెవడు ?" అడిగాడు అతను.

"మావోడే. కొత్తగ సంగంలో సేరాడు. ఇంకా కొత్త. నాల్రోజులు పోతే వాడికే తెలిసొస్తాది." చెప్పాడు రాజయ్య.

రెండుమూడు సందులుదాటి. ఒక గుమ్మం ముందు ఆగారు. రాజయ్య మెల్లగా తలుపు తట్టాడు.

"హూ ఈజ్ దట్..." లోపలి నుండి. ఎవరో అడిగారు. ఆ గొంతు చాలా శ్రావ్యంగా ఉంది.

"నే నమ్మ గో రూ ...." అన్నాడు రాజయ్య.

తలుపులు తెరుచు కున్నాయి. రమారమి ఇరవై సంవత్సరాల వయస్సున్న ఆంగ్లో యిండియన్ యువతి ఎదురుగా నిలబడి ఉంది.

"ఈరే నమ్మా నే జెప్పలే...." రాజయ్య.

కలువ కోరిక

నింగిపై నెలరాజుని
నిండుగా చూడాలని
కోరిక కలిగె కలువభామకు,
కోటి దీపాల కాంతియై వెలుగు —
ఆకవిలో తాను కరిగిపోవాలని
కలలు కంటున్నదా కమలం;
కాని ....
దృష్టి తగులునని కాటోలు
పల్లవి కారు మబ్బులు
ఆ పల్లవి మామని క్రమ్ముకొని
కలువకి కానరాకుండ చేసే
అంతతో ఆగక కలువ చెలిని
కాటువేయుటకు మారుమార్గం —
ఎంచింపక, తమ ఈర్ష్యాసూయల —
కన్నీటిని ఏకధారగా కలువపై
కురువజొచ్చె కుంభవృష్టిగా;
ఆ ధాటికి కలువకనులు కళావిహీనమయ్యె
అయినను ఆశ చావక
ఈ జల్లులతో కారుమేఘాలు అంతమై
తన రేరాజు బయటపడునేమోనని
కనులపై పడు నీటిని కష్టంగా —
విదుల్చుకొని నయనములెత్తి చూడ
కాలం కలువ నిరీక్షణని నిరసన చేయ
కానరాడే కలువలరాయుడు;
నీలాల నింగిపైని జాబిలి వలపును
నేలపైని కలువ కన్య తలపరాదను —
భావన బల్లెంలా బాధగా —
మది తగుల చింతాక్రాంతయై చిన్నబోయి
తెలి తెలవార జూచి తెల్లబోయి
ముడుచుకుపోయె ముద్దగా కలువభామ.

— జమున

భావయుక్తంగా అన్నాడు.

"ఓ. ఐసీ....వెల్‌కమ్..." అంది ఆమె ఆ యువకుడిని ఉద్దేశించి. అతను చిన్నగా నవ్వి లోపలికి వెళ్ళాడు.

"థ్యాంక్యూ. రాజయ్యా ...." అంది, రాజయ్యతో.

రాజయ్య సిగ్గుపడుతూ నవ్వాడు.

తలుపులు మూసుకున్నాయి.

"వాట్ కెన్ ఐ డూ ఫర్ యు" అడిగింది ఆమె

"ఎనీ థింగ్. ప్రెట్టీ..." అన్నాడతను, నవ్వుతూ.

"మీరు చాలా గమ్మత్తుగా మాట్లాడతారే బేబీ .... నాపేరు సోఫియా. మరి మీపేరు?"

"పతి... మిస్టర్ పతి!"

"రండి. మేడమీదకు వెళ్దాం."

ఇద్దరూ మేడమీద గదిలోనికి వచ్చారు.

"మీరేం చేస్తుంటారు?" అడిగింది.

"యూనివర్శిటీలో చదువుతున్నాను. ఫైనల్ ఇయర్."

"స్టూడెంట్ లైఫ్‌లోనే మీకీ అలవాటేమిటి?"

"అలవాటా!" పతి గట్టిగా నవ్వాడు. "అలవాటు కాదు. ఆచరణ. జీవితంలో కొన్నింటిని ఆచరించాలి. అందుకే ఇది."

"ఆచరణ కాదు. పెడత్రోవ. పర్వర్షన్!" సోఫియా, శాంతంగా అంది.

"ఈ నీతుల కోసం రాలేదు నేను. అయినా "బిజినెస్ చేసుకునే దానివి. నీకెందుకిదంతా?" పతి చిరాగ్గా అన్నాడు.

సోఫియా అందంగా నవ్వింది.

"కష్టమర్స్‌తో మావని, కేవలం వ్యాపారం కాదు."

అంటే?

"అంటే... ఎవరు ఎలా చెడిపోతున్నారో తెలుసుకుంటాను. నాకు అదొక ఆనందం."

"చెడిపోవటమా? అఫ్టరాల్. కాస్త ఆనందాన్ని వెతుక్కోవటం. చెడిపోవటమెలా ఔతుంది?"

"అయితే. మీకు మంచికి, చెడుకు భేదం తెలియదన్నమాట. జీసస్ ఏమి చెప్పారో తెలుసా? నీ పొరుగువాడిని ప్రేమించు. అన్నారు. పొరుగువాడంటే, చుట్టూ ఉన్న ప్రపంచం అన్నమాట అది మంచి లక్షణం దానికి "అపోజిట్" చెడు?"

"ఆహాఁ.... చివరకు, ఆ ప్రేమలో ఇది యిలా తయారయిందన్నమాట!" హేళనగా అన్నాడు పతి.

సోఫియా నవ్వింది. ఆ నవ్వులో ఇప్పుడు అందంలేదు. బాధ ఉంది.

"పరిస్థితులు ఫ్యూ రీ సర్కమస్టాన్సెస్. మీరు ఇందాక అన్నారే - ఆచరణ అటువంటిదే ఇది కూడా బ్రతకడానికి ఏదో ఒక ఆచరణ."

"కానీ, నా ఆచరణ బ్రతుకు తెరువు కోసంకాదు నాకు చిత్తుగా డబ్బుంది."

సోఫియా వింతగా చూసింది.

"ఏమిటలా చూస్తున్నావ్ బంగారు పిచ్చుక దొరికిందనా? నో....నో ... అటువంటివేం నా దగ్గర సాగవు రోజు కొకరు కావాలి నాకు. నా గుండెల్లో మంట ఆర్పే అమృతం కావాలి. దానికోసం తిరుగుతున్నాను .... తాగుతున్నాను, కాని .... ఎక్కడుందది? స్ట్రీట్ కార్నర్స్‌లో, విస్కీ బాటిల్స్‌లో ఇంకా కనిపించలేదు క్షీర సాగరాన్ని మధిస్తున్నాను అంతు చూస్తాను." పతి ఆవేశంగా అరిచాడు.

సోఫియా మళ్ళీ నవ్వింది. ఆ నవ్వులో ఈసారి జీవం ఉంది.

"అదే, పర్వర్షన్ అంటే!.... ఎక్కడో దొరికేదాని కోసం, వేరొకచోట వెతుకుతున్నారు మీరు. రాంగ్ నంబరు డయల్ చేసి, అదే రైటనుకుని మాట్లాడుతున్నారు. వజ్రాలు పెంటకుప్పలలో దొరకవు మీరు

తుచ్ఛసుఖాల్ని కోరుకొంటూ .... "మన శాంతి కోసం" అంటున్నారు. ఇటువంటి మనుషులలో అది దుర్లభం."

పతి వదనం జేవురించింది.

"నా దారి నాకు తెలుసు...." కటువుగా అన్నాడు

సోఫియా మాట్లాడలేదు.

పతి క్షణం సందేహించి అన్నాడు...."నీలో ఏదో ప్రత్యేకత ఉంది సోఫియా! నీ జీవితాన్ని ఎందుకిలా వ్యర్థం చేసుకున్నావ్? ..."

సోఫియా, శుష్క మందహాసం చేసింది. "తెలుసుకుని ఏం చేస్తారు?"

పతి తడబడ్డాడు. నిజమే .... తెలుసుకొని తనేం చేయగలడు?

"నిజమే. నేను ఏమీ చేయలేను. కానీ, సానుభూతి చూపగలను."

సోఫియా సీరియస్‌గా చూసింది.

"ఇతరుల సానుభూతి ఆశించటం, ఆత్మహత్యతో సమానం."

పతి మాట్లాడలేదు. తల వంచుకున్నాడు.

సోఫియా కిలకిల నవ్వింది. ఉలికిపడి చూశాడు పతి. ఆమె తత్వమేమిటో అర్థం కాలేదు అతనికి.

"ఎందరినో చూశాను. మీలా చిన్నపిల్లాడిలా ఎవరూ మాట్లాడలేదు." అంది.

"నేను చిన్నపిల్లవాడినా?"

"కాకపోతే, కథలు చెప్పమంటారా ఎవరైనా?" క్షణం ఆగి అంది, "పోనీ చిన్న కథ చెప్పమంటారా?"

ఆమె చెప్పబోయే కథ ఆమెదేనని అతనికి తెలుసు

* * *

"అదొక మహా నగరం. ఆ నగరంలో ఒక రోజా. ఆ రోజాకొక కుమార్తె. ఆమె పేరు ...." నవ్వింది.

"సోఫియా...." పతి పూర్తి చేశాడు.

"గుడ్ వినేవాళ్ళు ఆ మాత్రం కో ఆప

ఒక్క మాట

సున్నాకి ఎన్ని సున్నాలు కలిపినా
ఫలితం సున్నాయే
ఒట్టి మాటలు ఎన్ని పలికినా
ప్రయోజనం శూన్యమే
సున్నాని మరో అంకెతో కూర్చితే
మాటలను చేతలుగా మార్చితే
సున్నాకి విలువ కలుగుతుంది
మనిషికి మేలు జరుగుతుంది.

— నాగభైరవ ఆంజనేయులు

రేట్ చేస్తే, ఎన్ని కథలైనా బోరు కొట్టకుండా చెప్పొచ్చు." సోఫియా అభినందించింది.

పతి కుతూహలంగా ముందుకు వంగాడు.

సోఫియా చెప్పసాగింది.

"సోఫియాకు పన్నెండేళ్ళు వచ్చేసరికి ఆమె తండ్రి పోయాడు. రోజా మళ్ళీ వివాహం చేసుకుంది. మారుటి తండ్రి సోఫియాను బాగానే చూసుకొనేవాడు. అయితే, సోఫియాకు పదహారు సంవత్సరాలు వచ్చే వరకూ, ఆ చూపుల్లోని భావం అర్థంకాలేదు.

తరువాత వృత్తిలోనికి దింపి డబ్బు చేసుకోసాగాడు. కానీ, ఈమధ్యనే ఏక్సిడెంటులో ప్రాణాలు కోల్పోయాడు. క్లుప్తంగా ఇదీ కథ!" సోఫియా నవ్వింది.

ఎడపలేక నవ్వినట్లుందా నవ్వు.

పతి హృదయం ఎవరో చేయి పెట్టి కెలికినట్లు బాధపడ్డాడు.

"నేను వెళ్తున్నాను" లేచాడు భారంగా

"అదేమిటి—" ఏదో చెప్పబోయింది సోఫియా.

అతను వినిపించుకోకుండా మెట్లు దిగి, వీధి తలుపు తీసుకొని బయటకు నడిచాడు.

ఆమె నిట్టూర్చింది [సశేషం]

సూర్యుడి మార్కు టార్చిలైటు

హిందీ మూలం : అనువాదం :

హరిశంకర్ పరసాయి · గాదంశెట్టి శ్రీరాములు

అతడు మొదట చౌరాస్తాలలో టార్చి లైట్లు అమ్ముతూ వుండేవాడు మధ్యలో కొన్నాళ్ళు కనపడ్డం మానేసాడు. నిన్న మళ్ళీ అకస్మాత్తుగా కనపడ్డాడు. కాని, ఈ మారు గడ్డం బాగా పెంచుకొని, పొడవైన కాషాయరంగు లాల్చీ తొడుక్కొని ఉన్నాడు.

"ఎక్కడికెళ్ళావ్, ఈమధ్య కనిపించటం లేదే? గడ్డమెందుకు పెంచుకున్నావ్?" అనడిగాను

"అలా ఊళ్ళమీదికి వెళ్ళాను." అని జవాబిచ్చాడేగాని గడ్డంసంగతి చెప్పకుండా గడ్డం నిమురుకోవడం మొదలుపెట్టాడు.

"ఇప్పుడు టార్చిలైట్లు అమ్మడంలేదా?" అడిగాను.

"ఆ పని మానేశాను. ఇప్పుడు అంతరాత్మలో వల టార్చి వెలుగుతూంది. ఆ సూర్యుని మార్కు టార్చిలైట్లు ఇప్పుడు అనవసరమనిపిస్తున్నాయి." అన్నాడు.

"ఓహో, సన్యాసమేమైనా పుచ్చుకుంటున్నావా? ఆత్మజ్ఞానం గలిగిన వారంతా ఏదో ఒక దంభగ మారి పనిచేస్తూవుంటారు గదా! ఎవరినద వుపదేశం పొందావేమిటి?" అడిగాను

నా మాటలకు అతనికి బాధ కలిగింది.

"అంత కఠినంగా మాట్లాడకండి, అందరి అంతరాత్మ ఒకటే సుమా! నా ఆత్మను నిందించి మీరు మీ ఆత్మనుకూడా కళంకపరుచుకొంటున్నారు" అన్నాడు నన్ను హెచ్చరిస్తున్న ధోరణిలో.

"ఇదంతా బాగానే వుంది. కాని నివ్వున్నట్టుంది ఇలా ఎందుకు మారిపోయావ్? పాపం, పెళ్ళామేమైనా వదిలేసిందా? అప్పు పుట్టడమేమైనా కరువయిందా? బాకీదారేమైనా జలగల్లా పీడిస్తున్నారా? లేకపోతే ఎక్కడైనా దొంగతనం కేసులో ఇరుక్కున్నావా? ఏమీ లేకపోతే బయట వెలిగే టార్చిలైట్ అకస్మాత్తుగా ఆత్మలోకి ఎలా చొచ్చుకపోయిందీ?" అంటూ ప్రశ్న వెంట ప్రశ్న అడిగేసాను.

"మీ వూహలన్నీ తప్పే అలా ఏమీ జరుగలేదు. ఒక సంఘటన జరిగింది దాంతో జీవితమంతా మారిపోయింది. దాన్ని రహస్యంగానే వుంచాలనుకొంటున్నాను కాని నేను ఈ రోజే దూరప్రాంతం వెళ్ళబో

(మిగతా 51 వ పేజీలో)

వ్యంగ్య రచన

సీరియల్

సంధ్య

తోటకూర ఆశాలత

(గత సంచిక తరువాయి)

ఎన్నడూ ఇంటికి రాని పోస్టుని చూసి మొదట ఆశ్చర్యపడ్డారు పిదప దస్తూరి చూసి ఆనందించారు.

"అంకుల్, ఎన్నడూ లేనిది ఈ వేళ ఎక్కడనుండి ఈ లేఖ రెక్కలు గట్టుకొని వచ్చి వాలింది" నవ్వుతూ అని "ఏమైనా విశేషమా" కొంటెగా అడిగింది నీల.

"మరీ అల్లరి పిల్లవై పోతున్నావురా" నవ్వుతూ కవరు చింపారు రావుగారు.

అంతే నిశ్చేష్టులైపోయారు.

"అంకుల్ వాటీజ్ దిస్? చెక్ బుక్" ప్రశ్నార్థకంగా రావుగారి ముఖంలోకి చూసింది.

"అవును" రాజగోపాలాచారికి సహాయపడదామని సంతకం చేసిన బ్యాంక్ చెక్ బుక్. పంపించాడు పంపినచెక్ బుక్ పంపినట్లుగానే మరో చిన్న లెటర్ని జత చేసికొని తిరిగొచ్చింది.

ఆ లెటర్ సారాంశమిది.

"చెక్ బుక్ పంపిందావు....నిజంగా నిన్ను చూసి గర్వపడుతున్నానురా. ఎందుకో తెలుసా? లక్షాధికారి రావుకి ఎక్కడో పూరి గుడిసెలో బ్రతుకుతున్న బడి పంతులు గుర్తున్నందుకు....

ఒరేయ్ వెంకూ! కాలం మారింది కాని నువ్వు మారలేదురా, నేను కోరేది నీ హృదయంలో స్థానమే కాని డబ్బు కాదురా.

అయినా నేనేమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడ్తుంటే కదా నీ సహాయం కోరేది ఇక ఉంటానురా.

గాఢమైన నిట్టూర్పొకటి విడచి "నువ్వింకా మారలేదురా" తల పంకిస్తూ అని తృప్తిగా చూశారు.

"అంకుల్! ఎవరీ ఇరవయ్యో శతాబ్దపు స్పెసిమన్"

"రాజగోపాలాచారమ్మా.... అంటే మన రజనీ ఫాదర్"

అప్పుడే లైబ్రరీ నుండి పుస్తకాలు తెస్తున్న రజనీ చెవిన రావుగారి మాటలు పడక పోలేదు.

"రజనీ! మీ ఫాదర్..." అంటూ ఏదో



చెక్కుగా వున్నావిలా "నీలా!" అన్న రావు గారి వాక్యం ఆగిపోయింది. తిరిగి "నాన్నగారు లైబ్రరీ రూమ్‌లోయ్" అన్నారు.

లెటర్ ఇచ్చే ప్రయత్నమేమీ రావుగారు చేయక పోవటంతో "ఆరోగ్యమెలా వుందన్నారు" అడిగాడు.

"నార్మల్ స్టేజ్ కొచ్చిందట" ఆయన వ్రాయకపోయినా ఊహించి చెప్పారు రావుగారు.

ఇంతలో హడావుడిగా వచ్చాడు అనిల్.

"అంతా పూర్తయిందా' నీల ప్రశ్న.

"ఆఁ" అని "మీరు త్వరగా బయలుదేరాలి లేకపోతే చిత్రశాల అంతా చూడలేక పోవచ్చు" అన్నాడు.

"ఎన్నొచ్చాయేమిటి" రావుగారి ప్రశ్న.

"అనుకున్న దానికంటే చాలా వచ్చాయండి" అని,

"వీళ్ళిద్దరేరి" అడిగాడు.

"లైబ్రరీలో ఉన్నారు" రజని సమాధానం.

కాలింగ్ బెల్ మ్రోగగానే బోయ్ వచ్చాడు. పవన్‌ని, శాలినిని పిలవమని వాడికిచెప్పి "నీలా! ఫాదర్ని, అంకుల్‌ని, రజనీని నీ కారులో తీసుకెళ్ళు' అన్నాడు.

"మా డాడీ ఎప్పుడో వెళ్ళిపోయారు".

అప్పుడే వస్తున్న పవన్‌ని చూసి "చూడు డాక్టర్ బాబూ, ఈ వేళ, రేపూ నీవు డాక్టర్‌వి కావు. శాలిని డ్రైవర్‌వి' అని అనిల్ అనేసరికి ఫక్కున నవ్వింది నీల.

శాలిని ప్రోగ్రాం కరెక్టుగా రెండుగంటల పదిహేను నిముషాలకి.... అంటే రెండు పదిహేనుకల్లా నాకు శాలినిని "కళాసదన్" దగ్గర హాజర్ చెయ్యాలి' అని "తెలిసిందా" అన్నట్లు చూశాడు.

"ముందు వస్తే నష్టమేమిటి' రజని ప్రశ్న.

"రాకూడదు. అసలె.... పేరున్న వ్యక్తి. ముందుగా వస్తే అందరూ చూస్తారు.... ఆ క్రేజ్ తగ్గవచ్చు" అని "మరి ఇక వెళ్తారా" అంటూ తన రూమ్ వైపు నడిచాడు.

శాలిని, పవన్‌ని వదిలేసి వెళ్ళిపోయారు రావుగారు రజని, నీల.

నిముషాలు గంటల్లా మారి గతించిపోయాయి శాలిని, పవన్, ఒకే కారులో బయలుదేరారు ఉన్నట్లుండి "శాలినీ! విరబూసిన పుష్పాన్ని మానవుడు దూరంగా వుండి ఆనందించగలడు. కాని, తుమ్మెద పుష్పంలోని మకరందాన్ని సహితం గ్రోల గలదు" అన్నాడు పవన్.

"ఎందుకలా అంటున్నారు?" అడిగింది శాలిని

మొదటి కెరటాల తాకిడికి వొడ్డు మట్టి అంతా కొనుకుపోతుంది. పిదప తీరాన గట్టి మట్టి మాత్రం నిలుస్తుంది. అలాగే కష్టాల వల్ల మనస్సు దృఢపడుతుంది. కోపం, తొందరపాటు క్షీణిస్తాయి ముఖంలో ప్రశాంతత. నిగ్రహం. ప్రశాంతంగా ఆలోచించే శక్తి పెంపొందుతాయి.

ప్రశాంతంగా, నిర్మలంగా ఉన్న శాలిని వంక చూస్తూ "నీ రూపం చూస్తుంటే సరస్వతీదేవే యిలా సాక్షాత్కరించిందా అనిపిస్తుంది.' అన్నాడు.

"ఏమో! నాకుమాత్రం భయమేస్తోంది"

చిన్నగా నవ్వి, "ప్రయిజ్ రాదనేనా?" అడిగాడు.

తలూపింది.

"తప్పకుండా వస్తుంది."

"కానీ .... ఎందుకో భయంగా వుంది."

"పర్వా లేదు శాలినీ," అంటూ భుజం తట్టి "నీకు భయం అనిపిస్తే ప్రేక్షకుల వంక చూడకు. ఇటు నా మీదో అటు అనిల్ మీదో దృష్టి నిలుపు" అని ధైర్యం చెప్పాడు.

ఆమె భుజం మీది చెయ్యి అలాగే వుంది.

జరిగిన కథ

[రచయిత రజనీకాంత్‌కు, అభాగిని శాలినితోనూ, లాయర్ నాగేశ్వరరావు కూతురు నీల్ కమల్‌తోనూ పరిచయమయింది. నాగేశ్వరరావు అల్లుడు అనిల్. రాజగోపాలాచారి కొడుకు రజనీకాంత్ అనిల్ తండ్రి రావు, రజనీ, శాలినీ కలిసి వెళుతుండగా, నీల చూసింది. శాలినిని అపార్థం చేసుకోవద్దని, రజనీ, నీలతో చెప్పాడు

రజనిది పేద కుటుంబం. తన నవలకి వచ్చిన ఫస్టు ప్రయిజు రెండువేలూ తల్లికి యిస్తాడు.

నీల రజనీని ప్రేమించింది. లక్షాధికారి రావు తన పిశాచ గాథను రజనీకి వినిపించాడు.

"పవన్" వస్తున్నట్టు టెలిగ్రాం వచ్చింది. పవన్‌కి శాలినితో పరిచయమయింది.]

ఆమె ఇబ్బందిగా చూసింది. అతడది గమనించలేదు.

"మెల్లగా ఆమె మెడను చుడితే ఎంత బాగుణ్ణు" అనుకున్నాడు. కాని కారు కాలేజీ ఆవరణలోకి రావటంతో చెయ్యి తియ్యక తప్పలేదు ఎదురుగా అనిల్ వచ్చి రిసీవ్ చేసుకున్నాడు.

శాలిని పేరు ఎనౌన్సు చేయగానే స్టేజ్ మీదకెళ్ళి నమస్కరించింది. ఆమే ఆఖరి గాయని.

హాలంతా కరతాళ ధ్వనులతో మిన్ను ముట్టింది. అప్పటివరకు ప్రతివార్ని బోర్ బోర్ అని అరచిన ఆ కాలేజీ స్టూడెంట్సే నిశ్శబ్దంగా చూస్తున్నారు.

మైక్ ముందు నిల్చున్న శాలినికి నోరు పెగలలేదు, 'మొదలు పెట్టు' అన్నట్లుగా సైగ చేశాడు పవన్. ఆమె దృష్టి రావుగారి

ప్రక్కనున్న రజనీ మీద నిలచింది. రజనీ కనుబొమ్మలు రెండూ ముడి వడినవి క్రమక్రమంగా అందరూ మాయమయ్యారు. తెల్లని గోడలు మాత్రమే కని పించ సాగాయి ఆమె పాట మొదలు పెట్టింది.

ఆమె పాడుతుంటే గాలివీస్తే ఆమె పాటకు విఘ్నం కలుగుతుందని భావించారు శ్రోతలు. నల్లని చీరలో ఆ విద్యుద్దీపాల మధ్య విద్యుల్లతలా మెరిసి పోతోందామె. కెమెరా చేతనున్న ప్రతివారు అధమం రెండు సార్లయినా సెల్యులాయిడ్ పై ఆమె రూపాన్ని బంధించారు.

ఆమె స్టేజి దిగగానే ఎన్నో చేతులు కలిశాయి. ఆ హాలంతా కరతాళ ధ్వనులతోనే ప్రతిధ్వనించింది. తెలిసిన వాళ్ళంతా ఆమెను అభినందిస్తుంటే, మరికొందరు ఆటోగ్రాఫ్ కోసం ఆమెను చుట్టుముట్టారు. ఆమె అప్పటి వరకు పుట్టిలో పడున్న మణి. ఆ మణిని. వెలికిదీసి సానబెట్టి ప్రకాశింప చేసినవాడు అనిల్. అందరి మన్నన లొందుతున్న శాలినిని చూడగానే అనిల్ హృదయం ఆనందంతో పురివిప్పిన నెమలిలా నాట్యంచేసింది.

శాలిని బాధ్యత పవన్ కప్పగించి వచ్చేశాడు అనిల్. కారు ఒక పెద్ద హోటల్ ముందాగింది. "దిగు" అన్నట్లుగా డోర్ తెరచి పట్టుకున్నాడు పవన్. "అనిల్ గారింటికి కాదా వెళ్ళేది" అని అడిగింది శాలిని.

"అక్కడికే" అని "ఒక్క నిముషం" అన్నాడు.

తట పటా యిస్తూనే దిగింది.

లిఫ్ట్‌లో రూఫ్ గార్డెన్‌కి చేరారు. అప్పటికే ప్రొద్దుపోవటం వల్ల చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారు

మూలగానున్న ఒక సోఫా దగ్గరకు చేరారు. పవన్ దృష్టి వంపులు తిరిగిన ఆమె జుత్తు, మొగ్గల్లాగున్న ఆమె కళ్ళనే చూస్తుండి పోయింది. తలయెత్తిన శాలిని దృష్టి తృటికాలం పాటు అతని దృష్టితో కలిసింది. బహుశ అతని చూపుల్ని తట్టుకోలేక కాబోలు ఆమె చూపులు క్రిందకు వాలిపోయాయి.

ఇంతలో సర్వర్ రావటంతో పవన్ మాట్లాడక తప్పలేదు. తిరిగి ఇద్దరి మధ్యా కాలం స్తంభించి పోయింది.

"ఏదైనా మాట్లాడండి" మౌనాన్ని చీలుస్తూ అడిగాడు. నిశ్వాస తలయెత్తి అతని ముఖంలోనికి పరిశీలనగా చూసి తల దించేసుకొని

"ఏదో ఆలోచిస్తున్నా రనుకుంటాను" అంది.

"అవును. ఆ ఆలోచనల్ని మాటల రూపంలో పెట్టేది ఎలాగా అని ఆలోచిస్తున్నాను."

ఆమె మాట్లాడలేదు

తిరిగి ఇద్దరిమధ్యా మౌనం.

ఇంతలో సర్వర్ రెండు మీల్సు తెచ్చి వాళ్ళ ముందు పెట్టి వెళ్ళిపోయాడు

చపాతీ తుంచుతూ "నేను ఒకామెను ప్రేమిస్తున్నాను." అన్నాడు.

కళ్ళు పెద్దవిచేసి చూడసాగిందామె.

"వంకులు తిరిగిన ఆమె జుత్తూ....

పెద్ద పెద్ద ఆ కళ్ళు అంటే నా కిష్టం.

నిజం చెప్పాలంటే నాది ప్రేమ కాదు. కామం. నూటికి తొంభై శాతం వరకూ నేడు ప్రేమ అని చెప్పబడేదంతా కామమే. బహుశ మనకు కనుపించే బాహ్య స్వరూపమే అందుకు కారణం కావచ్చు. ఆమె రూపాన్ని చూసి కాంక్షితుడైన ఆ వ్యక్తి ప్రేమ పేరుతో ఆమె పొందును కోరుకుంటాడు. కాని దాన్ని కామం అని చెప్పలేక ప్రేమ అని చెబుతూ ఆత్మ వంచన చేసుకుంటాడు.

"మీరు మనస్సులో ఇంత సంఘర్షణ పడేకంటే ఆమెనే అడిగితే బాగుంటుం

దేమో సలహా ఇచ్చింది.

"చాలా బాగుంటుంది.... కాని ఆమె మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. తీరా ఆమె కాదంటే నేనా బాధ భరించలేను. అందుకే జీవితం ఆ ఆశతోనే నా కాలం వెళ్ళబుచ్చుతున్నానే గాని సాహసించలేక పోతున్నాను' అని కొంచెంసేపు ఆగాడు.

తిరిగి "ఆమె నాకంటే ఎంతో ఉన్నతురాలు. డబ్బులో కాదు.... కళలో" అని "ఆమెకు ఇలాగే చెప్తే అర్థమవుతుందంటారా?" ఆశగా చూస్తూ అడిగాడు ఇంతలో సర్వర్ బిల్లు తెచ్చి పెట్టాడు.

"శాలిని" అని అతడనగానే "ఏమిటి" అన్నట్టుగా లిప్తకాలం అతని ముఖంలోకి చూసి తలదించేసుకుంది.

"నా అభ్యర్థన అర్థమయ్యిందా?"

పుష్పించటానికి ఫలాల్నివ్వటానికి నోచుకోలేక కేవలం అందంగా మాత్రమే కనిపించే క్రోటన్ మొక్క వంకే చూస్తూ 'తెలిసింది' అన్నట్లుగా తలూపి తటాలున లేచి చెయ్యి కడుక్కొని బయలుదేరింది.

చేసేదిలేక లేచి బిల్లుచెల్లించి ఆమె ననుసరించాడు పవన్.

కారు బయలుదేరింది. కాని ఇద్దరి మధ్యా భయంకర నిశ్శబ్దం ఆవరించుకొంది.

"దయచేసి రజని రూమ్ దగ్గర నన్ను డ్రాప్ చేస్తారా"

"రజినీ"....సంశయంగా అడిగాడు.

అతని భావాన్ని గమనించి "నాకు తమ్ముడు" అంది.

"అపార్థం చేసుకోకండి" అని అభ్యర్థన.

"ఇందులో ఏముందిలెండి" అతని సమాధానం ఇద్దరూ విరోధుల్లా మాట్లాడటమే మానేశారు.

కారు మరు రెండు నిముషాల్లో రజనీ రూమ్ ముందాగింది. కారు దిగి "గుడ్ నైట్" చెప్పగానే దిగటానికి ప్రయత్నం చేస్తున్న వాడలా ఆగి బయలుదేరి వెళ్ళిపోయాడు.

"కంగ్రాచ్యులేషన్స్ శాలినీ!" అని అదేం పవన్ వెళ్ళిపోతున్నాడు" అనడిగాడు రజనీ.

"ఆయన కేదో పనుందట"

"కూర్చో" అంటూ ప్రక్కనున్న మంచం చూపించాడు. కూర్చుంటూ

"రజనీ! ఏమన్నా వ్రాస్తున్నావా?" అనడిగింది.

"అవును శాలినీ! పరీక్ష ఫీజు.... థర్డ్ టర్మ్ ఫీజు కట్టాలి... అందుకని మరో ఆర్టికల్ వ్రాద్దామని ఇప్పుడే కూర్చున్నాను.

"సబ్జక్ట్ ఎమిటి"

ఏం అలా అడిగావ్"

"మరో మంచి సబ్జక్టు చెపుదామని"

"చెప్పు"

"నా కథ వ్రాయి"

"నీ కథా"

"అవును నా కథే.... ఒక పతిత...

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం

హస్తప్రయోగం, అంగము చిన్నదై, అవసర కాలం మందుఅసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు, బోదె ద్వారానూ వైద్యంచేయబడును. వరిబీజం(బుడ్డ) మూత్రవ్యాధులు, ఆపరేషన్ లేకుండా రండి. డా॥ దేవర, ఫోన్: 551 మార్వాడిగుడివద్ద తెనాలి బ్రాంచి: 9 డి. శివాజీస్ట్రీట్, మద్రాసు 17.

కులట ... వేశ్య కథ" బాధగా అంది.

"శాలినీ", అని వారించి "ఏమిటా మాటలు ?"

"మాటలు కాదు; నా గుండెల్ని తొలిచే బాధలు."

"ఏమిటీవేళ విచిత్రంగా మాట్లాడుతున్నావ్? గాయనిగా ఎంతో చక్కని పేరుని సంపాదించుకుంటున్నావ్, నీకిప్పుడా జీవితం ఎందుకు గుర్తొచ్చింది?"

"ఎందుకా? ఎంతటి సుందర భవనాన్ని నిర్మించినా దాని పునాదులు మట్టిలో కూరుకుపోయి ఉండాల్సిందే" వ్యధాపూరితమైన కంఠంతో పలికింది.

"ఏమిటి? నీకీవేళ ఏమయింది? ఎవరేమన్నారు?" ఆతృతగా అడిగాడు.

"రజనీ, నడిబజార్లో అడుక్కుతినే దాన్ని తీసికెళ్ళి దేశానికి రాణిని చేస్తాం అంటే ఏం చేస్తుంది?"

"......"

"అర్థం కాలేదు కదూ, ముత్తయిదువ సిగ నుండి జారి నడిబజార్లో పడ్డ గులాబీని పదిమందీ తొక్కుతారు. ఉమ్మి వేస్తారు. దుమ్ము, ధూళి కొట్టుకుపోయిన దాన్ని తీసి ప్రక్కన పెట్టవచ్చు. కాని దాన్నే పూజా పుష్పంగా వాడతానంటే, అమ్మో! ఇంకేమన్నా ఉందా?"

"శాలినీ!"

"అవును రజనీ! నేనొక ప్రాణంలేని బొమ్మని. పదిమంది ఎలా కీ ఇస్తే అలా ఆడాను. ఎవరు రోజుకి ఏభై రూపాయిలిస్తే వారి చేతుల్లో నలిగి పోయాను. అలాటి నేను మీ పుణ్యమా అంటూ గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నాను.... అంతే, నేను ఎవ్వరి చేతైనా తాళి కట్టించుకోవటానికి అర్హురాలి నేనా?"

అప్పటివరకు అతని ముఖాన్ని ఆవరించుకొన్న ఆవేశమంతా ఒక్కసారిగా సడలి పోయింది.

"ఇంతకీ తాళి కడతానన్నదెవరు?" అనడిగాడు.

"పవన్"

గాఢమైన నిట్టూర్పొకటి విడచి "శాలినీ! పవిత్రత అంటే ఏమిటి? మనసా వాచా, శారీరకంగా వక్రమైన దారి కోరకపోవడం" అన్నాడు.

"అదికాదు రజనీ! ఇప్పుడు నా శరీరం సుఖం కోరటంలేదు.

నా సంపాదనమీద ఎంతమంది ఆధారపడి ఉన్నారో తెలుసుకదా?" అనడిగింది.

"నిజమే కావచ్చు. స్త్రీ నావ వంటిదయితే పురుషుడు తెరచాప వంటివాడు. తెరచాప లేని నావని నీటిమీద పయనింప చేయటానికి మన శక్తినెంతో ధారపోయాలి. కాని అదే నావకు తెరచాప జోడిస్తే మరింత వేగంగా మనశ్శక్తి ప్రమేయం లేకుండా పయనిస్తుంది."

"మరి అదే తెరచాప ఎదురు గాలయినప్పుడు" నవ్వుతూ అడిగింది.

ఉన్న వేగం కూడా తగ్గుతుంది. అందుకనేగా బాల్య వివాహాలు వద్దనేది. బాల్య వివాహాలు చేస్తే మన పురోభివృద్ధి కుంటుతుంది.

"రజనీ, మళ్ళీ పెళ్ళి చేసుకుంటాను.... ఇద్దరు పిల్లల తల్లినవుతాను. వాళ్ళి పెద్ద చేసి పెళ్ళి చేస్తాను. తర్వాత ముసలినై చచ్చిపోతాను. ఇంతేగా ఈ జీవితం? ఈ మాత్రానికే నామీద ఆధారపడుతున్న వాళ్ళందర్నీ ఏడ్పించి పెళ్ళి చేసుకోవట మెందుకు?" అనడిగింది.

కొంచెం సేపాలోచించి "బాగానే ఉంది కాని ఒక్క విషయం ఆలోచించు. నీవారికోసం కష్టపడతావు. కాని వారి పెళ్ళిళ్ళు కాగానే వారి భర్తలతో, బిడ్డలతో దూరంగా పోతారు. "నా దగ్గరకు రావా" అంటావేమో! అవసా దవసా వస్తారు లేదా డబ్బు

అవసరమైనప్పుడు వస్తారు... వారి కోసం అంత కష్టపడ్డందుకు వాళ్ళనుంచి 'నీవు కొంత ఆదరణని కోరతావు. కాని నీకు జ్వర మొచ్చిందని నీ చెల్లెలు బాధపడ్తున్నా తన భర్తని వదలి వస్తుందా? అదే భర్తఅయినా, కొడుకయినా, కూతురైనా ఏం చేస్తారో ఒక్కసారి ఆలోచించు."

ఒక్కసారి వెనుకకు తిరిగి ఎవరు నీవారో తెలుసుకో" అని చెప్పాడు.

"అది కాదు రజనీ, ..." అంటూ ఏదో చెప్పబోతున్నదల్లా కారు మోత విని ఆగిపోయింది.

"మిమ్మల్ని అయ్యగారు అర్జంటుగా రమ్మంటున్నారండీ" రావుగారి డ్రైవర్ వచ్చి చెప్పాడు.

లేచి షర్ట్ వేసుకొంటూ "ఎందుకో తెలుసా" అనడిగాడు.

"తెలియదండీ"

"వచ్చే వరకూ ఉంటావా" అడిగాడు రజని.

"త్వరగా వచ్చేస్తావా"

"చెప్పలేను"

"అయితే వెళ్తాలే" అంటూ బయలుదేరింది శాలిని.

రజనీ వెళ్ళేసరికి సూట్ కేస్‌లో బట్టలు సర్దుకుంటున్నారు రావుగారు. ఈ హటాత్ప్రయాణం ఎందుకో తన నెందుకు పిలిపించారో అర్థం కాలేదు. అంతలో హెడ్ క్లర్క్ వచ్చాడు.

"టిక్కెట్టు తెచ్చావా" రావుగారి ప్రశ్న.

"తెచ్చానండీ" అంటూ ఇచ్చాడు.

"సూట్ కేస్ కార్లో పెట్టి, బాబు వచ్చాడేమో చూడు" ఆర్డర్ జారీ చేశారు. సేఫ్ తాళాలు తీసి కొంత పైకం తీసికొని బయటకు నడిచారు.

రావుగార్ని అనుసరించక తప్పలేదు రజనికి. ఇంతలో క్లర్క్ ఎదురొచ్చి "రాలేదండీ" అంటూ వినయంగా సమాధానమిచ్చాడు.

"సరే ఇక నువ్వెళ్ళు" అని "నీకు చెప్పింది గుర్తుందిగా" అనడిగారు

"ఉండండీ".

కార్లో కూర్చుని "ఎక్కు" అన్నట్లుగా చూశారు రజనీ వంక. కారు కదిలింది.

"నేను బొంబాయి వెళ్తున్నానోయ్"

"..........."

వృథా

వృథా! వృథా! వృథా! వృథా!

మది తొలగిన ఆనందం
విధులను నెమరేయటం
చెదిరిన ఊహాసౌధం
చిహ్నాలకు చింతించడం ॥వృథా॥

వాలిపోని ఆ పాల కొరకు
పగిలిన ఆ పాత్ర కొరకు
కనీ వినని కలల కొరకు
కాలిపోయి బూడిదౌట ॥వృథా॥

రాలిన ఆ పువ్వులకై
కరిగిన తీయని కలకై
కూలిన ఆశల కొరకై
తడుముకొనుట — ॥వృథా॥

వ్యథ నిండిన కాలానికి
గాలమేయటం వృథా
చెంతలేని చెలిమి కొరకు
చింతపడుటె వృథా వృథా— ॥వృథా॥

— సుజాతాదేవి

అర్జంటుగా రమ్మని ట్రంక్‌కాల్ చేశారు. ప్లేన్ లేటు అయిపోయింది. అందుకనే అనిల్‌ని కలుసుకోలేక పోయాను" అని కొంచెం సేపాగి "ఒక వారం పదిరోజుల్లో వస్తాన్లే" అన్నారు.

మౌనంగా కూర్చున్నాడు రజని.

"రోజూ వెళ్ళి క్యాష్ ఎకౌంట్ చూడు. అర్జంటు లెటర్స్ ఉంటే నీకు తెలిస్తే రిప్లై ఇవ్వు.

ఏ రోజు క్యాష్ ఆ రోజు బ్యాంకులో వేయకు. సేఫ్‌లో వెయ్యి." అంటూ తాళాలు చేతికిచ్చి "జాగ్రత్త" అని హెచ్చరించారు.

ఇంతలో ఏరోడ్రమ్ రావటంతో జేబులో నుంచి వెయ్యిరూపాయలు తీసి "అయిదొందలు పెట్టి ఏదన్నా బంగారపుది నా పేరు మీదుగా శాలినికి ప్రజెంట్ చెయ్యి... మిగతాది నీ ఖర్చులకుపయోగించు" అన్నారు.

"అవ్వే నాకెందుకండీ" అని నసుగుతున్న వాడల్లా "పర్వాలేదు లేవోయ్" అనగానే కిక్కురు మనకుండా ఉండి పోయాడు.

త్వరత్వరగా కస్టమ్స్ రూములోకి నడిచారు రావుగారు.

ఇంతలో ఎనౌన్స్‌మెంట్ వినిపించింది.

కస్టమ్స్ రూమ్‌నుంచి తిన్నగా ప్లేన్ దగ్గరికి నడిచారు.

మరి కొద్ది సేపట్లో నిచ్చెన తీసివేయటం, పిదప రన్‌వే మీద పరుగు లంకించటం, ఆ పిదప గగన మార్గాని కెగరటం నిముషాల మీద జరిగి పోయింది.

ఉసూరో మంటూ ఒక్కడే వచ్చి కార్లో కూర్చున్నాడు రజనీ.

ఆ కార్లో తిరిగేది రావుగారు ఒక్కరే. అనిల్ కారు అనిల్‌కుంది. కాని తానిప్పుడు రావుగారి కార్లో తిరగాలి. రావుగారు చేసే పనులన్నీ చెయ్యాలి. "తాను చేయగలనా ?" అని అనుకున్నాడు రజనీ.

ఆ వేళ ప్రయిజులిచ్చేది. శాలినికి ఫస్టు ప్రయిజు, రజనీకి సెకండు, కన్సొలేషన్ ప్రయిజు లొస్తున్నాయని ముందుగానే నాగేశ్వరరావుగారి ద్వారా తెలిసింది.

శాలిని వివాహానికి అంత సుముఖంగా లేదు. ఆమెను ఒప్పించగల వ్యక్తి అనిల్ ఒక్కడే

పవన్ నీలకి కజిన్.

అందువలన వాళ్ళవిషయం పెద్దరికి చెవిన వేయటం అవసరమేమో ; అనుకున్నాడు అనుకోవటమేకాదు; అంతపనీ చేశాడు రజని. ఆ విషయం వినగానే నీల ఆశ్చర్య పోయింది; తన నోట రావలసింది వారి నోటనే రావటం అనిల్‌కి ఆనందాన్ని కలిగించింది. కాని ఆ వివాహంవల్ల ఎన్నో సాధక బాధకాలు ఎదురౌతాయి. వాటి నన్నిటిని వాళ్ళ సమక్షంలోనే చర్చించటం బాగుంటుందేమోనని అభిప్రాయ పడ్డారు. అంతలో శాలిని, పవన్ రావటంవల్ల ఆ విషయానికి స్వస్తి చెప్పి కాలేజీకి బయలు దేరారు. విశేషమేమిటంటే ఈ దఫా అనిల్, పవన్, ఒకేకారులో బయలుదేరారు

"ఏం డాక్టరు బాబూ ; ఇంకా బ్రహ్మచర్యం ఎంతకాలం" సంభాషణకు నాందిగా నవ్వుతూ అడిగాడు అనిల్.

"నచ్చిన పిల్ల దొరికేవరకు"

"నచ్చేది అమ్మాయా, కట్నకానుకలా."

"పిల్ల నచ్చితే చాలు"

"అంటే డిగ్రీ చదువు ; అందం, అణకువ. ఉంటే చాలా:"

"ఏం అలా అడిగావు" తొట్రుపాటు అణచుకొంటూ అడిగాడు.

"ఏం లేదు, మా సిస్టరు ఒకామె ఉంది."

"సిస్టరా ?" ఆశ్చర్యంగాచూస్తూ అడిగాడు.

"అవును....శాలిని."

"ఆమె కిష్టమేనా ?" ఎదురు ప్రశ్న వేశాడు పవన్.

"అంటే ఆమె కభ్యంతరం లేకపోతే

పేను లేనట్టేనా.

కొంచెం సేపాగి "లేనట్లే" అన్నాడు.

"పవన్ ! త్వరపడకు అమె నిరుపేద. ఈ విషయం నీవీపాటికి గ్రహించేవుంటావు" అని త్రుటికాలం పాటాగి, "ఆమె వివాహిత" అన్నాడు.

"అవును. మూడు ముళ్లూ పడి ముచ్చటగా మూణ్ణెల్లయినా కాపురం చేయకముందే విధి ఆమె నుదుటి తిలకం తుడిచేసింది." అని ఆమె కథంతా వివరంగా చెప్పి, "టేక్ యువర్ ఓన్ టయిమ్ .... కమ్ టు ఎ ఫరమ్ డెసిషన్" అని మౌనంగా ఉండిపోయాడు

"అనిల్ ! నీ వివాహ మెప్పుడు"

"నేను కోరేది నాకు భార్య రావటం కాదు; నాన్నగారికి కోడలు రావటం"

ఇంతలో కారు కాలేజీ కాంపౌండు దాటి ఆడిటోరియం దగ్గరకు రావటంతో వారా సంభాషణని ఆపి కారు పార్క్ చేసి దిగక తప్పలేదు

ప్రయిజుల కార్యక్రమం చాలా ఆడంబరం గానే జరిగింది. అనిల్ రావుగారి తరఫున శాలినికి గోల్డ్ మెడల్ అందించగానే ఎదో క్లబ్ ప్రసిడెంట్ మరో మెడల్ ఎనౌన్స్ చేశాడు. విశేష మేమిటంటే చిత్రలేఖనంలో ఎంతోమంది చూపరుల్ని ఆకట్టుకున్న మేఘ సందేశంలోని చిత్రానికి ఏ ఒక్క ప్రయిజూ రాలేదు కష్టజీవుల "లితో గ్రాఫ్" వర్క్‌కి సెకండు ప్రయిజొచ్చింది. వచ్చిన వారిలో ఏ కొద్దిమందో తప్ప ఎవ్వరూ పట్టుమని పది సెకండ్లు ఆ చిత్రం దగ్గర నిల్చోలేదు.... హాస్యానికి వేసిన తరాల అంతరం చిత్రానికి కన్సొలేషన్ ప్రయిజు రావటం విశేషమే.

ఆ కార్యక్రమం ముగిసిన తరువాత అందరూ రావుగారింటికి చేరుకున్నారు

* * *

యాక్వేరియంలోని చేపల్ని చూస్తూ

వైద్య సలహాలు

ప్ర : బి లక్ష్మి, బాపట్ల : మా తమ్ముని వయస్సు 15 సం॥ లు. జలుబు, దగ్గు తరచుగా వస్తుంది. మా ఊరి డాక్టరుకు చూపిస్తే ఊపిరితిత్తుల్లో నెమ్ము వున్నదని టాబ్లెట్సు రాసి యిచ్చినారు. కొంచెం తిన్న జలుబుగాని, దగ్గుకాని వస్తుంది. దీనికి నివారణోపాయం తెలుపండి.

జ : జలుబు, దగ్గులకు కారణాలు, సూక్ష్మజీవులు కావచ్చు. లేక "అలెర్జీ" రావచ్చు సూక్ష్మజీవులు కారణం కాకపోతే "అలెర్జి" ఆహారంవల్ల రావచ్చు. లేక కడుపులో వున్న జీవులవల్ల కావచ్చు. అటువంటివి, "ఎమిమా" లేక "పెద్ద ఎలుక పాములు" మొదలగునవి కావచ్చు. కాబట్టి మలాన్ని పరీక్షచేయించాలి.

మీరు గుంటూరు ఆస్పత్రిలో ముక్కు, చెవి, గొంతు వైద్యునితో సంప్రదించండి. అది తగ్గిపోతుంది.

ప్ర : పి. సాంబిరెడ్డి, మందూరు : మా పిల్లవాని వయస్సు 8 సం॥ ఇంత వరకు మాట రావటం లేదు. చెముడు లేదు. కొన్ని మాటలంటాడు .... అమ్మ, అమ్మమ్మ .... సలహాను ఆశిస్తున్నాను.

జ : కొందరు అలాగే వుంటారు. మెదడు అభివృద్ధి చెందటంలో లోప ముండవచ్చు. లేక పుట్టుచున్నప్పుడు మెదడు దెబ్బ తిన వచ్చు. దీనినే "స్లో సెరిబ్రేషన్" అంటారు.

మాటలు రాకుండా వుండటానికి పరిసరాల్ని బట్టి వుంటూంది. మీరు చెప్పి పలికిస్తూ వుంటే మాటలు వస్తాయి. ఇందుకు కొంత కాలం పడుతుంది

—డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి

అనిల్! వివాహానికి నాకేం అభ్యంతరం ఉండదు" అన్నాడు పవన్.

"ఈజ్ ఇట్" అని ఆశ్చర్యాన్ని అభినయిస్తూ సుతారంగా కనుబొమ్మ లెగరేసి "పవన్! ఈ రోజుల్లో ప్రేమ వివాహాలకి మరో పేరు విడాకుల వివాహాలు. నీ కభ్యంతరం లేకపోతే నీ స్నేహితులుగా శ్రేయోభిలాషులుగా కొన్ని అభిప్రాయాలు తెలుసుకోగోరుతున్నాం" అని "ఏమైనా అభ్యంతరమా?" అనడిగాడు.

"దానికి తోడు మీరేదైనా సలహా లిస్తే చాలా మంచిది."

"ఓ.కే." అని "డియర్ ఫ్రెండ్స్! శాలిని పూర్వోత్తరాలు తెలిసే నా కోరికపై ఆమెను చేసుకోటానికి ముందుకొచ్చాడు. ఈయనొక డాక్టరు. ఈయన తీసుకున్న నిర్ణయం మంచిదే కావచ్చు. కాని మనం స్నేహితులం - స్నేహపూర్వకంగా అవి మంచో చెడో ఆలోచిద్దాం. మంచి కంటే చెడే ఎక్కువ అని తెలుసుకుంటే ఈ విషయాన్ని ఇంతటితోనే త్రుంచేద్దాం. లేదా సంతోషంగా వారిద్దరి చేతులు కలుపుదాం" అన్నాడు.

"యస్ సర్!"

ప్రతివ్యక్తీ అప్పుడే వికసించిన సన్నజాజిని కోరుకుంటాడు కాని వడలిపోయిన సంపెంగను ఆకాంక్షించడు.

"ఆమెకు పూర్వం వివాహం అయిందని తెలిసే మీరెందుకు కోరుకుంటున్నారు" అడిగాడు రజని.

కొంచెం సేపాలోచించి "వివాహమంటే కేవలం అవసరాల కలయిక అనుకోను. ప్రతివ్యక్తికీ ఎన్నో సమస్యలుంటాయి. శారీరక సంబంధం ప్రతి వ్యక్తికీ కావాలి. ఇది ఆ సమస్యల్లో ఒక భాగమే కాని వాటిల్లో ముఖ్యమైనదికాదు. తన సమస్యల్ని ఎదుటి వాడితో చెప్పుకోలేడు; అలాగని కడుపులో దాచుకోలేడు. అలా సతమతమయ్యే వ్యక్తికి తన సమస్యల్ని అర్థం చేసుకొని పరిష్కార మార్గం చూపే వ్యక్తి తోడుకావాలి. అలాటి వ్యక్తి అవునా కాదా అని ఆలోచించాలి. కాని ఈమెకు వివాహం అయిందాలేదా అని ఆలోచించవసరంలేదు." నిస్సంకోచంగా చెప్పాడు.

"అన్నగారూ" నవ్వుతూ అని "చాలా మంది భార్యల్లో ఏదో ఒక లోపాన్ని చూపెట్టి ఎప్పుడూ దెప్పుతుంటారు. నిజంగా ఆలోచిస్తే శాలిని జీవితం చిల్లులుపడ్డ డబ్బాలాంటిది. అయినా నీవు ఆ డబ్బాని నీటితో నింపుతానంటున్నావ్. దాన్లో ఎలాగూ నీరు నిలవదు. అప్పుడైనా డబ్బాని విసిరి పారేసినట్లు శాలినికి గత జీవితం ఒక వంకగా చూపెట్టి మెడపట్టి గెంటి పారేస్తావేమో!"

"గత జీవితాన్ని ఎందుకు చూపెడతానంటున్నానంటే ఇక ఆమెలో ఏ దోషాన్ని పట్టుకోలేవు అలాగే ఆమె పీడ విరగడ చేసుకోవటానికి ఆమె గతాన్ని త్రవ్వుతావేమోనని అనుమానంగా వుంది." అన్నది నీల.

"వాట్! రియల్లీ?" అంటూ నీల బుగ్గ మీద చిటికె వేశాడు రజని.

"ఏయ్!" అంటూ లోపల సంతోషంగా వున్నా పైకి కోపాన్ని ప్రదర్శించింది నీల.

"సారి నీలా! మా వాడికి సంతోషమొస్తే పట్టలేం .... ఏమనుకోకు." రజనీ తరపున సారీ చెప్పాడు అనిల్.

అప్పుడు కాని తాను చేసిన పొరపాటు గ్రహించలేదు రజని. అనిల్ విశాల హృదయానికి మనస్సులోనే అంజలి ఘటించి కళ్ళతోనే అభినందనలు తెలియచేశాడు.

"నీలా! మానవుడి మనస్తత్వం అతి విచిత్రమైనది. భార్యను స్నేహితురాలుగా భావించే పురుషులున్నారు. భార్య అంటే చిన్నచూపు చూసేవారు, జంతువులా ట్రీట్ చేసేవారు లేకపోలేదు. భార్యతో గిల్లికజ్జాలు పెట్టుకొని మూడ్రోజుల కొకసారి బెడ్స్ దూరంగా జరుపుకొని పడుకొనేవారు లేక

పోలేదు

స్త్రీ అంటే ఒక రోజుకి కాబోయే తల్లి, నవమాసాలు మోసి, రక్తమాంసాల్ని పంచి నా వంశాంకురానికి రూపాన్నిచ్చే అమృత మూర్తి నా బిడ్డని అన్నివిధాల తీర్చిదిద్దే శిల్పి ఆమె. అలాంటి పుణ్యమూర్తిని మెడ పట్టి గెంటట మంటే నాలోని పశుత్వాన్ని వెలికి తీసికొని రావటమేగా" అని కొంచెం నేపాగి తిరిగి చెప్పసాగాడు పవన్.

"దానికి సాక్ష్యమేమిటి అని మవ్వడిగ వచ్చు అందుకు నా దొక్కటే సమాధానం. నేను తోటమనిషిని. ఆ మాత్రం నమ్మలేక పోతే మానవజీవితమే కల్లోలమై పోతుంది" అని అలసటగా కూర్చున్నాడు.

"పవన్! వ్యభిచారం చేసే స్త్రీ గురించి నీ అభిప్రాయం ఏమిటి?" అడిగాడు అనిల్.

"అనిల్ వ్యభిచారం చేయటం అనేది తప్పయితే అందులో స్త్రీకి ఎంత భాగముందో పురుషుడికీ అంతే ఉంది. కాని ప్రకృతి ఆ సంపర్క ఫలితాన్ని స్త్రీకి అంటగట్టింది. దాన్నాసరాగా తీసికొని "మగవాడు తిరక్క చెడాడు; "ఆడది తిరిగి చెడింది" అని చెప్తున్నారు ఓడు ఓడంటే రంప మంతా ఓడన్నట్టు స్త్రీ అబల అబల అంటూ విశృంఖలపు జీవితాలు జరుపుతున్న జీవితాన్ని రిఫలుగా చిత్రించి స్త్రీ జాతి అంతా అబలలే అని చెప్తున్నారు రచయితలు

ఒకనాడు త్రాగుడ్ని ప్రభుత్వం నిషేధించింది. కాని ఈ నాడు డబ్బుకోసం ప్రభుత్వం త్రాగమంటున్నది. ఒకనాడు దోషి దోషి అంటూ వ్యక్తుల్ని బోనులో ఎక్కించి శిక్షలు వేసిన చట్టాన్ని, న్యాయాన్ని, ఈ నాడు వెల్లువలా వచ్చి పడుతున్న ఆ డబ్బు కళ్ళు కప్పి నోరు మూయించింది. వ్యభిచారాన్ని పబ్లిక్ చేయమని కొందరు విజ్ఞులు సలహాలు ఇస్తున్నారు అదే జరగవచ్చునేమో" అన్నాడు పవన్.

"మీరు చెప్పింది బాగుంది. కాని మీ వ్యక్తిగత అభిప్రాయం చెప్పనేలేదు" అనడిగాడు రజని.

ఇంతలో నాయర్ ఆరెంజ్ అండ్ వాటర్ తెచ్చి అందరిముందూ ఉంచాడు.

వాటర్ గ్లాసు ఖాళీ చేసి "కుదురులేని వ్యక్తులు వివాహం చేసుకొని కుదురుగా ఉండటానికి ప్రయత్నం చేస్తారు. కుదురున్న వ్యక్తులు వివాహం కాగానే కుదురు తప్పటానికి అవకాశాల్ని కల్పించుకుంటారు.

ఒక డాక్టరుగా పవన్‌గా నాకు శీలం గట్రా మీద నమ్మకం లేదు. వ్యభిచార నేరం క్రింద పట్టుపడేది తిండికి మాడుతున్న నిరుపేదలే. హైక్లాస్ సొసైటీలో ఈ వ్యభిచారం లేదా అంటారేమో! ఉంది. కాని అది ఎయిర్ కండిషన్ రూముల్లో, అందమైన భవనాల్లో జరుగుతుంది. అంతేకాదు. వాళ్ళద్దరూ కారుల్లో ఎంతో కులాసాగా నవ్వుతూ తిరుగుతుంటార్లు. అదే నాగరికత. మా చేతుల మీదుగా ఎన్నో గర్భస్రావాలు చేశాం. గర్భాలు రాకుండా ఉండటానికి ఎన్నో మందులు చెప్పాం. అవివాహితులే కాదు వివాహితులు, ఒక్క పాపయినా లేని వారున్నారు పిల్లల్ని కంటే వారి శారీరక పోషణం పాడైపోతుంది. పసిబిడ్డకి పాలిస్తే వారి చెక్కిళ్ళ నునుపుదనం తగ్గుతుంది. అందుకని పిల్లల్ని కన్నా పాలివ్వరు

ఇవంతా చూసిన తరువాత మమత, అనురాగాలు అనేవి నా కెక్కడా కనుపించలేదు. ఈ శరీర మొక మాంసపు ముద్ద అనిపించింది. చిన్నప్పుడే అమ్మా నాన్నల అనురాగాల్ని నోచుకోలేని దురదృష్టవంతుణ్ని అయ్యాను. తోడబుట్టినవారు ఆస్తి కోసం దూరమయ్యారు" అని కొంచెం నేపాగి ఆరెంజి జ్యూస్ కొద్దిగా సిప్‌చేసి "భార్యాభర్త లిద్దరిలో ఒక రెక్కువ భోంచేయవచ్చు. మరొకరు తక్కువ భోంచేయవచ్చు అలాగే ఒకరికి సెక్స్ యాంబిషన్ ఎక్కు

కావచ్చు, మరొకరికి తక్కువ కావచ్చు. ప్రతి వ్యక్తికి ఏదో బలహీనత వుంటుంది. అలాగే సెక్సు యాంబిషన్ ఉన్న వ్యక్తి విగ్రహించుకొవటానికి ప్రయత్నిస్తాడు. కాని అదే అతని బలహీనత అయితే పెడత్రోవ పట్టవచ్చు....అప్పుడు రెండో వ్యక్తి సానుభూతితో ఆ వ్యక్తి నర్థం చేసుకొని సమస్యకి పరిష్కార మార్గా న్వేషించాలి. కాని విడిపోవటం, ద్వేషించుకోవటం పరిష్కార మార్గం కావే కాదు.

నాకు భార్యగా రావలసిన వ్యక్తి కేవలం నాకు శారీరక సుఖం ఇస్తుందా లేదా అనేది ప్రశ్న కాదు. కాని మొదట మనకు కనిపించేది రంగ దీనుకునేది అదేనన్న సంగతి మాత్రం సత్యం. శాలిని నాకు అన్ని విధాలా నచ్చింది ఆమె పాత జీవితం నా కనవసరం.

"ఆమె నన్ను, నా అభిరుచుల్ని సానుభూతితో అర్థం చేసుకోగల శక్తివంతురాలు. మంచి గాయకురాలు, రూపసి, చదువుకున్నది. అంతకంటే నాకేం కావాలి?"

"అదే పొరపాటను కుంటున్నాను పవన్" ప్రతి వ్యక్తి అందమైన వస్తువుని చూసి కళ్ళప్పగించిచూస్తాడు ఆ అందాన్ని ఆస్వాదించాలని ప్రయత్నిస్తాడు. దూరంగా ఉన్నంత సేపూ సొంతం చేసుకోవాలని తహతహ లాడతాడు కాని సొంతం అయిన తరువాత ఆ అందాన్ని పరాయివాడు మెచ్చుకుంటుంటే చూడలేడు. ఉన్నత స్థానంలో ఉన్న ఆమెను గౌరవించలేడు. ఆమెలో ఉన్న కళని అభినందించక పోగా దూషిస్తాడు." అన్నాడు రజని.

రజని ఆ మాట లంటున్నపుడు నీలకళ్ళు వింత కాంతితో మెరిశాయి.

"రజనీ చెప్పింది నిజమే కావచ్చు. కాని అందమైన గులాబీని సిగలో తురుముకొనో, మెడలో వేసికొనో కోటుకు పెట్టుకొనో వస్తాడు అందులోని రహస్య మేమిటి? అందమైన ఆ గులాబి పుణ్యమా అని అందరి దృష్టిలో పడాలనగా? కళాకారిణి అయిన శాలినిని చేపట్టి నేను నలుగురి దృష్టిలో పడతాను నాది స్వార్థమంటావా' నవ్వుతూ అడిగాడు.

"గుడ్...." గుడ్ అంటూ చప్పట్లుచరిచి "డియర్ ఫ్రెండ్స్, పవన్ చిత్తశుద్ధితో శాలినిని కోరుకుంటున్నాడు. మీరు అంగీకరించక తప్పదు" అని "శాలినీ ఇలారా" అంటూ ప్రక్క గదిలోకి తీసికెళ్ళాడు అనిల్.

చెమటతో పవన్ షర్టు అంతా తడిసిపోయింది.

"అలా కూర్చోకపోతే ఎయిర్ కండిషన్ హాలులో కెళ్ళి కూర్చోరాదూ? షర్టు అన్నా ఆరిపోతుంది' అన్నది నీల.

"ఐడియా" అంటూ వెళ్ళిపోయాడు పవన్.

"నీలా; పవన్ని అన్ని ప్రశ్నలడిగాం. కాని మనం ఏమాలోచించామని"

"అయితే ఒక పని చేద్దామా"

"ఏమిటది"

"బీచ్ కెళ్దాం. హాయిగా నీ ఒళ్ళో తల పెట్టుకొని నీ వంకుల జుత్తుతో ఆడుకుంటూ డౌట్సు క్లియర్ చేసికుందామా" కళ్ళతో వెక్కిరిస్తూ అడిగింది.

"మరి పిచ్చికగూళ్ళు కట్టుకోవద్దా"

"నువ్విలాగే పుణ్యకాలం కాస్తా దాటేస్తావు".

"పవన్ ఏడి" అడిగాడు అనిల్.

"హోటల్ కెళ్ళాడు" అని "వాటెబౌట్ శాలిని" అడిగింది నీల.

"ఎగ్రీడ్" అంటూ వెళ్ళిపోయాడు అనిల్.

చొరవగా రజనీ భుజం మీద చెయ్యేసి "ఇప్పుడెక్కడి కెళ్దావ్" అంటూ మీదకు వంగింది నీల.

* * *

గోడ గడియారం పదకొండు గంటలు కొట్టి అలిసిపోయిన దానిలా తక్కువ ఆగి

పోయింది.

కవ్వించే కోకిలలా గడియారం మ్రోత ఆగగానే ఫోన్ మ్రోత మొదలయింది.

సుస్కైన్ బెడ్ లా తో కుస్తీపడుతున్న రజని అసహనంగా లేచి రిసీవర్ ఎత్తి "హలో" అన్నాడు.

"హల్లో రావుగారి ఇల్లేనా" అవతలి వ్యక్తి ప్రశ్న.

"అవునండీ విసయంగా సమాధాన మిచ్చాడు.

"ఎవరు మాట్లాడేది"

"రజని నండి"

"నిద్రపోతున్నానా?"

నా పెంరాయ అనుకొని "లేదండీ ఇప్పుడే పడుకోబోతున్నాను" మనస్సులోని విసుగు దలని కనిపించకుండానే చెప్పాడు.

"భోజనం అయిందా?"

"అయిందండి" అన్నాడు.

"ఏంకూర"

"పెడేస్తున్నా" అంటూ పెట్టేశాడు.

టేబుల్ లైట్ దగ్గర కెళుతున్నవాడల్లా తిరిగి ఫోన్ మ్రోగటంతో విసురుగా వెళ్ళి ఎత్తాడు

ముద్దు పెట్టిన చప్పుడు.

"నీల కాదు గదా" లోపలే అనుకున్నా పైకి వినిపించిందా మాట.

"ఏయ్ నేను నీలని."

"ఇంతకు ముందుకూడా నువ్వేనా తల్లీ"

"తల్లీ"..... ఇంకా నయం బామ్మ అన లేదు" నవ్విన శబ్దం.

"ఏం విసుగేస్తోందా"

"ఊఁ హూఁ, చాల సరదాగా ఉంది" అంటూ ఫోను బెడ్ మీద పెట్టుకొని పడుకొని మాట్లాడ సాగాడు.

"ఇప్పుడు నాకేమనిపిస్తోందో తెలుసా ఆమె ప్రశ్న.

"ని సంగతి తెలియదు కాని నాకేమని పిస్తోందంటే...." అని ఏదో చెప్పబో తున్నంతలో.

"ఏయ్ ముందు నన్ను చెప్పనీ" అంది.

"కాదు నేనే చెప్పాలి" అతడి మంకు పట్టుదల.

అర్థం పరం లేని వారి సంభాషణ విన లేక కాలం కరగి పోసాగింది. వారలా మాట్లాడుతూనే రాత్రి ఒడిలో అదమర్చి నిద్రపోయారు.

తలుపు చప్పుడయిన శబ్దానికి లేచాడు రజని.

తలుపు చప్పుడు; అనిల్ పిలుపులు.

వెంటనే లేచివెళ్ళి తలుపులు తెరచాడు.

"నీ కోసం ఎవరో వచ్చారు చూడు" అని అనిల్ చెప్పగానే హాలులోకి నడిచాడు రజని.

వెళ్ళబోయి తలుపులు చేరవేస్తున్న అనిల్ దృష్టి బెడ్ మీద ప్రక్కగా పెట్టిఉన్న రిసీవర్ మీద పడింది.

"వెధవ మాట్లాడుతూనే వచ్చాడే" అనుకుంటూ వెళ్ళి రిసీవర్ ఎత్తాడు.

"హలో హలో" అవతలి నుంచి శబ్దం.

"మీ రెవరండీ" అనిల్ ప్రశ్న.

"నువ్వెవరు" అవతల నుంచి విసురుగా వినిపించింది.

"నేను రావుగారబ్బాయిని అనిల్ నండి"

"నువ్వటోయ్ అల్లుడూ; ఒక్క నిముషం ఆగు" అంటూ ఫోను క్రింద పెట్టిన చప్పుడు వినిపించింది.

"నాగేశ్వరరావు గారితో మాట్లాడుతూ క్రింద పెట్టి పోయాడే" అనుకుంటూ వెళ్ళి రజనీని పిలిచాడు.

క్రిందనున్న రిసివరెత్తి "హలో" అన్నాడు రజని.

"నేను నీలని మాట్లాడేది"

"శుభోదయం"

"శుభ్ర హూనాం"

మద్దె తరగతోడు

వఱిన బొట్టి
ఆ మద్దె తరగతోడి యింటికాడ
పొద్దున్నె యిల్లూడుత్తాది
అంటుల్తొముద్ది
పప్పు రుబ్బుద్ది
గుడ్డలుతుకుద్ది
గుంట పిల్లు పాడుసేత్తే
సుబ్బరం సేత్తాది
బజారెల్లి యెస్తొవ్వులు తెత్తాది
కాళ్ళ రగడీసుకుంటు
బియ్యం నెత్తినెట్టుకోని సెమట్లు కక్కుతూ
పుసారుమని యింటికొత్తాది
మాకెంత దూరం కూకోనుండ
పిండిసురుద్ది
బియ్యం సెరుగుద్ది యిల్లూడ్చి
నీలుమోసి బిందెల్నింపి
తానాలకి నీలుతోడి
కుండిలో కల్లాపేత్తాది
మంచాలేత్తాది పక్కలు సర్దుద్ది
అదేటి యిదేటి అన్ని పన్లూ సేత్తాది
తల్లికూడ సెయ్యదొరే
అల కది సేసే సేవ

ఆ బుల్లెమ్మ మాత్తరం
యింటికాడ కూకోని
యింత కూడుడకేసోకుని
అల్లి సల్లొన్నట్టు పర్సుల్లమీద తొంగోని
పుత్తకాలు సదూకుంటూ
సోగ్గా సినేమాల కెల్తాది
యిప్పుడు నువ్వు సెప్పారే ....
నిజంగా ఆ యిద్దు వోరికి సెందాలో
ఆ యింటి యజమాన్రా లెవ్వరవ్వాలో
సెప్పు —
సుట్టంనా యింట్లో కూకున్న బుల్లికి సెందాలా
పీసరుకట్టినా అరిగి సచ్చిదానికి సెందాలా
కిరాకంటిగా సెప్పు ?

— రంధి సోమరాజు

"ఎందుకట ?"

"ఇందాక మాట్లాడిందెవరో తెలుసా"

"చెప్పితే కదా ?"

"మా ఫాదర్"

"అయ్యబాబోయ్" అంటూ ఫోను పెట్టేసి "గోవిందా గోవింద. ఈ వేళటితో నా పని గోవింద.... ఆయనొచ్చాడా నా ఇల్లు పీకి పందిరేస్తాడు" అంటూ రెండు చేతుల్తో తల పట్టుకొని కూర్చున్నాడు.

అంతలో "పొద్దున్నే గోవిందలేమిటా అవతల ఆయన వెయిట్ చేస్తున్నారు" అంటూ హాల్లోనుంచి వచ్చాడు అనిల్.

మారు మాట్లాడకుండా హాల్లోకి నడిచాడు రజని.

పై సంఘటన జరిగిన గంటకు వచ్చింది నీల.

వస్తూనే "అనిల్ ఎక్కడ" అనడిగింది.

"స్నానం చేస్తున్నాడు" రజనీ సమాధానం.

"ఏం జరిగిందో తెలుసా ? మాట్లాడుతూనే నిద్రపోయాం కదా ; తెల్లవారు జామున డాడీ నా గదికొచ్చారు. చేతిలో ఉన్న రిసీవర్ ని చూసి అనుమానంగా 'ఎవరా' అని చూశారు. యాదృచ్ఛికంగా అనిల్ మాట్లాడాడు. అనిల్ ఫోన్ చేస్తే నిద్రమత్తులో రిసీవర్ ఎత్తి చెవిలో పెట్టుకున్నాననుకున్నారు

కాబోలు నన్ను లేపి వెళ్ళిపోయారు. తీరా మాటాడుదును కదా నీవు!"

"పబ్లిషర్ వస్తే అనిల్ లేపాడు రిసీవర్ సంగతే మర్చిపోయి వెళ్ళాను. మీ నాన్న గారి మాట వినిపించి మీ నాన్న గారితో మాట్లాడుతున్నాననుకొని పిల్చాడు అనిల్. రిసీవర్ ఎత్తితే మాట్లాడింది నువ్వు!"

"లక్కీ" అని "క్రొత్త పబ్లిషరా" అనడిగింది

"అవును. మరో నవల ఇస్తానని ప్రామిస్ చేశాను"

"టాపిక్ ఏమిటి."

"వేశ్యల జీవిత విధానం"

ఇంతలో అనిల్ రావటంతో సంభాషణ మారి ఆగిపోయింది.

* * *

రావుగారి ప్రయాణ పుణ్యమా అని రజనీకి డ్రైవింగ్ నేర్చుకునే అవకాశం చిక్కింది. యథాలాపంగా కంపెనీ నుంచి వచ్చి హాల్లో కడుగు పెట్టగానే నాగేశ్వరరావు గారితోను, పవన్‌తోను ముచ్చటిస్తున్న రావుగారు కనిపించారు. హఠాత్తుగా ఆయనను చూడగానే రజనీ మనస్సులో సంతోషం, భయం పెనవేసుకు పోయాయి.

ఆప్యాయంగా "రావోయ్" అంటూ ప్రక్కన చోటు చూపించారు. మారు మాట్లాడకుండా వెళ్ళి కూర్చొని, సేఫ్ తాళాలు రావుగారి కందించాడు.

"లక్షల విలువచేసే గోల్డు గాని, కరెన్సీ గాని ఉన్న సేఫ్ తాళాలు రావుగారు రజనీ కిచ్చారా!" అని చెప్పవేయటమే మర్చిపోయి ఆశ్చర్యంగా చూడసాగారు నాగేశ్వర రావుగారు. కాని ఆయనను గమనించిన వారు లేరు

రజనీ రాకపూర్వం వారు పవన్ వివాహం గురించి మాట్లాడుతున్నారు కాబోలు తిరిగి అదే ప్రస్తావన ఎత్తారు రావుగారు.

"ఈనాడు ఎంతోమంది చదువు కుంటున్నారు. ఏదో చదువుతున్నాం. డిగ్రీలు తెచ్చుకుంటున్నాం అనిపించుకోవటానికి తప్ప రేపు బ్రతుకుతెరువు చూపించేదిదే అన్న ధ్యాసతో చదవటం లేదు. ఇక వివాహ విషయంలో అంటావా తాను లేకపోయినా సంసారాన్ని తీర్చిదిద్దగల స్త్రీ కోసం ఎవరూ చూడటంలేదు. అమ్మాయి అందంగా ఇంగ్లీషులో మాట్లాడుతూ పార్టీలో స్మార్ట్‌గా మూవ్ అవుతుందా లేదా, అమ్మాయి తండ్రి కారు కొనిస్తాడా లేదా అని ఆలోచిస్తున్నారోయ్" అని "నిజంగా కులం, గోత్రం, సెకండ్ మ్యారేజ్, వయస్సులో పెద్ది అని పట్టింపులు పెట్టుకోకుండా నీవీ నిర్ణయానికి వచ్చినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నానోయ్" అన్నారు రావుగారు.

రావుగార్ని చూస్తుంటే కాళ్ళకి నమస్కరించాలనిపించింది రజనీకి.

* * *

పవన్‌కి తల్లి తండ్రి లేరు మిగిలిన వారున్నా ఎడ మొహం పెడ మొహంగానే ఉంటారు. అందువల్ల వారిని పిలిచినా అనవసరపు విమర్శలు తప్ప ప్రయోజనం లేదని వారి వివాహం రిజిస్ట్రారు ఆఫీసులో జరిపించారు నాగేశ్వరరావుగారు.

ఆ వివాహాన్ని చూస్తుంటే గతం గుర్తు కొచ్చింది రావుగారికి. ఒకనాడు తన వివాహం కూడా అలాగే దేవాలయంలో దండల మార్పిడితో జరిగింది. శాలిని వివాహానికి తల్లిగారు, చెల్లెళ్ళు తమ్ముళ్ళు అయినా వచ్చారు కాని తమ పెళ్ళికి స్నేహితుడు రాజగోపాలాచారి, చలపతి తప్ప మరెవ్వరూ రాలేదు. ఆ భగవంతుడి మీదే భారం వేసి కులాంతర వివాహం చేసుకున్నారు గతం గుర్తుకు రాగానే ఆయన నోటివెంట వేడి నిట్టూర్పు ఒకటి వెలువడింది. పెళ్ళి కాగానే వెళ్ళిపోయారు నూతన దంపతులు.

(సశేషం)

"చిన్ననాటి కలలు" చిత్రంలో
జయంతి, కృష్ణంరాజు

"మాయా మశ్చీంద్ర"

మహావిష్ణు - మశ్చీంద్రనాథుడై భూలోకంలో అవతరించి —

"తారకనామమె మధురమురా
ఆ - స్మరణే ముక్తికి మార్గమురా
పలు తలపులతో పరుగిడువారికి
ఫలితము శూన్యమురా !........"

అని తన శిష్యబృందంతోటి పాడుకుంటూ రాజబాటలందు పయనించి "రామ స్మరణే ధన్యోపాయమని, మానవసేవే మాధవ సేవయని" ప్రజలకు ప్రబోధిస్తాడు.

భక్తి ప్రబోధాత్మకమైన ఈ సన్నివేశాన్ని పి. యస్. ఆర్. పిక్చర్స్ వారు ఈస్టమన్ కలర్‌లో బ్రహ్మాండంగా నిర్మిస్తోన్న "మాయా మశ్చీంద్ర" చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రథమంగా చిత్రీకరించారు. అక్టోబరు 21 వ తేదీన ఉదయం పది గంటలకు వాహినీ స్టూడియోలోని తొమ్మిదవ ఫ్లోర్‌లో రూపొందించబడిన స్పిరిట్ సెట్‌లో ప్రారంభమైన తొలి షూటింగ్‌లో పద్మశ్రీ ఎన్. టి. రామారావు మశ్చీంద్రుడుగా పాల్గొన్నారు. శ్రీ త్రివిక్రమరావు క్లాప్‌కొట్టగా, శ్రీ హరికృష్ణ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. చిత్రపరిశ్రమలోని ప్రముఖ నిర్మాతలు, పలువురు ప్రారంభోత్సవమునకు విచ్చేసి నిర్మాత శ్రీ పింజల సుబ్బారావుగారికి శుభాకాంక్షలు అందచేశారు.

మాయాజాల ఛాయా దర్శకత్వంలో ప్రఖ్యాతి గాంచిన డైరెక్టర్, కెమెరా మెన్ శ్రీ బాబూభాయి మిస్త్రీ ఈ చిత్రానికి ట్రిక్ ఫోటోగ్రఫీ మరియు దర్శకత్వం నిర్వహిస్తున్నారు. గబ్బిట వెంకటరావు సంభాషణలు లిఖించారు. కుదరవల్లి నాగేశ్వరరావు కళను, కందస్వామి కూర్పును, సత్యం సంగీతంను, పి. ఎన్. రామస్వామి స్టిల్స్ ఫోటోగ్రఫీని చేపట్టారు. గబ్బిట వెంకటరావు, దాశరథి, సి. నారాయణరెడ్డి మున్నగువారు వ్రాసిన నాలుగు పాటలను యిప్పటికి రికార్డు చేయటం జరిగింది.

శరవేగంగా షూటింగులు జరుగుతున్న ఈ చిత్రంలో పద్మశ్రీ నటరత్న ఎన్. టి. రామారావు మహావిష్ణు, మశ్చీంద్రుడు, మహారాజు పాత్రలను ధరిస్తున్నారు. రామకృష్ణ గోరక్‌నాథ్ పాత్రను, కాంతారావు నారద పాత్రను, వాణిశ్రీ మహాలక్ష్మి, మహారాణి పాత్రలను, ధనశ్రీ కళింగరాజ

సినిమా

సర్పక్షి పాత్రను. శ్రీవిద్య మోహినిపాత్రను, కే. వి. చలం మశ్చీంద్రుని శిష్యుడి పాత్రను నటిస్తున్నారు.

అతిత్వరలోనే ఈ చిత్రాన్ని మనోరంజకంగా నిర్మించి, విశాలాంధ్ర ప్రజలకు అందజేయాలని నిర్మాత శ్రీ పింజల సుబ్బారావుగారు సంకల్పించారు. ప్రెస్ రిలేషన్స్: శ్రీకృష్ణ

"కథానాయకుని కథ"

పంపుసెట్ వద్దనున్న నీటి తొట్టిలో అమ్మాయిలు జలకాలాడుతుంటారు బైట లలిత, నారి వుంటారు.

లలిత : ఏమిటే యిది నీటిబాతుల్లాగ ఈ నానుడు.

నారి : ఏం చేస్తారు పాపం. మున్సిపాలిటీ మురికి నీళ్ళలో స్నానాలాడి, పాతాళం నుంచి వచ్చే ఈ పంపు నీళ్ళు దొరికేటప్పటికి పరవశించి పోతున్నారు.

లలిత : అందుకని యింతసేపా జలక్రీడలు. ఎవరన్నా చూస్తే ?

నారి : చూడమన్నా చూసే దిక్కెవడున్నాడే యీ పొలాల్లో. యిదే మా టౌన్‌లో అయితే ప్రతివాడూ భూతద్దంతో చూసేవాడు.

లలిత : సరేగాని. చూడాల్సినవి చాలా వున్నాయి. త్వరగా రండర్రా.

అమ్మాయిలు నవ్వుకుంటూ లేచి ఒక చెట్టుక్రిందకు చేరారు. ఆ నవ్వులకు అంత

శ్రీ సారథీ చలం కంబైన్సు "తోటరాముడు" ముహూర్త సందర్భంలో
విశ్వనాథ్, చలం, బి. వి. ప్రసాద్



బాలనాగమ్మ" వర్ణచిత్రంలో మాష్టర్ రాము

వరకు నిద్రపోతున్న రాము లేచి.

రాము : ఓనోప్. అమ్మాయిలూ! నేనిక్కడున్నాను.

అందరూ పైకి చూస్తారు బట్టలు సర్దుకుంటారు.

నారి : ఏయ్ మిష్టర్ ! ఆడపిల్లలు డ్రెస్ చేసుకుంటుంటే చెట్టెక్కి చూస్తావా ! సిగ్గులేదూ ?

రాము : ఓ నోప్ ! నేనేం చూడలేదు.

లలిత : రామూ ! యిక్కడేంచేస్తున్నావ్ ?

రాము : నిద్రపోతున్నాను

నారి : యింకా నయం గడి కోస్తున్నానన లేదు దిగు.... దిగు.... (లలితతో)

అయితే నీకు తెలిసిన వాడేనన్న మాట.

లలిత : తెలిసిన వాడే కాదు చాలా మంచివాడు

నారి : అహాఁ మనసున్నవాడు గూడానా !

లలిత : కట్టిపెట్టవే నీ వాగుడు.

రాము చెట్టు దిగుతాడు.

నారి : ఏయ్ మిస్టర్ ! ఏమిటి సంగతి ?

రాము : (కంగారుగా) ఏముంది. ఏమీ లేదు.

నారి : ఏమిటా చిలిపి చూపులు ?

రాము : నేనేం చూడందే. (తప్పుకో బోతాడు.)

నారి : ఓ ! చిలిపికళ్ళ బావా ! (వెంటపడి) కమాన్ గర్ల్స్ !

అందరినీ కేకవేస్తుంది. అందరూ కలసి పాట పాడి రాముని, లలితను కలుపుతారు.

ఈ మనోహరమైన సన్నివేశంలో రాముగా ఎన్. టి. రామారావు లలితగా వాణిశ్రీ, నారిగా రమాప్రభ పత్రృతులు పాల్గొన్నారు తారకరామా పిక్చర్స్ వారు నిర్మిస్తున్న ఈ "కథానాయకుని కథ" చిత్రానికి నిర్మాత : కె. దేవీ వరప్రసాద్, దర్శకుడు : డి. యోగానంద్.

"శ్రీకృష్ణ జరాసంధ"

"వింటే భారతం వినాలి — తింటె గారెలు తినాలి" అన్నారు పెద్దలు. ఎన్నిసార్లు చదివినా, ఎన్నిసార్లు విన్నా, ఎన్నిసార్లు చూచినా. ఇంకా ఇంకా చదవాలి, వినాలి, చూడాలి అనిపించే మధురాతి మధురమైన కమనీయ ఘట్టాలెన్నో మహాభారతంలో ఉన్నాయి. అందుకే మహాభారతం పంచ కావ్యాల్లో ఒకటిగా పరిగణించబడింది. మహాభారతంలోని మధుర ఘట్టాలెన్నో ఇంతకు ముందు చిత్రాలుగా రూపొందించారు. కాని, ఇంతవరకూ ఎవరూ నిర్మించ నటువంటి శ్రీకృష్ణ జరాసంధుల ఇతివృత్తాన్ని ప్రధానాంశంగా తీసుకుని అమరావతి పిక్చర్స్ బేనర్ పై భారీ ఎత్తున "శ్రీకృష్ణ జరాసంధ" పేరిట, ఉత్సాహవంతులు, నవభావుకులు అయిన శ్రీ జి. వి. ప్రభాకరరావుగారు చలన

చిత్రంగా రూపొందిస్తున్నారు

ఈ చిత్రానికి గాను అక్టోబరు పదకొండవ తేదీన వాసు స్టూడియోలో శ్రీ యస్ హనుమంతరావుగారి సంగీత సారథ్యంలో శ్రీమతి ఎస్. జానకిగారు పాడిన ...

"హే కృష్ణా....ముకుందా... మురారి
మోహనరూపా . మురళీలోలా
మానస చోరా గోపాలా...."

అనే గీతాన్ని శ్రీ వి బి యస్ మూర్తిగారు పాడిన.

"శ్రీరామం నందన కులవర్ధనం
కౌసల్యా సుప్రజా రామం
మందార వన పుష్పకమాలికం
తప్తం సూర్యం కిరణం ప్రకాశితం
సుప్రభాతం... సుప్రభాతం ..."
"శుభకరా! దినకరా! దివాకరాయ!
వందే ముకుంద ప్రియాయ:
రాధే మనస్సువిలోలితాయ:
స్వయం ప్రకాశం సూర్యాయ;
నమస్తే! నమస్తే! నమః..."

అనే రెండు శ్లోకాలను సౌండ్ ఇంజనీర్ శ్రీ వాల్కేగారు రికార్డు చేశారు. ఈ పాటను రెండు శ్లోకాలను ఈ చిత్ర నిర్మాత. దర్శకులు అయిన శ్రీ జి వి. ప్రభాకరరావుగారు లిఖించారు. శ్రీ నాగ్ అనే నూతన నటుడు, ప్రముఖ నటుడు సత్యనారాయణగారలు ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రంలోని ఇతర పాత్రలను ప్రాచీన నటీనటులతో పాటు కొంతమంది నూతన కళాకారులు పోషిస్తున్నారు. నవంబరు మొదటి వారంలో షూటింగు ప్రారంభించి, ఆరు మాసాల్లో చిత్రాన్ని పూర్తి చేయాలనే దృఢ సంకల్పముతో అన్ని సన్నాహాలను పూర్తి గావించుకొన్న యీ చిత్రానికి మాటలు: శ్రీ [illegible] శ్రీ జి వి ప్రభాకరరావు, సంగీతం: శ్రీ యస్. హనుమంతరావు, కెమెరా: శ్రీ కె గోపాలారావు కళ: శ్రీ వాలి, కూర్పు: శ్రీ సురేంద్రనాథ్, స్టిల్సు: శ్రీ భాస్కర్.

సహ నిర్మాతలు: శ్రీ జి వి. శ్రీనివాసరావు. శ్రీ ఆత్మాల వెంకటరత్నం, కథ: స్క్రీన్ ప్లే నిర్మాత, దర్శకుడు: శ్రీ జి వి. ప్రభాకరరావు.

"రా రా జు క్రీస్తు"

కమ్యూనికేషన్సు సర్వీసు సెంటర్. సికింద్రాబాదు వారి సహకారంతో శ్రీ ఎం. యస్ రాజా కలర్‌లో తెలుగు తమిళ భాషల్లో నిర్మిస్తున్న "రారాజు క్రీస్తు" చిత్రం యిప్పటికి మూడు షెడ్యూల్సు షూటింగు జరిగింది. యీ మూడు షెడ్యూల్సులోను మూడు పాటల చిత్రీకరణ కూడా జరిగింది. చిత్రంలోని ప్రముఖ నటీనటులందరూ కూడా పాల్గొన్నారు.

"రారాజు క్రీస్తు" గాథను పామరులకు, ప్రేక్షకులకు స్పష్టంగా తెలియ చేయాలనే ఉద్దేశ్యంతో చిత్రంలోని ముఖ్య పాత్రలను

"బాబు" చిత్రంలో
శోభన్ బాబు, అరుణాయిరాని

"దేవదాసు" చిత్రంలో విజయనిర్మల

పరిచయం చేస్తున్నాను.

ప్రేమ స్వరూపుడు, పాపుల రక్షకుడు అయిన క్రీస్తు ప్రభువు పాత్రను విజయ్ నటిస్తున్నారు. ఆయన తొలిశిష్యుడు పేతురు యీ పాత్రను ముక్కామల ధరిస్తున్నారు. క్రీస్తు ప్రభువు ప్రియ శిష్యుడు యోహాను. యీ పాత్రను నీవులేని ఆనది చిత్రం హీరో నరసింహారాజు ధరిస్తున్నారు. యోహాన్‌కు దేవునిపై విపరీత నమ్మకం. ఏనాటికైనా దేవుని తాను తప్పక కలుసుకుంటాననే ఆత్మ విశ్వాసం గల వ్యక్తి. బాప్తిస్తు యోహాన్ను శిష్యుడు యోహాన్ని కలుసుకుంటాడు. తాను దైవదర్శనార్థమే వేచి యున్నానని, మార్గం చూపించగల వాడిని మాత్రమే కాని, దేవుని చూపించగల శక్తి తనకులేదని క్రీస్తుప్రభువు వచ్చే మార్గాన్ని చూపిస్తాడు. యీ బాప్తిస్తు యోహాను పాత్రను సి. యల్. నారాయణ ధరిస్తున్నారు.

తమ దేశంలోని ప్రజల బాధలకు రోమనుల బానిసత్వం క్రింద తమ దేశం వుండటమేనని అందువ ప్రజలంతా తిరుగుబాటు చేయడమేనని అందుచ తమ నాయకత్వాన ప్రజాసమీకరణ చేసి రోమన్ సామ్రాజ్యాన్ని పతనం చేయాలని శపథం చేస్తారు జూదాస్, బరబ్బాస్‌లు. ఈ పాత్రలను హరనాథ్, త్యాగరాజులు ధరిస్తున్నారు.

పన్ను వసూలు అధికారిగా, క్రీస్తు బోధ వలన మార్పుచెందిన మత్తయి వేషం సాక్షి రంగారావు ధరిస్తున్నారు.

యూదుల మతాధిపతుల కైఫాస్‌గా కె. యస్. రాజా, అనాస్‌గా టి. వి. నరసింహారావు, హేరుదు రాజుగా రాజనాల, రోమన్ గవర్నరు పైలట్‌గా జగ్గయ్య నటిస్తున్నారు.

ఈ చిత్రంలో మనాసె అను గ్రుడ్డివాడున్నాడు. లోకంలో యిన్ని అన్యాయాలు జరుగుతూ వుంటే ఎందుకు చూస్తూ ఊరుకున్నాడు అంటూ దేవున్ని దూషిస్తూ వుంటాడు. ఈ పాత్రను "ఇల్లాలు" చిత్రం హీరో కె. వి. నాగేశ్వరరావు ధరిస్తున్నారు.

వేశ్యగా విపరీతంగా ధనార్జన చేసినప్పటికి ప్రశాంత జీవితాన్ని గడుపలేక చివరకు క్రీస్తుని విశ్వసించి గత పాప జీవితాన్ని పరిత్యజించిన వ్యక్తిగా రాజశ్రీ నటిస్తున్నారు. యింకా పైలట్ భార్యగా రత్న, రాణి హెరోదియాగా జయ, విజయ, యువరాణిగా సలోమి, మేరీమాతగా నూతన నటి రాణి నటిస్తున్నారు.

జి. యస్. కృష్ణమూర్తి, క్రిష్టఫర్ కొయిలో కలిసి దర్శకత్వం వహిస్తున్న యీ చిత్రానికి మాటలు, పాటలు : దేవులపల్లి; సంగీతం : బి. గోపాలం; కెమెరా : హెచ్. అప్పారావు; ఆర్టు : డిలీస్‌సింగ్; నృత్యాలు : వసుమూర్తి; మేకప్: జి. రాజే

శ్వరరావు: నిర్వహణ: సురేంద్రరాజు నిర్వహిస్తున్నారు.

తెలుగు చిత్రంలో విదేశీ నటుడు

"రారాజు క్రీస్తు' తెలుగు వర్ణచిత్రంలో యూరోప్‌కు చెందిన ఒక విదేశీ నటుడు హ్యూబర్టు ఒక ముఖ్య పాత్రను ధరిస్తున్నారు. రోమన్ సైనికాధికారి సెంచూరియన్ పాత్రలో ఈయన మనకు యిందులో కనిపిస్తారు. తెలుగు చిత్రరంగంలో ఒక విదేశీ నటుడు ఒక ముఖ్యపాత్రను ధరించడం బహుశా యిదే ప్రథమం కావచ్చు.

'రాజ్యంలో రాబందులు'

ప్రశాంతమైన ఆ నగరంలో హత్యలు, అరాచకాలు ప్రారంభమయ్యాయి. పోలీసులు ఎంత ప్రయత్నించినా ఆ హంతకుల జాడ తెలుసుకోలేక తికమక పడసాగింది. తన తండ్రి చావుకు ఆ హంతకులే కారకులని గ్రహించిన శేఖర్ వారిని పట్టుకోవాలని ప్రయత్నిస్తాడు. అతనికి తోడుగా లలిత రంగంలో దూకింది. హంతకులను అన్వేషిస్తూ మారువేషాలతో సంచరిస్తున్న ఆ యిరువురినీ పసిగట్టిన ఆ రాబందులు వారిని శిక్షించాలన్న తపనతో తిరుగాడాయి. అనుకోని తడవుగా లలిత ఆ రాబందుల కబంధ హస్తాల్లో చిక్కింది. కారులో లలితను ఎగరేసుకుపోతోన్న ఆ రాబందులను శేఖర్ మోటారు సైకిలుపై వెంబడించాడు. ఊరవతల నిర్మానుష్యమైన ప్రాంతంలో చేరుకున్న ఆ కారులోంచి లలితను బయటకు లాగి రైలుపట్టాలపైకి తీసుకెళ్ళి కట్టేశారు. అంతలో అక్కడకు చేరుకున్న శేఖర్ పైకి ఆ హంతకులు విరుచుకుపడ్డారు. వారి భయంకరమైన పోరాటం కొండశిఖరాలపైకి చేరుకుంది. దూరాన రైలుపట్టాలమీద రైలు వేగంగా వచ్చేస్తోంది. లలితను కాపాడాలని శేఖర్ ఎంత ప్రయత్నించినా వారి బారినుండి తప్పించుకోలేకపోయాడు. ఆ రాబందులు శేఖర్‌ని బలంగా గాయపరచి ఎత్తయిన కొండశిఖరాలపైనుండి క్రిందికి పడవేశాయి. అదే క్షణంలో రైలుబండి లలితపై దూసుకెళ్ళడం గమనించిన ఆ రాబందులు వికటాట్టహాసంతో ఆనందించాయి.

గుండెలను గడ గడ లాడించే ఈ భీభత్సమైన సన్నివేశం టి వి యస్ ఇంటర్నేషనల్ మూవీస్‌వారు నవరసభరితంగా నిర్మిస్తోన్న సరికొత్త సాంఘిక చిత్రం — "రాజ్యంలో రాబందులు" లోనిది. కైలాసకోన పర్వత శిఖరాలపై, ప్రకృతి శోభితో విరాజిల్లే పుత్తూరు రైలు పట్టాలమీద చిత్రీకరింపబడిన ఈ సస్పెన్స్ సన్నివేశంలో శేఖర్‌గా రామకృష్ణ, లలితగా విజయలలిత,

"జీవితాశయం" చిత్రంలో రత్న



నవచిత్ర ఎంటర్ ప్రైజెస్ వారి కలర్ చిత్రం ముహూర్తం సందర్భంలో
మంజుల, అంకినీడు, యం. మల్లికార్జునరావు, సత్యం.

రాబందులుగా చంద్రమోహన్, కొమ్మినేని శేషగిరిరావు, కె. వి. చలం, నూతన నటుడు మోహన్‌బాబు పాల్గొన్నారు త్యాగరాజు, జి. వరలక్ష్మి, నూతన నటి శోభన, రాజేశ్వరి రావి కొండలరావు, డాక్టర్ రమేష్ మున్నగు వారందరూ నటిస్తోన్న ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కె. యస్. ప్రసాద్, మాటలు : దాసం గోపాలకృష్ణ, సంగీతం : సత్యం, కెమెరా : దేవరాజ్, సహకార దర్శకులు : వెంకటేశ్వరరావు, రామకృష్ణ ప్రొడక్షన్ : దొరై, నిర్మాణ నిర్వహణ : మోహన్‌బాబు, బి. యస్., ప్రెస్ రిలేషన్స్ : శ్రీకృష్ణ

చిత్ర నిర్మాణం పూర్తి కావచ్చిన ఈ "రాజ్యంలో రాబందులు" చిత్రాన్ని అతి త్వరలో అన్ని అలంకరణలతో ముస్తాబు చేసి విశాలాంధ్ర ప్రజలకు అందజేయాలని నిర్మాత శ్రీ కేతల త్రినాధరావుగారు సంకల్పించారు.

మాయని గాయం

హిందీ మూలం : శ్రీ అజ్ఞేయ
అనుసరణ : కిన్నెర

మధ్యాహ్నం ఆ నిస్తబ్ద వాతావరణంతో ఆవరింపబడిన ఆవరణలో అడుగు పెట్టగానే నాకు ఆ యింటి చుట్టూ ఏదో అదృశ్యమైన భయంకర ఛాయ వ్యాపించి ఉన్నట్లు అన్పించింది. ఆ పరిసరాలు ఏదో అదృశ్యమైన, అవ్యక్తమైన గంభీరతను ప్రకటిస్తున్నాయి.

నా అడుగుల శబ్దం విని మాలతి బయటికి వచ్చింది. నన్ను చూడగానే గుర్తించింది ఆమె ముఖంపై ప్రసన్నత ఒక వెలుగురేఖ వలె వ్యాపించింది ఆమె ఆశ్చర్యం ప్రకటించి అంతలోనే మళ్ళీ మామూలుగా, ఉదాసీనంగా అయింది. "రా అన్నయ్యా!" ఆమె లోపలికి ఆహ్వానించి, జవాబుకై వెనుదిరిగి లోపలకు వెళ్ళింది. నేనూ ఆమె వెనుకే యింట్లో అడుగుపెటాను. గదిలో అడుగు పెట్టిన తరువాత అడిగాను "మీ ఆయన లేడా యింట్లో?"

"లేరు యింకా రాలేదు. హాస్పిటలుకు వెళ్ళారు ఒకటిన్నర రెండు గంటల మధ్య వస్తారు కొదిసేపట్లో రావచ్చు."

"ఎప్పుడు వెళ్ళాడు?"

"ఉదయం ఏడుగంటలకు ..."

'నేను "ఊ" అనిమాత్రం అనగలిగాను అప్పటినుండి యింతసేపూ ఎలా గడుపుతావు? అని అడగా లన్పించింది కాఫీ వచ్చి రాకముందే యిలాటి ప్రశ్నలడగడం బావుండదని ఊరుకున్నాను. గదిలో నాలుగువైపులా దృష్టి సారించి పరిశీలనగా చూశాను.

మాలతి ఒక విసనకర్ర తెచ్చి నాకు విసర సాగింది. నేను ఆమెను వారిస్తూ 'వద్దు నాకు గాలి విసర నవసరం లేదు" అన్నాను అయినా నా మాట విన్పించుకోనట్టుగా అంది. అహా.... ఎందుకు వద్దు. యింత ఎండలో వచ్చావు. ఇక్కడేమో....'

"ఇలా తే.... నేను విసురుకుంటాను" నేను బలవంత పెట్టున్నట్లుగా అన్నాను ఆమె "వద్దు" అనబోతుంది. కాని అంతలో ప్రక్కగదిలో నుండి పిల్లవాడి స్వరం విని, విసనకర్ర నా చేతిలో ఉంచి, మోకాళ్ళపై చేతులానించి కష్టంగా లేస్తున్నట్టుగా "ఊః ... అంటూ లేచి ప్రక్కగదిలోకి వెళ్ళిపోయింది.

మాలతిని, ఎండిన కట్టెలాగా చిక్కిపోయి, నల్లబడిన మాలతిని - వెనుకవైపు నుండి

విశ్వసాహితి

చూసి నేను ఆశ్చర్యపోయాను .... ఆలోచించ సాగాను ... మాలతి ఎందుకింతగా చిక్కిపోయిందో ? ఈ యింటిని ఇంటిలోని వ్యక్తులను తన కబంధహస్తాలలో బంధించి పీడిస్తున్న ఆ అదృశ్యశక్తి, ఏమైయుండవచ్చు....

మాలతి నాకు వరుసకు చెల్లెలవుతుంది. మామధ్య ఏదో దూరపు బంధుత్వం ఉంది. కాని మేము నిజమైన స్నేహితులం అని చెప్పడం బావుంటుంది. మేము బంధువులగా కాకుండా మిత్రులుగా పెరిగాము మేము చిన్నప్పటినుండి కలసి పెరిగాము, తిరిగాము, తిన్నాము, పోట్లాడుకున్నాము, కలసే చదివాము మా యిరువురి మధ్య స్వేచ్ఛ ఉండేది స్నేహం ఉండేది. కనుకనే మేము అన్నా చెల్లెళ్ళలాగా. చిన్న, పెద్ద అన్న భావంతో కాక స్నేహితుల లాగ సమానతా భావంతో పెరిగాము

నాలుగు సంవత్సరాల తర్వాత నేను మాలతిని చూడాలని ఎంతో కష్టపడి వచ్చాను. యింతకుముందు నేను చూసినపుడు మాలతి నవయువతి. యిప్పుడామె గృహిణి మాత్రమే కాదు. ఒక అబ్బాయికి తల్లికూడ. కాబట్టి ఆమెలో ఏదో మార్పు కలిగింది. ఆ మార్పు ఎటువంటిది ?....ఎంత ఆలోచించినా నా బుర్రకు జవాబు తట్టలేదు కాని మాలతిని వెనుక వైపునుండి చూడగానే నా ప్రశ్నకు జవాబు దొరికినట్లయింది ఈ యింటిని ఏదో నల్లని నీడ ఆవరించింది.... మాలతిని ఆ నీడ మరి ఎక్కువగా ఆవరించింది....

మాలతి పిల్లవానిని తీసుకొనివచ్చి కొంచెం దూరంలో ఉన్న చాప మీద కూర్చుంది. నేను నా కుర్చీని ఆమెవైపు త్రిప్పుకొని ప్రశ్నించాను. "బాబు పేరేమిటి ?"

మాలతి బాబువైపు చూస్తూ జవాబిచ్చింది. "యింకా ఏ పేరూ నిర్ణయించలేదు. ప్రస్తుతానికి 'టిటీ' అని పిలుస్తుంటాము."

"నేను బాబు వైపు చూస్తూ .. టిటీ టిటీ అని పిలిచాను. వాడు తన పెద్ద కళ్ళను యింకా పెద్దవిగా చేసి నన్ను చూస్తూ తల్లిని యింకా గట్టిగా కరుచుకున్నాడు ఏడుపు ముఖం పెట్టి నేనురాను అన్నట్లుగా ఉహూ.. ఉహూ... అనసాగాడు.

మాలతి మరో పర్యాయం పిల్లవాడివైపు చూసి వెంటనేచూపులు మరల్చి బయటివైపు చూడసాగింది.

కొద్ది క్షణాలు మౌనంగా గడిచాయి. ఆ మౌనం మరి కొన్ని క్షణాలపాటు అలాగే సాగింది. మాలతి నన్ను ఏమైనా అడుగుతుందనీ, దానికి జవాబు యివ్వవలసి ఉంటుందనీ, నేను ఎదురు చూస్తున్నాను కాని మాలతి ఏమీ చెప్పలేదు. నన్ను ఏమీ ప్రశ్నించలేదు. కనీసం నన్ను ఎలా ఉన్నావని గాని, ఎలా వచ్చావని గాని అడగ లేదు. మౌనంగా చూస్తుంది .... ఆమె పెళ్ళి అయిన రెండేండ్లకే వెనుకటి దినాలన్నీ మరచిపోయిందా '.... లేక యిప్పుడు నన్ను వేరుగా, కొంత దూరంగా ఉంచాలని అనుకుంటుందా ? ఎందుకంటే అప్పటిస్వేచ్ఛ, అప్పటి స్వచ్ఛందత యిప్పుడు ఎలా సాధ్యపడతుంది ? అయితే మాత్రం.... యింత మౌనమా.... ఒక క్రొత్తవ్యక్తి ఎదుటకూడ ఉండరానంత మౌనం.

నేను కొంచెం విచారిస్తున్నట్లుగా, నిష్ఠూరంగా మరొకవైపుకు చూస్తూ అన్నాను : "బహుశ.... నారాక వల్ల నీకేమీ విశేషమైన ఆనందం కలిగి నట్లు లేదు "

ఆమె ఉలిక్కి పడినట్లయి "ఊ ?" అంది,

మాలతి నా మాటను వినలేదు. అందుకే ఆశ్చర్యంతో ప్రశ్నార్థకంగా.... ఊ ?.... అన్నది. అయినా నేను నా మాటను మళ్ళీ అన లేదు. నేను కూడ మౌనంగా కూర్చున్నాను. మాలతి ఏమీ మాట్లాడకుండ పరధ్యానంగా, మౌనంగా అక్కడే

కూర్చుంది. కొంచెం సేపు అయిన తర్వాత నేను తనవైపు చూశాను. ఆమె రెప్పవాల్చకుండా నావైపు చూస్తూవుంది. కాని నేను ఆమెవైపు ముఖం త్రిప్పగానే చూపులు నేలమీదికి మరల్చింది. అయినా ఆమె కళ్ళలో నేనొక విచిత్రమైన భావం తళుక్కు మనడం చూశాను. ఆమె గతించిన స్మృతులను అతి ప్రయత్నంమీద కూడగట్టుకుంటున్నట్లుగా. వాటిని జాగృతం చేసి మళ్ళీ వర్తమానంలోకి తేవాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లుగా. ఎప్పుడో ఎక్కడో తెగిన భావాల దారాన్ని మళ్ళీ ముడివేయాలని ప్రయత్నిస్తున్నట్లుగా, అన్పించింది. ఆమె తన ప్రయత్నంలో సఫలీకృతురాలు కాలేక పోతూంది. చాల రోజుల పాటు పక్షవాతం వచ్చిన విధంగా, నిశ్చలంగా, నిరుపయోగంగా పడివున్న అవయవాన్ని ఉపయోగించడానికి మనిషి ప్రయత్నించికూడ. నీరసంవల్ల ఏవిధంగానూ సఫలీకృతుడు కాలేకపోతాడో ఆమె పరిస్థితికూడ అలాగే ఉంది. మాలతిని చూస్తుంటే నాకు ఏదో ప్రాణి తనది కాని మరియొక మృత దేహంలో ఉన్నట్లుగా ఆ ప్రాణి తనను కప్పివేసిన ఆ మృత దేహాన్ని దూరంగా విసరివేసి తన నిజ రూపంతో, నిజజీవితాన్ని జీవించాలని ఎంతో పోరాడుతున్నట్లుగా, అయినా తన ప్రయత్నములో సఫలీకృతురాలు కానట్లుగా అన్పించింది

ఎవరో బయటి తలుపు తట్టారు. నేను మాలతి వైపు చూశాను. మాలతి కదలలేదు. అలాగే అక్కడే విననట్లుగా కూర్చునిఉంది. రెండవసారి తలుపు తట్టిన శబ్దం విన్పించగానే ఆమె పిల్లవాణ్ణి ప్రక్కన కూర్చోపెట్టి వెళ్ళి తలుపు తీసింది.

మాలతి భర్త యింట్లోకి వచ్చాడు. అతణ్ణి నేను చూడడం యిదే మొదటిసారి. అయినా ఫొటోలో చూసి ఉండడం వల్ల వెంటనే గుర్తుపట్టాను. ఒకర్ని ఒకరం పరిచయం చేసుకున్నాము. మాలతి వంట ప్రయత్నంలో వంటగదిలోకి వెళ్ళింది. మేమిద్దరం మాటల్లో పడ్డాము. అతని ఉద్యోగాన్ని గురించి దైనందిక జీవితాన్ని గురించి, అక్కడి వాతావరణము, ప్రజలు, వారి మధ్య చేసే ఉద్యోగమూ, మొదలైన విషయాలన్నింటిని గురించి మాట్లాడుకున్నాము క్రొత్తగా పరిచయం అయిన వారిమధ్య మామూలుగా జరిగే సంభాషణ మామధ్య కూడ జరిగింది. ఆత్మీయత లేకుండా, గౌరవంగా, సభ్యత నిండిన పదాలతో సంభాషణ సాగింది.

మాలతి భర్తపేరు మహేశ్వర్. ఒక కొండ ప్రాంతపు గవర్నమెంటు హాస్పిటల్లో డాక్టరు. కాబట్టి ఈ క్వార్టర్సులో ఉంటున్నాడు ఉదయం ఏడు గంటలకు హాస్పిటలుకు వెళ్ళి మధ్యాహ్నం రెండు గంటలకు వస్తాడు. మధ్యాహ్నం యింటి వద్ద విశ్రాంతి తీసుకొని సాయంత్రం నాలున్నర గంటలకు మళ్ళీ ఒకసారి హాస్పిటలుకు వెళ్తాడు వార్డులో ఉన్న రోగులను ఒకసారి చూసి వారికి అవసరమైన సూచనలు యిచ్చివస్తాడు .... అతని జీవితం ఒక నిర్దిష్ట కార్యక్రమంలాగా జరిగిపోతూంది.... రోజూ అదేపని .... ఒకేలాటి రోగులు, రోగులు, వారికి సలహాలు, మందు చీటీలు, మందులు, అన్నీ మూస పోసినట్లుగా ఉంటాయి. అతడు తన పనివల్ల విసిగి ఉంటాడేమో. యింట్లో ఉన్న కొద్దిగంటలు కూడ నిద్రపోతూనో, లేదా మౌనంగా ఒక చోట కూర్చునో కాలం గడుపుతాడు.

మాలతి మా యిద్దరి కొరకు అన్నం వడ్డించింది. "నీవు తినవా? లేక ముందే తిన్నావా?.... మాలతిని ప్రశ్నించాను. మహేశ్వర్ చిన్నగా నవ్వి అన్నాడు....

"తాను తర్వాత తింటుందిలే...."

భర్తగారు రెండున్నర గంటలకు భోజనానికి వస్తారు. భార్య కనుక మూడుగంటల

దాకా ఆకలితో మలమల మాడి అప్పుడు తినాలి కాబోలు.

అన్నం కలుపుతూ మహేశ్వర్ అన్నాడు. "సమయం దాటిన తర్వాత తింటున్నారు. మీకు ఆకలి చచ్చిపోయి ఉంటుందేమో?"

"అదేమీ లేదు. ఆలస్యంగా తినడంవల్ల పదార్థాలన్నీ మరింత రుచికరంగా ఉన్నాయి. అసలే ఆకలితో ఉన్నానాయె నా విషయం ఏమీ ఫరవాలేదుగాని చెల్లాయికే చాల ఆలస్యం అవుతుంది." అన్నాను. మాలతి నా మాటలు మధ్యలోనే వారిస్తూ "నాకిదేమీ క్రొత్త కాదు. రోజూ యిదే వేళకు తింటాను ..."

మాలతి పిల్లవాణ్ని ఎత్తుకుని ఉంది వాడు మొండి చేస్తూ ఎందుకో ఏడుస్తున్నాడు కాని ఆమెకు వాడు ఏడుస్తున్నాడన్న విషయమే పట్టలేదు.

"బాబు ఎందుకో ఒకటే ఏడుస్తున్నాడు. కాస్త చూడు" ఉండ బట్టలేక నేనే అనేశాను

"ఏడుపు ముఖం వాడయ్యాడు. ఎప్పుడూ కుళ్ళి కుళ్ళి ఏడుస్తుంటాడు." అని పిల్లవాణ్ణి ఉద్దేశించి "అరే! నోరు మూసుకో," అని కోపంగా అంది. వాడు గొంతు యింకా పెద్దది చేసి ఏడవ సాగాడు. మాలతి వాణ్ణి నేల మీద కూలేసి "ఏడువు. నీ యిష్టం వచ్చినంత సేపు ఏడువు" అని రొట్టె తేవడానికై వంట గది వైపు వెళ్ళింది.

మేము భోజనం ముగించే సరికి మూడు కావస్తుంది. మహేశ్వర్ తాను ఈ దినం త్వరగా హాస్పిటల్‌కు వెళ్ళాలని అన్నాడు. ఈ రోజు రెండు మూడు సీరియస్ కేసులు వచ్చాయనీ ఆపరేషన్ చేయవలసి ఉంటుందనీ అన్నాడు. యిద్దరికి సెప్టిక్ అయింది. కాళ్ళు తీసి వేయవలసిన పరిస్థితి వచ్చింది అన్నాడు కొంచెం సేపట్లో అతడు వెళ్ళిపోయాడు. మాలతి తలుపు మూసి వచ్చి నా ఎదుట కూర్చొంది. "నీవు ముందు అన్నం తిను. నేను అప్పటిదాకా టిటీని ఆడిస్తుంటాను." అన్నాను.

"తింటాను. నా అన్నానికి తొందరేమి వచ్చింది?" అని లోపలకు వెళ్ళింది. నేను టిటీని దగ్గరకు తీసుకుని బుజ్జగించ సాగాను. కొంచెం సేపట్లో వాడు ఏడుపుమాని ఆడుకోవడం మొదలెట్టాడు.

దూరాన, బహుశః హాస్పిటల్లోనేమో, మూడు గంటలు కొట్టారు. నేను ఉలిక్కిపడ్డాను. మాలతి వంటగదిలో కూర్చొని ఉంది కాబోలు. ఆమె నోటినుండి ఎంతో కష్టపడి అలసినట్లుగా, నిట్టూర్పుతో పాటుగా, "మూడు కొట్టారు" అని వినిపించింది. ఆమెకు ఎంతో కష్టమీద యింతసేపు కాలం గడచినట్లు, మూడు కొట్టడం అనేది ఘోర తపస్సు తర్వాత లభించిన వరంలా ఉంది కాబోలు.

కొంచెం సేపట్లో మాలతి మళ్ళీ నా దగ్గరకు వచ్చింది. "పీడ ఏమయినా మిగిలిందా? లేక అంతా మేమే తిన్నామా?" నేను కుతూహలముగా అడిగాను.

"చాల మిగిలింది."

"చాలా ఎక్కడ ఉంది? రుచిగా ఉందని వేపుడు అంతా నేనే తిన్నాను. అక్కడ ఏమీ మిగిలి ఉండదు. నా ఎదుట అబద్ధం చెప్పకు. నేను ఆమాత్రం గ్రహించలేనా?" నేను నవ్వుతూ అన్నాను.

మాలతి మాట మారుస్తూ అన్నది. "యిక్కడ కూరగాయలు, ఆకుకూరలు ఏవీ దొరకవు. ఎవరయినా వెళ్తుంటే కొండ దిగువన ఉన్న బస్తీనుండి తెప్పించుకుంటాము. నేను వచ్చి పదిహేను దినాలయింది వచ్చేటప్పుడు వెంట తెచ్చిన కూరగాయలతోనే సరిపెడుతున్నాను."

"మీకు నౌకరు గాని, పనిమనిషి గాని లేరా?" నేను సందేహనివృత్తికోసం అడిగాను.

"ఎవరూ మంచివాళ్ళు దొరకడం లేదు.

ఆరోగ్య నిధి



డా. ఎన్. ఆంజనేయులు

31. హిస్టీరియా

ఈ మధ్య హిస్టీరియా రోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ వ్యాధి ఆడ వారిలో, అందులోనూ గ్రామవాసుల్లో ఎక్కువగా కనుపిస్తుంది. ఉమ్మడికుటుంబాల్లో యిమడలేనపుడు, యిష్టంలేని భర్తతో కాపురం చేయాల్సివచ్చినపుడు లేదా మానసికంగా బాధించే మరేకారణం వల్లనైననూ స్త్రీలలో ఈ వ్యాధి కనుపిస్తుంది. ఈ వ్యాధి ఒక్క స్త్రీలకే పరిమితం కాలేదు. నిరుద్యోగం, పేదరికం, తను చేయలేని వుద్యోగాలు — వీటివల్ల పురుషుల్లో కూడా హిస్టీరియా కనబడుతుంది.

జబ్బు తగ్గలేదని భావిస్తూ ఆ రోగును వివిధ డాక్టర్లకు చూపిస్తూ ధనం విరివిగా ఖర్చు చేస్తుంటారు పెద్దలు. డాక్టర్లు సయితం ఆలోచనలు తగ్గించే మందులు లేదా నిద్ర మాత్రలు వంటివే వాడతారు. ఏ మందు ఎవరు వాడినా అది తాత్కాలికమేనని గుర్తించటం మంచిది. హిస్టీరియాకు కారణం తెలుసుకొని, రోగిని ఆ పరిసరాలకు దూరం చేస్తే ఏ మందూ లేకుండానే రోగం నయమవుతుందనటంలో అతిశయోక్తి లేదు.

తెలియకుండా పడిపోవటం, చేతులు కాళ్ళు కొట్టుకోవటం — (ఆ సమయంలో కొత్తవారుంటే లక్షణాలు ఎక్కువవుతాయి) ఈ వ్యాధి లక్షణాలుగా చెప్పుకోవచ్చు. ఎక్కిళ్లు, మాట రాకపోవటం కనుపిస్తుంది.

ఏదిఏమయినా హిస్టీరియాఅని ఏ డాక్టరయినా రోగాన్ని నిర్ణయిస్తే కేవలం మందులతో కాలక్షేపం చేయక రోగికి మానసిక తృప్తిని కలిగించేలా ప్రయత్నించటం సబబుగా వుంటుంది.

ఒకటి రెండు దినాల్లో కుదరవచ్చు."

"అంట్లుకూడ నీవే తోముతావా ?"

"మరెవరు తోముతారు ?" అంటూ లేచి వెళ్ళి వంటగదిలోకి చూసి మళ్ళీవచ్చింది.

"ఎందుకు ? లోపలకు వెళ్ళివచ్చావు ?" అని అడిగాను.

"ఈరోజు నీళ్ళు లేనేలేవు. అంట్లు ఎలా తోమాలి ?"

"ఏం ? నీళ్ళు ఎందుకని లేవు ?"

"రోజూ ఉండే తతంగమే యిది... నీళ్ళవేళకు ఎప్పుడూ రావు. ఈ రోజు రాత్రి ఏడు గంటలకు కానీ రావు. యిహ అప్పుడు అంట్లు కడగాలి."

"ఓహో ! అయితే మరీ మంచిది. నీకు ఏడుగంటల దాకా తీరుబడి చిక్కినట్లే." అని పైకి అన్నానేగాని, లోలోపల అనుకున్నాను.

"ఎక్కడి తీరుబడి ? యిక రాత్రి వద

కొంచెం గంటలదాకా ఒళ్ళు హూనం చేసుకోవాలి కాబోలు."

నేను మనస్సులో అనుకున్నమాటే మాలతి పైకిఅంది. అందుకు సమాధానంగా ఏమి చెప్పాలో నాకు తోచలేదు. ఇంతలో "టిటి" ఏడుపు లంకించుకున్నాడు. మాలతి వైపు చేతులు చాచి ఆమె ఒడిలోకి పోవాలని మారాం చేయసాగాడు. నేను వాణ్ణి ఆమెకు అందించాను.

కొంచెంసేపు మళ్ళీ ఆ గదిలో మౌనం రాజ్యంచేసింది నేను నా డైరీవెనుకటి పేజీలు తిరగేస్తూ వాటిలోని అవసరమైన, అనవసరమైన విషయాలు చూస్తూ ఉన్నాను అప్పుడు మాలతికి నేను ఎందుకు వచ్చిందీ అడగలేదని గుర్తువచ్చిందికాబోలు అందుకని అడిగింది.

"యిక్కడకు ఏమి పనిమీద వచ్చావు?"

నేను నవ్వు తెచ్చుకుంటూ అన్నాను. "యిప్పటికి గుర్తు వచ్చిందన్నమాట! ఏముంటేమిటి? నిన్ను చూడాలని వచ్చాను. అంతకంటె వేరే పనేముంటుంది?"

అయితే రెండు మూడు రోజులుంటావు కదూ."

"కాదు వెళ్ళాలి అవసరమైన పని ఉంది."

మాలతి జవాబుగా ఏమీ అనలేదు. కాని ఆమె ముఖంపై అసంతృప్తి ఛాయలు క్రమ్మాయి. నేనుమళ్ళీ నా డైరీలోని పేజీల వైపు చూపులు మరల్చాను.

కొంచెంసేపు అయిన తర్వాత నేను ప్రవర్తించే తీరుకు నేనే సిగ్గుపడ్డాను. నేను యింత దూరం వచ్చింది మాలతిని చూసి ఆమెతో కబుర్లు చెప్పి, ఉల్లాసంగా కాలం గడపడానికి, మాలతి నా ఎదురుగానే ఉంది. నేను చెప్పేది వినడానికి, తన విషయాలు చెప్పడానికి సిద్ధంగా ఉంది. కాని నేను డైరీ చదవడంలో లీనమయ్యాను! కానీ ఏం మాట్లాడాలి? ఈ యింటిని, పరిసరాలను ఆవరించిన స్తబ్ధని ఛాయ నన్నుకూడా ఆవరించిందేమో, అందువల్లనే నాలోని ఉత్సాహం అంతా నశించిదేమో అని నాకు అనుమానం కలుగసాగింది. నేనుకూడ ఎంతో నీరసంగా, నిర్జీవంగా అయిపోసాగాను .. ఈ ఋల్లు ఈ యింట్లో మాలతి.... నేను కూడ వారిలాగే నిస్పందంగా అవుతున్నానేమో!

నేను గదిలో ఏమైనా పుస్తకాలు కన్పిస్తాయేమోనని నాలుగు వైపులా ఒకసారి చూపులు సారించి మాలతిని అడిగాను. "నీవు యిప్పుడేమి పుస్తకాలూ, పత్రికలూ చదవటము లేదా?"

"ఇక్కడా?" మాలతి ఆశ్చర్యం ప్రకటించి నవ్వింది ఆ నవ్వేచెప్తోంది."ఇక్కడ చదవడానికి ఏముంటాయి?" అని "నేను వెళ్ళిన తర్వాత కొన్ని పుస్తకాలు పంపిస్తాలే ..." అన్నాను మా సంభాషణ అంతటితో ఠక్కున ఆగిపోయింది.

కొంచెం సేపయిన తర్వాత మళ్ళీ మాలతి అడిగింది. "ఎలా వచ్చావు? లారీలోనా?"

"కాదు నడిచి వచ్చాను."

"యింత దూరం! చాల గట్టి వాడవే! ఎంత సాహసం చేశావు,"

"అవును. నిన్ను చూడాలని యింత దూరం వచ్చాను."

"ఇలాగే వచ్చేవా? సామాను ఏమీ లేదా?"

"లేదు. కూలి వాడు సామానుతో వెనుక వస్తాడు. ముందు నేనే బ్యాగుకూడ వెంట తెద్దామని, తర్వాత కూలిని మాట్లాడుకున్నాను."

"మంచి పని చేశావు యిక్కడేమో...."

మాలతి మధ్యలో ఆగింది.

"అయితే చాల అలసి పోయి ఉంటావు, కొంచెంసేపు నిద్రపో," అన్నది.

"లేదు. నేనేమి అలసి పోలేదు."

"అయినా సరే! కొంచెంసేపు పడుకో!

తింటే కష్టంగా వచ్చి అలసిపోలేదంటావే?"

"మరి నీవు ఏం చేస్తావు?"

"నేను అంట్లు తోముతాను. పంపులో నీళ్ళు రాగానే కడుగుతాను."

"ఓహో"... అన్నాను అంతకంటె ఏమనాలో నాకు తోచలేదు

కొంచెం సేపయిన తర్వాత మాలతి లేచి టీపని వెంట తీసుకుని వెళ్ళిపోయింది నేను మంచంపై పడుకొని పైకప్పుకేసి దీక్షగా చూడసాగాను... నా మనసులో ఎన్నో ఆలోచనలు వచ్చి పోతున్నాయి వంట గదిలో గిన్నెలు తోముతున్న గరగర శబ్దం నా చెవులకు ఎడతెగకుండా విన్పిస్తుంది. ఈ ప్రశాంతతవల్ల నాకళ్ళు బరువెక్కి నేను నిద్రాదేవి ఒడిలోకి జారుతున్నాను.

ఉన్నట్టుండి వంటగదిలో శబ్దం ఆగి పోయింది. నా నిద్రకూడ చెదిరిపోయింది. ఆ నిశ్శబ్దంలో ఆలకించి విన్నాను నాలుగు గంటలు కొడుతున్నారు మొదటి గంట విన్పించగానే మాలతి అప్రయత్నంగా ఆగి పోయింది.

మూడు కొట్టినపుడు జరిగి నట్లుగానే యిప్పుడు కూడ జరిగింది. యిప్పుడు స్వరం యింకొంచెం పెద్దగా విన్పించింది. ఇచ్ఛా రహితంగా, అనుభూతి రహితంగా, నీరసంగా యంత్రంలాగా, మాలతి నోటినుండి కూడ అప్రయత్నంగా మాటలు వెలువడ్డాయి——"నాలుగు అయింది...."

ఆమె ఈ విధంగా అప్రయత్నంగా గంటలు లెక్కపెట్టడంతోనే జీవితం గడుపుతుందేమో అన్పించింది. కొరుకుడుండే స్పీడోమీటరు తన ముందున్న అనంతమైన దూరాన్ని కొలుస్తూ ముందుకు పోతూ మధ్యలో ఎక్కడయినా ఆగితే, అంతులేని నా ప్రస్థానంలో యిప్పటికీ యింత అంకాన్ని దాటి వచ్చానని అంటూ (ఎవరితో?) మళ్ళి అప్రయత్నంగానె ఎలా ముందుకు పోతుందో....అలాగే ఉంది మాలతి జీవితం.

ఇలా ఆలోచిస్తూండగానే నాకు నిద్ర పట్టింది. సమయం ఆరు గంటలు దాటింది. ఇంట్లోకి ఎవరో వచ్చిన చప్పుడుకు నాకు మెలకువ వచ్చింది. మహేశ్వర్ డ్యూటీ నుండి వచ్చాడు అతని వెనకే నా బెడ్డింగ్‌తో కూలి కూడ వచ్చాడు ముఖం కడుక్కోవడానికని నీళ్ళు అడుగుదామనుకొని అంతలో యింట్లో నీళ్ళు లేవేమో అనే విషయం గుర్తుకు వచ్చి ఊరుకున్నాను

అరచేతులతో ముఖం తుడుచుకుంటూ మహేశ్వర్‌తో అన్నాను. మీరు చాల ఆలస్యం చేశారే?"

మహేశ్వర్ కొంచెం విచారంగా అన్నాడు. "ఆ....ఈ రోజు సెప్టిక్ అయిన ఒక మనిషికి ఆపరేషన్ చేయక తప్పలేదు ఆపరేషన్ ముగించి వస్తున్నాను. యింకొకణ్ణి అంబులెన్సులో హెడ్‌క్వార్టర్సు హాస్పిటలుకు పంపాను

"సెప్టిక్ ఎందుకు అయింది?" నేను కుతూహలంగా అడిగాను.

"ఒక ముల్లు గుచ్చుకుంది. దానివల్ల సెప్టిక్ అయింది. యిక్కడివాళ్ళు చాల అజాగ్రత్త మనుషులు."

"యిక్కడ మీకు మంచి మంచి కేసులు దొరుకుతుంటాయనుకుంటాను. ఆదాయం దృష్టితో కాదుగాని, వెరైటీ, మరియు ప్రాక్టీసు దృష్టిలో చిత్రవిచిత్రమైన కేసులు వస్తుంటాయి కదూ?"

నా మాటలకు జవాబుగా మహేశ్వర్ అన్నాడు. "ఆ....కేసులకేమీ కొదువలేదు. అయితే చాలా భాగం సెప్టిక్ అయి ఏదో ఒక అవయవం చెడిపోయిన కేసులే వస్తుంటాయి. మూడు నాలుగు రోజులకొకసారి ఈ కేసులు వస్తుంటాయి. క్రింద పెద్ద హాస్పిటల్సులో కూడా యింతే!"

మాలతి వంటయింట్లో నుండి మా సంభాషణ అంతా వింటుంది కాబోలు. మా గది లోకి వచ్చి అన్నది. "ఆ....యిక్కడ

రోగాలు రావడం ఎంతసేపు? పిచ్చిముళ్ళు గుచ్చుకోవడం, దాని మూలాన కాళ్ళు తెగ పరకడం, యిదే యిక్కడ డాక్టర్లు చేసేపని. రెండు మూడు రోజులకొకసారి ఎవరిదో ఒకరిది కాలో, చెయ్యో తీసేయడమేనా? మంచి ప్రాక్టీసు అంటే."

"మహేశ్వర్ నవ్వుతూ అన్నాడు. "అలా తీసివేయకుంటే వాళ్ళ ప్రాణాలే పోతాయి."

"మీరు చెప్పేది మరీ చిత్రంగా ఉంది. లోకంలో మొదటినుండి ముళ్ళే లేవా ఏమిటి? యిప్పటి వరకూ ముల్లుగుచ్చుకుని చనిపోయిన వారి గురించి నేను వినలేదు."

మహేశ్వర్ ఏమీ జవాబియ్యలేదు. చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు. మాలతి నావైపు చూస్తూ అన్నది. "యిలాగే ఉంటారు డాక్టర్లు గవర్నమెంటు హాస్పిటలు కదా: ఏమి శ్రద్ధ ఉంటుంది? రోజూ నేను యిలాటి మాటలే వింటుంటాను. చావంటే, రోగాలంటే యిప్పుడు లెక్కలేదు. యిక్కడకు వచ్చిన మొదట్లో రాత్రంతా నిద్రపట్టక ఎంతో బాధపడేదాన్ని."

యింతలో వంటగదిలో కొళాయి నీరు క్రింద పడుతున్న శబ్దం విన్పించింది .... టిప్... టిప్....టిప్....టిప్ మాలతి చప్పున లేస్తూ "నీళ్ళు" అని మాత్రం అని అక్కడ నుండి పరుగున వెళ్ళింది. పాత్రల గణగణ శబ్దాన్ని బట్టి మాలతి గిన్నెలు కడుగుతూందని మేము గ్రహించాము

టి. టీ. మహేశ్వర్ కాళ్ళు ఆధారం చేసుకుని నావైపుచూస్తూ నిలబడ్డాడు. ఉన్నట్టుండి తండ్రిని వదలి దోగాడుతూ మాలతి దగ్గరకు త్వరగా పోతున్నాడు. మహేశ్వర్ వాడిని ఆపి. "అక్కడకు పోవద్దు" అంటూ ఒడిలోకి తీసుకుంటున్నాడు. వాడు దిగాలని ప్రయత్నిస్తూ మొండిచేస్తూ పెద్దగా ఏడవసాగాడు.

"యిక వాడే ఏడ్చి ఏడ్చి నిద్రపోతాడు. అప్పుడు గాని, యింట్లో ప్రశాంతంగా ఉండదు." మహేశ్వర్ వాడిని సముదాయించే ప్రయత్నమేమి చేయకుండా అన్నాడు.

"మీరు యింట్లోన పడుకుంటూరా? ఉక్కపోయదా? అని అడిగాను.

"ఉక్కపోయడమే కాదు. దోమలు కూడ చాలా బాధ పెడతాయి. కాని ఈ ఉక్కమంచాలను ఎత్తి ఎవరు బయట తెస్తారు? ఈ సారి టౌనుకు వెళ్తే మంచాలు తెస్తాను." మళ్ళీ కొంచెం సేపు ఆగి అన్నాడు.

"ఈ దినం బయట పడుకుందాము. మీరు రావటంవల్ల ఆ సుఖం లభిస్తుంది."

టి. టీ. యింకా అలాగే ఏడుస్తున్నాడు. మహేశ్వర్ వాడిని మంచమీద కూర్చోపెట్టి, మంచం బయటికి లాగుతున్నాడు.

"నేను సాయం చేస్తాను. ఉండండి" అంటూ నేను లేచి మంచం రెండవ వైపు పట్టుకున్నాను. యిద్దరం కలిసి మంచాలు బయట వేశాము.

మేము ముగ్గురము.... నేను, మహేశ్వర్, టిటీ, రెండు మంచాల మీద కూర్చున్నాము. మాట్లాడుకోవడానికి విషయం ఏమీ లభించక "టిటీ"ని చూస్తూ వాడిని ఆడిస్తూ ఉన్నాము బయటకు వచ్చిన తర్వాత వాడు ఏడుపు కొంత తగ్గించాడు. గాని, మధ్య మధ్యలో ఏదో మరచి పోయిన కర్తవ్యం గుర్తుకు వచ్చినట్లుగా ఏడుస్తూ, అంతలోనే మౌనం వహిస్తూ ఉన్నాడు. మేము వాడిని చూచి మధ్యలో నవ్వుతూ వాడిని గురించిన కబుర్లతో కాలం గడిపాము.

మాలతి గిన్నెలు కడిగింది. వాటిని ఆమె సర్దుతూండగా మహేశ్వర్ అన్నాడు. "మామిడి పండ్లు తెచ్చాను. వాటినికూడ కడుగు."

"ఎక్కడున్నాయి?"

"షెల్ఫులో కాగితంలో చుట్టి ఉన్నాయి" మాలతి గదిలోకి వచ్చి మామిడి పండ్లు

తీసి చేతిలో పట్టుకుంది. అవి ఏదో పాత వార్తాపత్రికలో చుట్టబడి ఉన్నాయి. మాలతి వంటగదిలోకి వెళ్తూ ఆ మసక వెలుగులోనే ఎంతో ఆసక్తితో ఆ వార్తా పత్రికలోని విషయాలు చదువుతూంది. ఆమె కొళాయి దగ్గర నిలబడి తాను చేయవలసిన పని మరచి వార్తాపత్రిక చదవడంలోనే లీనమైంది. రెండు వైపులా చదివిన తర్వాత ఒక నిట్టూర్పు విడచి. దానిని ప్రక్కన పారవేసి మామిడి పండ్లు కడగడానికి ఉపక్రమించింది.

అదంతా చూచిన నాకు ఒక విషయం జ్ఞప్తికి వచ్చింది .... చాల సంవత్సరాల క్రిందటిమాట. మేము క్రొత్తగా బడిలో చేరిన రోజులు. అప్పట్లో టీచరు హాజరు వేయగానే చాతుర్యంతో, లేదా దొంగతనంగా క్లాసులు ఎగగొట్టి, స్కూలుకు కొద్ది దూరంలో ఉన్న మామిడి తోటలోని చెట్లు ఎక్కి పచ్చిమామిడి కాయలు తినడంలో ఎంతో హాయిని, గొప్ప విజయ గర్వాన్ని అనుభవించే వాళ్ళం. నాకు బాగా గుర్తు .... ఒక్కొక్కసారి నేనేమో ముందుగా తోటకు వెళ్ళేవాడిని. చాల సేపటివరకు మాలతి అక్కడకు రాకపోతే నాకు ఏమీ బాగుండేది కాదు అందువల్ల నేను కూడ విచారంతో మెల్లగా అడుగులు వేసుకుంటూ క్లాసుకు వచ్చేవాడిని.

మాలతికి చదువంటె బొత్తిగా శ్రద్ధలేదు. అందుకని ఆమె తలిదండ్రులు ఆమెను చదివించాలని ఎంతో తాపత్రయ పడుతూండే వాట. ఒక దినం ఆమెతండ్రి ఆమెకు ఒక పుస్తకం తెచ్చియిస్తూ అన్నాడు: "నీవు ఈ పుస్తకాన్ని రోజుకు ఇరువది పేజీల చొప్పున చదువు. వారానికల్లా పుస్తకం పూర్తిచేశావా ? లేదా అని నేను చూస్తాను. వారం అయినా పుస్తకం చదవకపోయావో, నీ వీపు చీరేస్తాను" మాలతి ఏమీ బదులు చెప్పకుండా పుస్తకం తీసుకుంది మరి చదివిందా అంటే, దాని ముఖం చూస్తే ఒట్టు. ఆటలు మాత్రం క్రమం తప్పకుండా ఆడేది. ఎనిమిదవ రోజు ఆమె తండ్రి పిలచి అడిగాడు. "పుస్తకం పూర్తిచేశావా ? అని. మాలతి వెంటనే జవాబిచ్చింది. "ఆ ! పూర్తి చేశాను "

"అయితే తీసుకునిరా. ప్రశ్నలు అడుగుతాను." అన్నాడు. మాలతి మౌనంగా నిలబడి ఉంది. తండ్రి మళ్ళీ అడిగేసరికి మొండిగా సమాధానం యిచ్చింది. "నేను పుస్తకాన్ని చింపి పారేశాను. నాకు చదువే వద్దు."

తర్వాత మాలతి ఆ విధంగా సమాధానం యిచ్చినందుకు బాగా దెబ్బలు తిన్నది. అది వేరే విషయం ....

ఇప్పటి నా ఆలోచనల నిండా అప్పటి మాలతి రూపమే నిండిపోయింది. పెంకెగా అల్లరిచేస్తూ, చంచల స్వభావానికి మారు పేరుగా ఉన్న మాలతి,...ఎంత నెమ్మదస్తురాలిగా, శాంతచిత్తురాలిగా మారిపోయింది ! ఒక పాత వార్తాపత్రికలోని వార్తలను చదవటానికి ఎంతగా మొగం వాచినట్లు అయిపోయింది. ఇదంతా.... ఇదంతా.

నా ఆలోచనలు భంగపరుస్తూ మహేశ్వర్ మాలతిని అడిగాడు. "రొట్టె యింకా చేయ లేదా ?"

"కాలేదు. ఇప్పుడే పది నిమిషాల్లో చేస్తాను "

ఈసారి మాలతి కనిపించి మళ్ళీ వంట గదిలోకి పోవటంతో "టిటీ" తన కర్తవ్యాన్ని సంపూర్ణంగా నెరవేర్చాలని పట్టుబట్టి ఆమె వెళ్ళిన వైపే చేతులు చాచి ఏడవసాగాడు. ఎంత బుజ్జగించినా ఏడుపు మానలేదు. మాలతి వాడినికూడ ఎత్తుకొని వంట గదిలోకి వెళ్ళిపోయింది ఒకచేత్తో వాడిని సముదాయిస్తూ మరొకచేత్తో తనకు కావలసిన దబ్బాలు వస్తువులు ఒకచోట ఉంచుతూంది.

బయట మేమిద్దరమూ నిశ్శబ్దంగా, మాముందున్న, మేము గడపవలసిన దీర్ఘ

రాత్రిని గురించి, భోజనాన్ని గురించీ, భోం చేసిన తర్వాత మాట్లాడవలసిన విషయాలను గురించీ, యింకా చేయవలసిన పనుల గురించీ, నిర్లిప్తంగా ఆలోచిస్తూ ఎదురు చూస్తూ ఉన్నాము.

మేము భోజనం చేసి మంచాలపై పడుకున్నాము. "టిటీ" నిద్రపోయాడు. మాలతి బాబు క్రింద పక్క తడవకుండా రబ్బరు షీటు వేసి పడుకో బెట్టింది. వాడు నిద్ర పోయాడు గాని, మధ్య మధ్య ఉలిక్కి పడుతున్నాడు ఒక సారి నిద్రలోనే లేచి కూర్చుని మళ్ళీ పడుకున్నాడు.

నేను మహేశ్వర్ ను ఉద్దేశించి అన్నాను. "మీరు అలసి ఉంటారు. నిద్రపోండి."

"మీరే ఎక్కువ అలసి ఉంటారు పది మైళ్ళు నడచి వచ్చారాయె" అని మహేశ్వర్ అన్నాడేగాని, నేను కూడ అలసి ఉన్నాను సుమా ! అన్నట్లుగా ఉంది. అతని కంఠ స్వరము మాత్రము"

నేను ఏమీ మాట్లాడలేదు. కొంచెం సేపయిన తర్వాత మహేశ్వర్ వైపు చూశాను. అతను నిద్ర ఉపక్రమిస్తున్నాడని గ్రహించాను. సమయం పది న్నర కావస్తుంది. మాలతి యింట్లో భోంచేస్తుంది.

నే నున్న చోటనుండి మాలతి కన్పిస్తుంది ఆమె వైపు చూశాను. ఆమె ఏదో ఆలోచిస్తూ... అంత గంభీరమైన విషయం కాక పోవచ్చు కాని.... ఆ ఆలోచనలో లీనమై నిదానంగా తింటుంది. నేను పక్కపై కొంచెం సర్దుకుని వెల్లకిలా పడుకుని ఆకాశం వైపు చూడ సాగాను.

పున్నమిరాత్రి, ఆకాశం నీలం రంగు పై పాలకాంతి పులిమినట్లుగా ప్రకాశ వంతంగా ఉంది.

నేను ఒకసారి చుట్టూ చూశాను ... ఆ గవర్నమెంటు క్వార్టరు. పగలంతా ఎంతో నీరసంగా, శుష్కవాతావరణం మధ్య ఉన్నట్లుగా, శోభావిహీనంగా ఉన్న యిల్లు

సుందరి !

ఓ .... సుందరీ ;
సజీవ శిల్ప మంజరీ ;
నా మానస వీణియపై
నవరాగము లాలపించి
నను మురిపించిన మనోహరీ ;
నీ చిరునగవుల అధరాల వెన్నెలలు
చిందించును దివ్య తేనె సోనలు
కరుణామయీ ; నీ నయన తారకలు
కురిపించును నవ్య రసిక కాంతులు
చెక్కిలిపై అలరారు అరుణిమ
విరబూసే లేగులాబి చందము
మృదులమౌ నీ చరణ మంజీరాల రవళి
మృదంగ శబ్ద తరంగ ఉల్లాసకేళి
పికముతో పోలు నీ గొంతు లావణ్యము
నెమలితో పోలు నీ నడక వయ్యారము
మందార మకరంద బంధాలు నీవె
శృంగార సంగీత రాగాలు నీవె
సుమసౌరభాల వీచికలు నీవే
సుమధుర వసంత గీతికలు నీవే
మనోజ్ఞ మంజుల పదజాలమ్ము నీవే
శతకోటి భావ సరాగంబు నీవే
ఓ .... లలనా ;
చంద్రవదనా ;
మధురభావనా ;
నాదు మదిలో నిండిన ప్రేమమూర్తివి నీవే,
నాదు ప్రణయ సామ్రాజ్య రాణివి నీవే ....

— "అనామిక"

యిప్పుడు చల్లగా, ఆహ్లాదకరంగా, శాంతి వంతంగా కనిపించింది. వెన్నెల ప్రవాహంలో మునిగి అప్పుడే పైకి లేచినట్లుగా ఉంది. వెన్నెల వానలో తడుస్తున్నట్లుగా ఉంది

గాలిలో ఊగుతున్న దేవదారు వృక్షాలు పగలంతా ఎండలకు మలమలమాడి ఎండిన వృక్షాలు. యిప్పుడు ఆనందంతో మెల్లగా పాడుతున్నట్లుగా...ఏదో మధురమైన రాగం ఆలపిస్తున్నట్లుగా ఉన్నాయి. ఆ రాగంలో దుఃఖంలేదు కాని, అశాంతి ఉంది. ఉద్వేగం లేదు కాని....

శూన్యంలో వ్యాపించిన పిలి వెలుగులో, వెన్నెల కాంతిలో ఆకాశపు తెరపై రెండు నల్లని గబ్బిలాలు తిరుగుతున్నాయి. అవి కూడ ఎంతో అందంగా కనిపించాయి.

నేను కొండల వైపు దృష్టి సారించాను. అవి పగటి ఎండ, ఆ కాంతి, అలసట వేడి మొదలగు వాటి వలన తపించి బాధ పడిన శిశువుల లాగాకన్పించాయి. అవి యిప్పుడు దేవదారు వృక్షాలనే చేతులు చాచి ప్రకృతి మాత చల్లని ఒడిలో విశ్రాంతికై ఆశిస్తున్నట్లున్నాయి.

యిదంతా నేను మాత్రమే చూశాను.... ఒంటరిగా.... నేను ఒక్కణ్ణే... మహేశ్వర్ నిద్రపోతున్నాడు. మాలతి యిప్పుడే అన్నం తినడం పూర్తిచేసి పాలు తోడుపేయాలని వేడి నీళ్ళతో పెరుగుగిన్నెను కడుగుతూంది. బైము "పదకొండు" కావస్తుందని హెచ్చరించాను.

"అయిపోయింది. ఈ ఒక్క పనిచేస్తే అంతా అయిపోతుంది." అని సమాధానం యిచ్చిన మాలతి మళ్ళీ తనకు తానే తల చిన్నగా ఆడించి చెప్పసాగింది. "రోజూ మాలతి యింతే. పడుకునే సరికి పదకొండు అవుతుంది."

మాలతి ఈ సుందర ప్రకృతిని చూడలేదు. చుట్టూవ్యాపించి ఉన్న అందాన్ని చూద్దామన్న అభిలాష కూడ ప్రకటించలేదు. మాలతి జీవనచక్రం తన గమ్యం వైపు నిరంతరం పయనిస్తూఉంది. ఒక చంద్రుని కొరకు, ఒకనాటి వెన్నెల కొరకు, ప్రపంచంలోని అందం కొరకు, ఆగే తీరిక, ఆగి అనుభవించి, ఆనందించే తీరిక ఆమెకు లేదు. ఆగి చూద్దామన్న ప్రయత్నం కూడ ఆమె చేస్తున్నట్టు లేదు....

ఈ వెన్నెల్లో చిన్న పిల్లలు ఎలా ఉంటారు? టిటీ ఎలా ఉన్నాడు. చూడాలని పించి నేను టిటీ వైపు ఆసక్తిగా చూశాను. వాడు అంతలోనే లేచి, నిద్రలోనే మరొక వైపుకు పొరలి పడుకోవాలని ప్రయత్నించి దభాలున క్రిందపడి, బిగ్గరగాఏడువసాగాడు. మహేశ్వర్ ఉలిక్కిపడి లేచి, "ఏమిటి? ఏమైంది?" అన్నాడు. నేను చటుక్కున లేచి, బాబును లేవదీయాలనిఅడుగుముందుకు వేశాను. మాలతి వంట యింట్లోనుంచి బయటకు వచ్చింది. బాబు క్రిందపడినపుడు అయిన "టక్" అన్న శబ్దాన్ని బట్టి నేను నెమ్మదిగా బాధ నిండిన స్వరంతో అన్నాను. "పాపం పెద్ద దెబ్బ తగిలినట్లుంది."

ఇదంతా క్షణంలో, అంతా ఒకేసారి జరిగినట్లుగా జరిగిపోయింది.

మాలతి నా చేతుల్లోని బాబు కొరకై, చేతులు చాస్తూ అంది, "ఏడు రోజులకు ఒకటి రెండు సార్లయినా క్రిందపడుతూంటాడు. దెబ్బ తగలని రోజులేదు."

ఈ మాటలు విన్న నేను క్షణంసేపు నివ్వెరపోయాను. వెంటనే నా మనసు, నా అంతరంగం, నా అస్తిత్వము కలసి తిరుగుబాటు చేస్తున్న స్వరంతో పలికాయి .... నా మనసులోనే మూగగా పలికాయి. పైకి మాత్రం ఒక శబ్దంకూడ వెలువడ లేదు.— మాలతీ! ఓ తల్లీ! నవయువతి అయిన మాతృమూర్తీ! నీ హృదయం ఎందు కింత బండ బారిపోయింది? నీ ఒక్కగా నొక్క కుమారుడు....పసివాడు...

క్రిందపడి.... దెబ్బతగిలి.... గుక్క పట్టి ఏడుస్తుంటే నీవు అనవలసిన మాటలేనా యివి ?.... అది కూడ ఈ వయసులోనే ; రావి జీవిత మంతా, సుఖమయమైన భవిష్యత్తు అంతా నీ ముందు ఉండగానే ;

తర్వాత నా సందేహం, నా ఊహలు నిజమేనని నేను నమ్మవలసి వచ్చింది. నిజంగానే ఆ యింటిని, ఆ కుటుంబాన్ని ఏదో చక్కని భయంకర ఛాయ ఆవరించింది ఆ ఛాయ వారి జీవితాలతో కుమ్మరి పురుగు లాగ అంటుకుని పోయి వారితో పాటుగా జీవిస్తూ, వారి కంటె బాగా పెరుగుతూ, వారిని కృంగ దీస్తూ, వేరు చేయరాని అంగముగా తయారై, దాని ఉనికినే గ్రహించ లేనట్లుగా మారి పోయింది. వారు ఈ యాంత్రిక జీవితపు సుడి గుండంలో గిరగిరా తిరుగుతున్నారు. వారి జీవితాలను కమ్మిన ఛాయను నేను కళ్ళారా చూడగలిగాను. నా మనసు దాని భయంకర ఫలితాలను గ్రహించ గలిగింది.

పరిణామాలు

చిన్న అబద్ధం
ఎన్నో అబద్ధాలై
రాద్ధాంతాల్ని తెస్తుంది
చిన్న చినుకు
పెరిగి పెద్దదై
తుఫానుగా మారుతుంది
చిన్న ఏకు
కాలం కలిసొస్తే
మేకై కూర్చుంటుంది
చిన్న నిప్పు
ఎగిసే గాలికి
రాజ్యాన్నే కాలుస్తుంది

—— బద్ది నాగేశ్వరరావు

కొంచెం సేపట్లో మళ్ళీ ప్రశాంతత అలుముకొంది. మహేశ్వర్ మళ్ళీ గాఢ నిద్రలో మునిగిపోయాడు. "టి టీ" మాల తిని బల్లిలా కరుచుకుని మౌనంగా ఉన్నాడు. అయినా అప్పుడప్పుడూ వెక్కి వెక్కి ఏడుస్తూ ఉలిక్కి పడుతున్నాడు. నేను నా ప్రక్కపైన ఫ్రీగా పడుకున్నాను. మాలతి వెల్లకిలా పడుకుని ఆకాశంవైపు చూస్తూంది. చూస్తుందో లేక (లెక్క పెట్టలేని) చుక్కలను లెక్కిస్తుందో ?

అప్పుడే పదకొండు గంటలు కొట్టారు. నేను మూతలు పడుతున్న కను రెప్పలను బలవంతంగా తెరచి మాలతి ఏంచేస్తుందో అని చూశాను. మొదటిగంట వినిపించగానే మాలతి ఛాతి ఒక విధమైన అసంకల్పిత ప్రేరేపణతో ఉబ్బింది. ఆమె మెల్ల మెల్లగా లేస్తూ మంచంపైనే కూర్చుంది. గంటలు కొట్టడం పూర్తికాగానే ఆ అర్ధచేతనావస్థలో తగ్గుస్వరంతో "పదకొండు అయింది ...." అని మళ్ళీ పడుకుంది.

సూర్యుడి మార్కు టార్చి లైటు

(16 వ పేజీ తరువాయి)

తున్నాను. కాబట్టి ఆ కథంతా చెప్పేస్తాను." అన్నాడు తొణకకుండా.

తర్వాత తన కథ ఇలా చెప్పాడు.

"అయిదేళ్ళ నాటి సంగతి. నేనూ, నా స్నేహితుడూ ఓ నాడు ఏమీ దిక్కు తోచక ఓ చోట కూర్చున్నాం. మా ముందు ఒక చిక్కు ప్రశ్న ఉదయించింది. డబ్బు ఎలా సంపాదించడం ? అనేదే ప్రశ్న. మేమిద్దరం ఆ ప్రశ్నతో తలలు గోక్కున్నాం బుర్రలు పగలగొట్టుకొన్నాం. ఆ ప్రశ్నను పట్టుకొని పాయలు పాయలు తీశాం. దాంతో కుస్తీ పట్టాం. మాకు చెమటలు పట్టాయేగాని ఆ ప్రశ్న మాత్రం తెగక లేదు.

"అరే ఈ ప్రశ్న వేళ్ళు బాగా లోతుకు పాతుకుపోయాయిరా. దీన్ని పెళ్ళగించడం కష్టం. వదిలేద్దాం" అన్నాడు నా మిత్రుడు.

నేను పెడముఖం పెట్టాను. అయినా ఆ ప్రశ్న నన్ను వదల్లేదు. అది మళ్ళీ వచ్చి నా ఎదుట నిలబడింది. అంతటితో నేను ఊరుకోక "అరేయ్, ఈ ప్రశ్న మనల్ని వొదిలేటట్టు లేదురా. దీన్ని ఎలాగోలాగు సాధించవలసిందే. డబ్బు సంపాదించడానికి ఏదైనా పని చేద్దాం. మన మిప్పుడే చెరొక దారిన వెళ్ళి మన మన అదృష్టాలను పరీక్షిద్దాం. అయిదేళ్ళ తర్వాత సరిగ్గా ఇదే రోజున ఇదే సమయానికి ఇక్కడే కలుద్దాం" అని సలహా యిచ్చాను.

"ఒరేయ్, మిత్రమా ! ఆ ప్రయత్నమేదో ఇద్దరం కలిసే ఎందుకు చేయగూడదురా ?" అన్నాడు నా మిత్రుడు.

"అలా కుదరదురా నాయనా కుదరదు. అదృష్టాన్ని పరీక్షించుకొనే వాళ్ళు ఎప్పుడూ కలిసికట్టుగా వెళ్ళకూడదు. నే చదివిన ప్రాచీన కథలన్నీ ఈ సత్యాన్నే ఘోషిస్తున్నాయి. అలా వెళితే అదృష్టాలు ఒకదానితో ఒకటి ఢీకొని ముక్కలు ముక్కలయిపోయే ప్రమాదం వుంది." అని నచ్చజెప్పాను.

కాబట్టి మేమిద్దరం వేరువేరుగా బయలుదేరాం. నేను టార్చిలైట్లు అమ్మడం మొదలుపెట్టాను. చౌరాస్తాలలోను సెంటర్లలోనూ ప్రజలను ప్రోగుచేసి నాటకీయ పద్ధతిలో ప్రచారంచేసేవాణ్ణి. "ప్రస్తుతం ఎక్కడ చూసినా అంధకారం ఆవరించి వుంది. రాత్రిళ్ళు మరీ గాఢాంధకారంగా వుంటున్నాయి. మన చేయి మనకే కనుపించదు. మనిషికి దారి కనుపించదు. దారి తప్పుతున్నాడు. అతడి కాళ్ళు ముళ్ళ కంపపైన పడుతున్నాయి. ముళ్ళు గుచ్చుకొని పడిపోతున్నాడు. అతడి కాళ్ళు రక్తసిక్తమైపోతున్నాయి. అతడి చుట్టూ భయంకరమైన అంధకారం అలుముకొని వుంది. పులులు, సింహాలు నలువైపులా తిరుగుతూంటాయి. పాములు నేలమీద పాకుతుంటాయి. అంధకారం మనలని మింగాలని చూస్తుంది. ఇంట్లో కూడా చీకటి నిండి వుంటుంది. అర్ధరాత్రప్పుడు ఒకటికి వెళ్ళడానికి లేస్తే పాము పైన కాలు పడిపోతుంది. పాము కాటు వేస్తుంది. అతను చచ్చిపోతాడు !"

ఈలాంటి నా మాటలువిని ప్రజలు ఎలా భయపడిపోయేవారో మీరు చూస్తూనే వున్నారు గదా ! మిట్ట మధ్యాహ్నం కూడా అంధకారాన్ని తల్చుకొని వణికిపోయేవారు. మనిషిని భయపెట్టటం ఎంత సులభం !

నా ప్రచారంవిని ప్రజలు బాగా భయపడి

పోయేవారు. అప్పుడు నేను మళ్ళీ ఇలా చెప్పేవాడిని.

"సోదరులారా నిజమే అంధకారం వుంది. కాని వెలుగుకూడా వుంది. ఆ వెలుగునే నేను మీకు ఇవ్వడానికి వచ్చాను మా సూర్యుని మార్కు టార్చిలైట్‌లో ఆ వెలుగువుంది. అది అంధకారాన్ని తరిమివేస్తుంది. కాబట్టి ఇప్పుడే సూర్యుని మార్కు టార్చిలైట్ కొనండి. అంధకారాన్ని పారద్రోలండి ఎవరికి కావాలో చేతులెత్తండి."

ఇక చూడండి! నా టార్చిలైట్లు అన్నీ చేతులమీద అమ్ముడుపోయేవి. నేను ఖుషీగ జీవితం గడిపేవాడిని.

అనుకొన్న మాట ప్రకారం అయిదేళ్ళు గడిచిపోయాయి మేము కలుసుకుందామనుకున్న రోజుకు, అదే సమయానికి, అదే స్థలానికి చేరుకొన్నాను అప్పట ఒకరోజంతా అతని కోసం ఎదురు చూసాను. అతడు రాలేదు ఏమైందీ! అతదేమైనా మర్చిపోయి వుంటాడా? లేక ఈ సారరహిత ప్రపంచాన్నే వదిలిపెట్టి వెళ్ళిపోయాడా? ఏమీ తెలియలేదు. అతడిని వెదుకుతూ బయలుదేరాను.

ఓ సాయంకాలం ఒక పట్టణపు వీధిలో నడిచి వెళ్తున్నాను, ఒక చోట ఒక అలంకరించబడిన వేదిక, దాని చుట్టూ పెద్ద పెద్ద బారీ లైట్లు వెలుగుతూ వుండడం చూశాను. నాలుగువైపుల లౌడిస్పీకర్లు తగిలించబడి వున్నాయి. వేదిక ముందు వేల కొలది స్త్రీ పురుషులంతా శ్రద్ధగా కూర్చుని వున్నారు. వేదికపైన అందమైన పట్టు వస్త్రాలు ధరించిన ఒక గొప్ప సాధువు ఆశీనుడై యున్నాడు. అతడు బాగా పుష్టిగా వున్నాడు. నునుపుగా పొడవుగా వున్న గడ్డం. వీపుపైన పడుతున్న పొడవైన జుట్టు. నేనూ ఆ ప్రేక్షక సమూహంలో ఒక మూలన కూర్చున్నాను. ఆ సాధు పురుషుడు అచ్చంగా సినిమా సాధువులాగే వున్నాడు. ఆయన

నవ్వుల పువ్వులు:

లోటు

ఒక ఫాదరీ చర్చిలో ప్రవచనాలు చెబుతున్నాడు

"ప్రభువు ఏ రూపాన్ని రూపొందించినా అందులో లోపం అంటూ వుండదు ఆయన రూపొందించిన ప్రతి వస్తువూ సంపూర్ణమైంది."

ప్రేక్షకుల మధ్యనుంచి ఒక గూనివ్యక్తి లేచి నిలబడి. "అయ్యా! మరి నా రూపాన్ని గురించి మీ అభిప్రాయ మేమిటి?" అని వ్యంగ్యంగా ప్రశ్నించాడు

ఫాదరీ అతనివల్ల సానుభూతినికనబరుస్తూ "నేను చెప్పినదాంట్లో పొరపాటేమీ లేదు నాయనా, ప్రభువు నీకు సంపూర్ణమైన గూనిని ప్రసాదించాడు ఇందులో నాకేమీ లోటు కన్పించడం లేదు." అని ఫాదరీ సమాధానం చెప్పాడు.

[హిందీ రచన ఆధారం]

— దండమూడి కుసుమ

గారు గంభీర వాణితో ప్రవచించడం మొదలు పెట్టారు. ఆ మాట్లాడే తీరుచూస్తే ఏదో రహస్యమైన సందేశం ఎక్కడో ఆకాశపు మూలనుంచి తన చెవుల్లోపడుతున్నట్టు, దానిని ఆయన మాకు వినిపిస్తున్నట్టు, అనిపించింది.

"మానవుడు అజ్ఞానాంధకారంలో

కొట్టుమిట్టాడు చుండటం ఈనాడు నేను చూస్తూన్నాను. వారి మనస్సులు ఆరిపోయిన జ్యోతులలా వున్నాయి. అసలీ కలియుగమే అంధకార మయం. ఈ సర్వ గ్రాహ్యమైన అంధకారం విశ్వాన్నంతా తన గుప్పెట్లో ఇముడ్చుకొని వుంది. నేటి మానవుడు ఈ అంధకారం చూసి గాబరా పడుతున్నాడు. అతనికి మార్గాంతరం తోచడంలేదు. వారి ఆత్మలన్నీ అంధకారంలో మునిగి వున్నాయి. వారి అంతర్నేత్రాలు కాంతి హీనమై పోయాయి. వారి ఆత్మ భయాందోళనతో ఘోషిస్తున్నది."

ఇలా ఆయన మాట్లాడుతూ పోతున్నాడు. ప్రజలు శ్రద్ధగా వింటున్నారు. నాకు నవ్వు వస్తూవుంది. ఆపుకున్నా ఆగడంలేదు. ఒకసారి అణచుకోలేక నవ్వేశాను. ప్రక్కనున్న శ్రోతలు నా వైపు కొరకొరా చూశారు.

ఆ సాధుపుంగవుడు తన సందేశాన్ని ముగిస్తూ "సోదర సోదరీమణులారా! భయపడకండి! అంధకార మున్నచోటనే వెలుగుంది. అంధకారంలోనే వెలుగు కిరణ ముంది వెలుగు బయట ఎక్కడో లేదు దానిని మీలోనే చూడండి ఆరిపోయిందన్న మీలోని జ్యోతిని తిరిగి వెలిగించండి. మీలో ఆ శాశ్వత జ్యోతిని తిరిగి వెలిగించాలని కోరుతున్నాను. మా "సాధనా మందిర్" లో ప్రవేశించి ఆ జ్యోతిని మీలో వెలిగించు కోండి"

ఇక చూడండి, నేను కిలకిలా నవ్వలేకుండా వుండలేకపోయాను. చుట్టుపట్ల శ్రోతలు నన్ను మెడపెట్టి వెనక్కి నెట్టారు. నేను వేదిక దగ్గరకు వెళ్ళి నిలబడ్డాను.

సాధుపుంగవుడు వేదికదిగి కారులోఎక్కుతున్నాడు. నేను అతడివైపు పరిశీలించి చూసాను. గడ్డం బాగా పెరిగివున్నందున నేను కొంచెం జంకాను. కాని నాకు గడ్డం లేదుగదా! నేను యథాప్రకారంగానే వున్నాను గదా! నన్ను అతడు గుర్తించాడు.

"ఒరేయ్, నివా!" అన్నాడు. నేను గుర్తించి మాట్లాడబోయేంతలోనే నా చేయి పట్టుకొని కారులోకి లాగేశాడు. మళ్ళీ నేను మాట్లాడబోగా "బంగళా కెళ్ళేసంతవరకూ మౌనం. మళ్లీ అక్కడే ఆత్మజ్ఞానాన్ని గురించి చర్చిద్దాం" అన్నాడు. కారులో డ్రయివరు వున్నాడుగదా అనే విషయం నాకు గుర్తు వచ్చింది. బంగళాకు చేరుకొని వాడి అట్టహాసం చూసాను. ఆ వైభవాన్ని చూసి కొంచెం జంకాను కాని వెంటనే జాగ్రత్తపడి వాడితో ముఖాముఖీ మాట్లాడాను.

"ఎరా, నీవు పూర్తిగా మారిపోయావేం!" అన్నాను. మార్పు అనేది జీవిత సత్యం. అది అనంతమయినది. సహజమైనది" అన్నాడు గంభీరంగా.

"ఒరేయ్, నీ వేదాంతాన్ని కట్టిపెట్టు. అయిదేండ్లలో ఇంత సంపద ఎలా సంపాదించావో చెప్పరా" అని సూటిగా అడిగేడు.

"ఈ అయిదేండ్లలో నీవేమి చేస్తూ వచ్చావో చెప్పరా" అన్నాడు.

"నేను వీధి వీధి తిరిగి టార్చిలైట్లు అమ్ముతూ వచ్చాను. ఇది కూడా టార్చిలైట్లు అమ్మే వ్యాపారమేనా? నిజంచెప్పు!" అని అడిగాను.

"నీకు అలా ఎందుకు అనిపిస్తూంది?"— అతని ప్రశ్న.

"నేను చెప్పే మాటలే నీవూ చెప్తూ వున్నావుగదా! నేను బట్టబయలుగా చెప్తూ వున్నాను. నీవు గూఢంగా చెబుతున్నావు. నేను అంధకారం. భయంచూపి టార్చిలైట్లు అమ్ముతూ వచ్చాను నీవు కూడా అంధకారాన్ని గురించి చెప్పి భయపెడుతున్నావు గదా! కాబట్టి నువు కూడా టార్చిలైట్లు అమ్ముతుండవచ్చు." అన్నాను.

"నీకు నా సంగతి అర్థం కావడంలేదు.

నాకు టార్చిలైట్లు అమ్మవలసిన అగత్య మేముంది? నేను సాధువును సన్యాసిని, జ్ఞానిని కదా?" అన్నాడు.

నీవు ఏమి చెప్పినాసరే, నీవు అమ్మేది టార్చిలైట్, సందేహం లేదు ఎందువల్ల నంటావా? మనిద్దరం ఉపన్యాసాలూ ఒక్కే విధంగా వున్నాయి జ్ఞాని కావచ్చు, సాధువు కావచ్చు, సన్యాసి కావచ్చు, ఎవడైనా సరే ప్రజలను అంధకారం చూపి భయపెడుతున్నాడంటే, వాడు తన కంపెనీ టార్చిలైట్లు అమ్ముకోజూస్తున్నాడనే అర్థం. నీలాంటివాళ్ళ దృష్టిలో ఎప్పుడూ అంధకారం అలముకొనే ఉంటుంది. నీలాంటి వాళ్ళలో నూటికి ఒక్కడైనా, ఎప్పుడైనా ప్రపంచంలో వెలుగువుందని చెప్పాడా? ఎప్పుడూ చెప్పలేదు ఎందుకు? ఎందుకంటే, అతడి కంపెనీ టార్చిలైట్లు అమ్ముకోవాలని గదా! నేను పట్టపగలే చీకటి వ్యాపించి వుందని చెప్పేవాణ్ణి. మరి నీవు ఏ కంపెనీ టార్చిలైట్లు అమ్ముతున్నావు?' అడిగాను

నా మాటలతో వాడు దారికొచ్చాడు. మామూలు ధోరణిలోనే నాతో అన్నాడు.

"నా కంపెనీ కొత్తదేమీ గాదురా, సనాతనమైందే"

"ఎక్కడుంది నీ దుకాణం. ఒకటి రెండు చూపిస్తే చూస్తాం. నా సూర్యుని మార్కు టార్చిలైట్లు కంటే. నీ లైట్లు బాగా అమ్ముడుపోతున్నాయా?"

"నా టార్చి"కి దుకాణమంటూ బజారులో ఏమీ లేదురా. అది చాలా సూక్ష్మమైంది కాని దానివల్ల వచ్చే విలువ చాలా ఎక్కువ. నీవు ఒకటి రెండు రోజులుంటే నీకు అంతా వివరిస్తా నన్నాడు.

సాపింది నేను రెండు రోజులు అతని వద్ద వుండిపోయాను. మూడో రోజు సూర్యుని మార్కు టార్చిలైట్ల పెట్టెను ఎక్కడో పారేసి కొత్త పని మొదలు పెట్టాను. అంటూ అతడు తన కథను ముగించి గడ్డము నిమురుకోవడం మొదలు పెట్టాడు.

"ఇంకెంత, ఇంకొక నెల ఆలస్యం" అన్నాడు.

"అయితే, ఇప్పుడేం పని చేస్తావు?" అని అడిగాను

"పని అదే, అంటే టార్చి అమ్మడం. కంపెనీ మాత్రమే మార్చేశాను." అంటూ తనదారి పట్టాడు.

సుఖం

భానోదయం అయినా
ఇంకా బెడ్ మీద పడుకొన్న
దొరబాబులకు
నిద్రమత్తు వదల్లేదు,
మానవత్వానికి మసిపూసి
బాధ తలను వదిలేసి
నైట్ డ్రస్సులో
తన శరీర సుఖం కాలూకు
ఈస్ట్‌మన్ కలర్ లో
కలలు కంటున్న
దొరబాబులకు
సూర్యోదయం అయినా
తన జీవితం పట్ల
ఇంకా జ్ఞానోదయం మటుకు
కల్గటం లేదు.

— రేవా నాగేశ్వరరావు

★

నూతన జీవితం

వి. వి. సుబ్రమణ్యేశ్వరరావు

అలంకరణ చేసి మాధవిని గదిలోకి పంపారు. తలయెత్తి భర్త ముఖంలోకి చూచింది. ఆ చూపులు చాలా తీక్షణంగా పదునుగా వున్నాయి. క్రోధంవల్ల చిన్న కళ్ళలో ఎర్రజీరలు తొంగిచూస్తున్నాయి.

"ఈ పెళ్ళంటే నీకేమాత్రం యిష్టం లేదు అవునా?" అన్నాడు శ్రీధర్ కఠినంగా. "నీకు యిష్టం లేకపోవుటకు కారణం నా అందం హుం.... నన్నెవరు యిష్టపడతారు — లోతుకు పీక్కుపోయిన దవడలు — పొడుచుకొచ్చిన ముక్కు — గుంటకళ్ళు — పెద్ద పెదవులు — నల్లగా — సన్నగా — వుంటాను. అవునా?" శ్రీధర్ అడిగాడు.

"మీ అందాన్ని మీరే వర్ణించుకుంటున్నారు." మాధవి అపహాస్యం చేస్తూన్నట్టు అన్నది.

"ఏదో పెద్దలు ఏడుస్తారని నన్ను చేసుకున్నట్టున్నావు చూడు మాధవీ! ప్రతి స్త్రీలాగే ప్రతి పురుషుడు తన భార్య తనని మరెవ్వరూ ప్రేమించలేనంతగా ప్రేమించాలని, ఆమె మనస్సు తన మనస్సు ఒకటై పోవాలని, ఇరువురి తనువులు ఏకమవ్వాలని కోరుకోవడం తప్పు కాదేమో! కాని అలా జరగడం నా జీవితంలో జరగని పని. నువ్వు నన్ను ప్రేమించలేవు. నా తోటి జీవితాన్ని సహించలేవు. నీకు యిష్టం లేనప్పుడు నేను నీ ప్రేమ కావాలని అర్థించే బలహీనుడను కాదు. నీకై నువ్వు నన్ను కోరే వరకూ నిన్ను తాకను. నిన్ను బాధించను" కొంచెంసేపు ఆగి మళ్ళీ అన్నాడు.

"నువ్వు కూడా విన్నావనుకుంటాను. పెళ్ళికూతురు ముఖం చూడు ఎలా ముడుచుకుపోయిందో, తలంబ్రాలు విసురుగా పోస్తున్నది. మాంగల్యం కడుతుంటే అలా కన్నీళ్ళు కారుస్తుందేం? ఈ పెళ్ళి జరగటం ఆ అమ్మాయికి యిష్టము లేదేమో!" అన్నాడు నెమ్మదిగా చంద్రుని కమ్ముకునే మబ్బులను చూస్తూ....

"వాళ్ళే కాకి ముక్కుకు దొండపండని అనడం కూడా వినలేదేమో!" హేళనగా అన్నది మాధవి. "నిజానికి మిమ్మల్ని చేసుకోవడం నాకిష్టం లేదు. మా వాళ్ళందరు మీలో ఏదో గొప్పతనం చూశారట. మంచి ఉద్యోగంలో ఉన్నారట. మగవాడు అనే ఆకారం ఉంటే చాలు పెళ్ళాడటానికి అన్నారు ఇవన్నీ వాళ్ళభిప్రాయాలు. వారందరినీ ఎదిరించే ధైర్యం నాకు లేదు. అందుకే మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నాను. మీ పొందును సహించను. సహించలేను. అందుకు నా అంతరంగము ఒప్పుకోదు. అందుకే మీరు నన్ను మా యింట్లోనే వదిలెయ్యండి. ఏదో ఉద్యోగం చేసుకుంటూ నా బ్రతుకు నేను బ్రతుకుతాను." అంది మాధవి కిటికీలోనించి చంద్రుని చూస్తూ. ఆమె ముఖంలో ఎలాంటి భావమూ తొంగి చూడలేదు ఆ క్షణంలో....

"నువ్వనుకున్నంత సులభం కాదు ఒంటరిగా బ్రతకడం. మీ వాళ్ళందరు నన్ను అపార్థము చేసుకుంటారు. మొగుడిని వదిలేసిన ఆడదాన్ని ఈ సమాజం ఎలా

చూస్తుందో నీకు తెలియనిది కాదు. నువ్వు నిందలు పడటం నా కిష్టం లేదు. అందుకే నిన్ను నా వెంట తీసుకు వెళతాను. నీకు ప్రత్యేకమైనగది ఏర్పాటు చేస్తాను. అందులో నుంచి బయటికి రాకుండా నా ముఖం కూడ చూడకుండా కాలం గడపవచ్చు. ఈ ఒక్క రాత్రి ఎలాగో గడుపు" అన్నాడు గంభీరంగా శ్రీధర్.

అవసరం లేదు. నేను వెళ్ళిపోతాను." పట్టుదలగా అన్నది మాధవి.

"ప్లీజ్, కొంచెం ఆలోచించు. నీ జీవితం నవ్వులపాలు చేసుకొని నా జీవితాన్ని నవ్వుల పాలు చేయకు." అన్నాడు శ్రీధర్.

మరేమీ అనలేక పోయింది మాధవి. దుప్పటి పరుచుకొని గచ్చు మీద నిద్ర పోయింది. మరుసటిరోజు ఇద్దరూ ప్రయాణ మయ్యారు. శ్రీధర్ మాధవిని తాకటానికి ఇష్టపడలేదు. అందుకే, టిక్కెట్లకని మాధవి కంటే ముందుగా రైల్వేస్టేషన్ కెళ్ళాడు. ఫస్ట్‌క్లాసు టిక్కెట్టుకొనే తాహతున్నప్పటికీ తను నిగ్రహం కోల్పోవచ్చుననే భయంతో థర్డ్‌క్లాస్‌లో కూర్చున్నారు. మాధవి మౌనంగాని ర్లిప్తంగావున్నది. శ్రీధర్ ముఖం గాఢంగా అలుముకున్న నల్లమబ్బులా వుంది. అసలు మాధవి శ్రీధర్‌ని చూట్టానికి ప్రయత్నం చెయ్యలేదు. హైదరాబాద్ స్టేషన్ వచ్చింది. స్టేషన్ బయటికివచ్చి ఆటోలో కూర్చున్నారు. ఆటో పావుగంటలో ఒద్దికగా తీర్చిదిద్దినట్లుగా వున్న డాబాముందు ఆగింది.

మాధవి కాంపౌండు వాల్ దాటి లోపలకు నడిచింది. అశోకవృక్షాలు స్వాగతం చెబుతున్నట్లుగా ఇరువైపులా నిల్చున్నాయి. సాయంత్రపు నీరెండ చెట్ల ఆకులపైన వింతగా పరుచుకుంది. రకరకాల పూల మొక్కలతో అందంగా వుంది తోట. గుమ్మం దగ్గిర నడివయస్సు స్త్రీ హారతి పట్టుకు నిల్చుంది. హారతి పూర్తిగా తీసుకో కుండానే విసురుగా లోపలికి అడుగు పెట్టింది మాధవి.

సింపుల్‌గా వుంది గది. మధ్యలో పెద్ద సైజు టీపాయ్. దానిమీద అందముగా హంసలతో పెయింట్ చెయ్యబడిన ఫ్లవర్ వాజ్, దానిలో పెద్ద పెద్ద లిల్లీ పూలగుత్తులు ఆకులతోనిండి ఎంతో అందముగావున్నాయి. గచ్చుమీద సీతలు కనిపిస్తున్నాయ్. లోపల నాలుగు గదులున్నాయి. ఒకప్రక్క గది ముందు నీలిరంగు కర్టెన్. దానిమీద రాధా మాధవుల చిత్రం ఎంబ్రాయిడరీ చేయబడి వున్నది.

"రాజమ్మా! స్నానానికి నీళ్ళతోడు" అని ఆ నడివయస్సు స్త్రీని అవతలకి పంపి. బంగారు బొమ్మలా నిల్చునివున్న మాధవిని చూస్తూ అన్నాడు శ్రీధర్ గంభీరంగా "అది నీగది. అక్కడ నీకు రాజమ్మ ద్వారా అన్ని సౌకర్యములు జరుగుతాయ్. అందులో నుంచి నువ్వు బయటికి రావలసినవసరం వుండదు."

అంతావిని తలవూపుతూ గదిలోకి అడుగు పెట్టింది మాధవి. ఐదు నిముషాల తర్వాత స్నానంచేసి లేత ఆకుపచ్చరంగు చీర కట్టుకొని సేమ్ కలర్ జాకెట్టు, బొట్టులతో అలంకరించుకొన్నది. ఆమె శరీర ఛాయకు చాలా అందముగా సరిపోయింది. ఆమె అలంకరణ. మిర్రర్‌టేబుల్ వద్ద ప్రక్క ప్రక్కనే కుర్చీలు, రెండు పళ్ళాలు చూచి "రాజమ్మా! ఆ పళ్ళాలు దూరముగా జరుపు" అంది కఠినంగా. రాజమ్మ ఆశ్చర్యపడుతూ మాధవి చెప్పినట్లు చేసింది. భోజనమైన తరువాత తన గదిలోకివచ్చి నవల చేతికి తీసుకుంది. నవల చదువుతూనే ఆలోచిస్తూ ఎప్పటికో నిద్రపోయింది ఆ రాత్రి.

* * *

మర్నాడు ఉదయం పాలగ్లాసు తీసుకు వచ్చింది రాజమ్మ మాధవి గదిలోకి.

"పాలు నిన్నెవరు తీసుకు రమ్మన్నారు. నేను పాలు తాగను. బోర్నవిటా తీసుకురా"

అని కోపంగా రాజమ్మను తిప్పిపంపించింది

మాట్లాడకుండా వెళ్ళిపోయింది రాజమ్మ.

చీటికిమాటికి రాజమ్మ మీద విసుక్కోవడం మాధవికి అలవాటయిపోయింది. మాధవికి నవల్సు చదివి చదివి విసుకుపుట్టింది. ఒక రోజు హఠాత్తుగా ఒక ఆలోచన వచ్చింది. మహిళా మండలిలో మెంబరయితే తనకు కావలసినంత కాలక్షేపం అనుకుంది మాధవి తనలోతాను. ఈ ఆలోచనతోనే మరునటిరోజు మాధవి మహిళా మండలి సభ్యురాలయింది.

వారంరోజుల తరువాత "రాజమ్మా! మాధవిని పిలు" అన్నాడు శ్రీధర్.

ఆమె కళ్ళలో భయం కనిపించింది. అయినా "అమ్మగారూ, అయ్యగారు పిలుస్తున్నారు". అంది కర్టెన్ దాటునించి నెమ్మదిగా.

"నేను క్యాంప్‌కు వెళుతున్నాను ఇరవై రోజుల వరకురాను. ఈ మూడువందలు ఖర్చులకు వుంచు" అంటూ మూడువందలు టేబిల్ పైన పెట్టాడు.

"ఆ, ముష్టి మూడువందలు మీదగ్గరే వుంచుకోండి" అంది విసురుగా.

మౌనంగా మరో రెండువందలుతీసి అందులోచేర్చి వెళ్ళిపోయాడు శ్రీధర్.

ఈమధ్య మాధవికి క్షణంతీరిక వుండటం లేదు. మహిళా మండలి వార్షికోత్సవ సందర్భముగా నాటకాలు మేనేజ్ చేస్తూ దానికి కావలసిన ఏర్పాట్లన్నీ తానే స్వయంగా చూసుకుంటోంది. అందరి మధ్య ఉత్సాహంగా పాలరాతి బొమ్మలా హుషారుగా తిరుగుతోంది. మరునటి రోజు మాధవికి జ్వరం వచ్చింది. ఆ రోజు కన్నతల్లిలా, స్నేహితురాలుగా ఎంతో ఆప్యాయంగా సేవ చేసింది రాజమ్మ. ఆ ఆప్యాయతను కొలవటం మాధవికే తెలియదు.

జానకి తప్ప మహిళా మండలి స్త్రీలలో ఎవ్వరూ రాలేదు మాధవిని చూడటానికి. ఆప్యాయంగా పలకరించి వెళ్ళింది జానకి. జానకి వచ్చినందుకు కొంచెం ఉపశాంతిని పొందింది మాధవి. "ఈవిడ భర్త గురించేనా ఆ రోజు ఎంతో అసహ్యంగా స్త్రీలోలుడు అనుకున్నారు. పైగా ఈవిడ ఆస్తి చూచి చేసుకున్నాడుట" అనుకుంది. ముఖాన్ని ఏడ్పుంటాయి. నల్లగా, పొట్టిగా, చిన్న జడ వేసుకొని అనాకారిగా వున్నా ఎంత మంచి మనసు అనుకుంది.

మాధవి మర్నాడు పదిగంటలకు మహిళా మండలికి వెళ్ళింది. గదిలో అడుగు పెట్టబోయి, ఏవో మాటలు వినిపించి, అక్కడే ఆగిపోయింది. "విన్నావా సుజాతా...మాధవి భర్త నల్లగా, అసహ్యంగా వుంటాడట. అందుకే అతగాడిని ఈమె దగ్గరకు రానివ్వదట." తన అందాన్ని ఎప్పుడూ డబ్బాలా పొగిడే ఒక స్థూలకాయ సుందరి అంటోంది పెద్దగా "మొన్న వార్షికోత్సవంలోమాధవి, జానకిభర్త చాలా సేపు మాట్లాడుకున్నారు." అంది ఒక గొంతు. "ఆఁ... ప్రేమపాఠాలు నేర్పుకుంటున్నారేమో!" అంది మరో బొంగురు గొంతు. ఆ మాటలువిని, అక్కడ నిలవలేక ఆఫీసురూమ్‌కు వెళ్ళి తన మెంబరుషిప్‌కు రిజైన్ యిచ్చి, పరుగులాంటి నడకతో బయటికి వచ్చింది మాధవి.

మనశ్శాంతి దొరుకుతుందేమో అని జానకి యింటికి వెళ్ళింది మాధవి. ఇల్లు చాలా బాగుంది అనుకుంటూ గదిలోనికి అడుగు పెట్టింది. జానకి భర్త రామారావును చూసి అక్కడే ఆగిపోయింది.

"జానకి కోసం వచ్చారనుకుంటాను. లోపల వుండి వెళ్ళండి." నవ్వుతూ అన్నాడు రామారావు.

"అరే లేదే!" ఆశ్చర్యపడుతూ మధ్య గదిలోకి వచ్చిన మాధవితో రామారావు "తలుపుకు అడ్డంగా నిలబడి" జానకి మార్నింగ్ షోకి వెళ్ళింది ఇప్పుడు రాదు. నీ అందము, నా అందము సమన్వయం చెందితే ఎంత బాగుంటుందో" విలన్‌లా

నవ్వుతూ అన్నాడు.

"ఛీ దుర్మార్గుడా ! సిగ్గులేదూ ! సాటి స్త్రీని ఎంత నీచంగా ఊహిస్తున్నావు' అంది, పూడుకు పోయిన గొంతుతో

"నీ సంగతి తెలుసు మాధవీ.... నీ భర్త అందంగా లేడని అతడిని దరిచేర నియ్యవుట. నేం ఫర్వాలేదు. ఇక్కడ ఏం జరిగిన ఎవ్వరికీ తెలియదు. ఈ ఒక్కసారికి.... ప్లీజ్"

"ఛీ అడ్డుతొలుగు ఇన్నాళ్ళు నీవు మంచి వాడిననుకున్నాను. ఇంత నీచున వనుకోలేదు. ఏదో గొప్ప వాడివని అనాకారిని చేసుకొని సుఖ పెడుతున్నావని అనుకున్నాను. కాని నువ్వు స్త్రీలోలుడవని అనుకోలేదు" అంది ఆవేశముగా మాధవి భయంతో ఆమె గుండెలు అదురుతున్నాయి

"నువ్వు అబలవు ఎన్ని యుగాలు మారినా మగువలు అబలలే మాధవీ" అంటు మీదకు వస్తున్న రామారావును దగ్గరలో వున్న ఫ్లవర్ వాజ్ తీసి గురిచూసికొట్టి, ఒక్కపరుగున తలుపు తీసుకొని బయటికి వచ్చింది. ఇంటికి చేరి తన గదిలోకి వెళ్ళి దిండు తడిసేలా ఏడ్చింది మాధవి.

* *

"ఇదే మాయిల్లు" చెప్పింది మాలతి ఆ మేడ ముందు ఆగి.

"బావుంది" పరికిస్తూ అన్నది మాధవి. మహిళామండలిలో తన సభ్యత్వానికి రిజైన్ యిచ్చినా కొంతమంది మంచి స్నేహితులను వదులుకోలేకపోయింది మాధవి.

"లోపల కూడా చూద్దువుగా" గేటు తోసుకుని లోపలకు నడచింది మాలతి. మాలతి వెనుకే మాధవి.

వారికి ఎదురుగా వచ్చాడు. మూర్తి. మూర్తి మాలతి భర్త. నల్లగా, బొగ్గులా వున్నాడు లోపలికి పీక్కుపోయిన కళ్ళు. దేగ ముక్కు. సాగిన చెవులు. అగ్లీగా వున్నాడు.

"మావారు" పరిచయం చేసింది మాలతి.

నమస్కారము చేశాడు మూర్తి కాని మాధవి ప్రతి నమస్కారం చేయలేదు. మాలతిని, మూర్తిని మార్చి మార్చి చూస్తూ నిలుచుంది

"వెళ్ళొస్తా మాలతీ !" నవ్వుకుంటు వెళ్ళిపోయాడు మూర్తి.

కూర్చో మాధవీ" లోనికి వెళ్ళిన తరువాత తనొక కుర్చీలో కూర్చుంటూ ఎదురుగా వున్న మరో కుర్చీని చూపిస్తూ అన్నది మాలతి.

కూర్చుంది మాధవి

మాలతి అన్నది నవ్వుతూ "మూర్తిని పరిచయం చేసనప్పుడు నీ కన్నుల్లో ఆశ్చర్యం తొంగి చూడడం చూశాను ఆయనను ఎలా చేసుకున్నానని కదూ నీ అనుమానం"

తల వూపింది మాధవి

"కాలేజీలో చదివేటప్పుడు మే మిద్దరం ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోవాలనుకున్నాం. కాని మా యింట్లోవాళ్ళు ఒప్పుకోలేదు. ఆయనను చేసుకుంటానంటే అంత అనాకారివాడిని ఎట్లా చేసుకుంటావ్ చేసుకుని జీవితాంతం ఎలా భరిస్తావ్ అన్నారు. కాని నేను వారి మాటల్ని లెక్క చెయ్యలేదు. ఆయన మనసు నాకు తెలుసు. నేను ఆయన ప్రాణాన్ననీ తెలుసు. అందుకే వారందర్నీ ఎదిరించి ఆయనను చేసుకున్నాను చాలామంది ఆశ్చర్యపోయారు మా జంటను చూసి. చాలా మంది నాముఖానే అడిగారు. బంగారు బొమ్మలా వున్నావ్. ఆయన్ని ఎలా చేసుకున్నావని. అలా అడిగినవారందరికీ వాళ్ళ అక్కడే మూయించాను నిజం మాధవీ ... అందాన్ని మనం ఏమి చేసుకోగలం ? అందం శాశ్వతం కాదని తెలిసికూడా దానికే మనం ఎక్కువ ప్రాముఖ్యతయిచ్చి సంసారాలు నాశనం చేసుకోవడం అర్థంలేనిపని. అందంగా

వున్న భర్తలు ఎంతమంది తమ భార్యలను బాధలు పెట్టటంలేదు. ఎక్కడో ఎందుకు సుమిత్ర తెలుసుకదూ అడిగింది.

తెలుసన్నట్టు చూసింది మాధవి.

"సుమిత్ర తనభర్త అందగాడని ఆయన అందంచూస్తుంటే తనకే జెలసీగా వుంటుందని చెబుతుంటుంది. ఆయన ఆమెవైపు సరిగ్గా చూడడు ఇంకా ముగ్గురు, నలుగురు స్త్రీలతో సంబంధంవుంది. రోజూ తాగి యింటికవచ్చి సుమిత్రను చావకొడతాడు. కోటి తనని బాధ పెడుతున్నా ఆమె తన భర్త అందాన్ని గురించి రోజూ చెప్పుకొంటూ వుంటుంది. పిచ్చిదానికి అందమైన భర్తతో ఆమె ఏం సుఖ పడుతున్నది. అందుకే నేను ఈ అందానికి ప్రాముఖ్యత యివ్వను. ఆయన నన్ను విడిచి క్షణం వుండలేరు. ఎక్కడికి వెళ్ళినా యిద్దరం కలిసి వెళ్ళవల సిందే. తలనొప్పిగా వుంది పడుకుంటే విల విల్లాడిపోతారు. ఆయనగురించి చెప్పాలంటే మాటలు చాలవు మాధవీ."

మాధవి విస్తుపోయి చూసింది మాలతిని.

"ఇంతకీ మా యిల్లు పూర్తిగా చూడలేదు కదూ! అంటూ లేచి నిల్చుంది మాలతి.

మాధవి కూడా నిల్చుంది.

ఇంతలో-

బయట ఆటో ఆగినచప్పుడు వినిపించింది.

ఇద్దరూ అటువైపు చూశారు.

గేటు నెట్టుకుని లోపలకు వచ్చింది ఎవరో ఒకామె. మొదట్లో గుర్తుపట్టలేదు గాని తరువాత యిద్దరూ గుర్తించారు ఆమెను.

"సుందరి" ఆశ్చర్యంగా ఇద్దరూ ఒకేసారి అన్నారు. ఆమె లోపలకి వచ్చింది.

"నిన్ను గుర్తించలేదు....ఏమిటిలా అయిపోయావ్" అడిగింది మాలతి.

"స్మాల్ పాక్స్ వచ్చింది" నిర్జీవంగా నవ్వుతూ చెప్పింది సుందరి.

ఆమె ముఖం నిండా గుంటలు నల్లగా వికృతంగా వున్నాయి. మనిషి సన్నగా పీలగా అయిపోయింది. ముఖంలో చలాకీ లేదు ప్రేతకళ ఆమె ముఖాన్ని కప్పివేసింది. ఒకప్పుడు ఆమె తను అందమైన దాన్నని మిడిసిపడేది. అగ్లీగా వుండేవాళ్ళతో మాట్లాడేది కాదు. ఇప్పుడు ఆమె అందం పతనమైన శిల్పంలా వుంది.

ఆమెను చూస్తుంటే భయం వేసింది నెల రోజుల క్రితం వరకు పాలరాతి బొమ్మలా వున్న సుందరి ఇప్పుడెలా అయింది. తనకి కూడా స్మాల్‌పాక్స్ వస్తే తన అందం కూడా....ఆ పైన ఊహించలేక పోయింది మాధవి.

సుందరిని చూస్తూ అక్కడ నిలువలేక "వెళ్ళొస్తాను మాలతీ" అంటూ చకచకా బయటకు నడిచింది.

రాజమ్మ వచ్చే సరికి చేతుల్లో ముఖం దాచుకొని కళ్ళు వాచేలా ఏడుస్తుంది మాధవి. జరిగిందంతా రాజమ్మకు చెప్పింది మాధవి.

"అయ్యగారు చాలామంచి వారమ్మా ఆయన రూపం నలుపైనా మంచి మనస్సున్న మనిషి. అటువంటి వారు మీకు భర్త కావడం మీ అదృష్టం అమ్మగారూ" అంటూ కళ్ళు తుడిచింది. రాజమ్మ తల్లిని మరపిస్తూ.

పదినిముషాల తర్వాత.

"నాకు నెలలు నిండినయ్ అమ్మగారూ, పుట్టింటికి వెళ్ళి కాన్పు చేయించుకుని రావాలి" అంది ముఖం మీద నవ్వు తెచ్చుకుంటూ రాజమ్మ

"వెళ్ళిరా రాజమ్మా" అంది సంతోషంతో. అప్పుడు తెలిసింది మాతృత్వము లోని విలువ, దాని ఆనందము మాధవికి.

"మరి ఎట్లా వెళతానో ! అయ్యగారి విషయం" అంటూ ఆగింది "నిజమే రాజమ్మా నువెళ్ళితే నీలా ఆప్యాయతగా ఆయనను చూచే దెవరు" అంది మాధవి

ఆ గొంతులో ఆదుర్దాను గమనించి "మీరెంత పిచ్చివారండీ ! ఈ సంఘములో అందరు మిమ్మల్ని గౌరవంగా చూడాలంటే

మీరు అయ్యగారిలో పూర్తిగా ఏకమైపోవాలి చూడమ్మా. అయ్యగారు లాంటి వ్యక్తులు వుండరమ్మా! మీరేవో కథలు చదువుతారు. అవి కల్పనలేనని మీకు తెలుసు బ్రహ్మదేవుడుమాత్రం అలాంటి బొమ్మలకి ప్రాణం పొయ్యాడు. ఒకవేళ పోసినా, మనస్సుని బీభత్సంగా సృష్టిస్తాడు. చిన్న జ్వరాలకి బలియైపోయే అశాశ్వతమైన అందముకన్నా ఎలాంటి బీభత్సాలకి, పెను తుపానులకు మారనటువంటి మంచి మనస్సు వున్న వ్యక్తి అయ్యగారు." అలా చెప్పి వెళ్ళిపోతున్న రాజమ్మనుపిల్చి తను కట్టుకొనే చీరనుయిచ్చింది.

తను చెప్పదల్చుకొన్న మాటలు చెప్పి ఆనందముతో కాళ్ళకు నమస్కారము చేయబోయిన రాజమ్మను "నీ ఉన్నతమైన సంస్కారమును చేరుకోవాలంటె నేను నీ అంత పెరగాలి. అప్పుడే నాకా అర్హత" లేవదీసింది మాధవి. ఆ గొంతులో పశ్చాత్తాపం ప్రస్ఫుటంగా కనిపించింది రాజమ్మకు.

రాజమ్మ వెళుతున్నవైపే చూస్తూ నిల్చుంది మాధవి

* * *

రాత్రి ఎనిమిది గంటలయింది. కర్టెన్ మీద రాధా మాధవుల చిత్రాన్ని తీక్షణగా చూస్తోంది తన జీవితాన్ని ప్రేమమయము చేసుకోవాలని ఊహిస్తూ. ప్రశాంతతను భంగపరచిన టకటక బూట్లు చప్పుడు విని పించి తలత్రిప్పిచూసింది.

శ్రీధర్ !

"ఏమండి" అంటూ ఎంతో ఆప్యాయముగా పలకరించాలని ప్రయత్నించింది మాధవి. కాని పిలువలేకపోయింది. తన గది లోకి వెళ్ళిపోయాడు శ్రీధర్.

పరుగున తన గదిలోకి వెళ్ళింది మాధవి దెబ్బతిన్న పులిలా.

తరువాత ఎప్పటికో శ్రీధర్ గదిలోకి వెళ్ళింది. ప్రయాణ అలసటతో నిద్రపోతున్నాడు శ్రీధర్

"అబ్బ ! ఈయనలో ఎంత మార్పు వచ్చింది... గుండ్రని ముఖం ఆకళ్ళలో ఏదో వింత అందము యిమిడి వుంది. ముక్కు అందముగా ముఖమునకు సరిపోయినట్లున్నది. చామన ఛాయేకాని అందము అంతా మూర్తీభవించి వున్నది. వీరినేనా అన్ని మాటలు అన్నాను" అనుకుంటూ, అదిరే గుండె దిటవు చేసుకొని "లేవండి" అంటూ

ప్రగతి

చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
3 నెలలకు	7_80	8_50
6 నెలలకు	15_60	17_00
12 నెలలకు	31_20	34_00

భుజంమీద చెయ్యి వేసింది. వేడిగా వుంది. నుదురుమీద చెయ్యి వేసి చూసింది. వేడిగా వుంది. వెంటనే డాక్టరుకు ఫోన్ చేసింది.

"టైఫాయిడ్. ఆదరణతో చూసే వ్యక్తి సపర్యలు కావాలి" అన్నాడు డాక్టరు. డాక్టరుకి కూడా తెలుసు శ్రీధర్‌ని మాధవి సరిగా చూడదని.

"డాక్టర్" అంటూ దెబ్బ తిన్నట్లుగా చూసింది మాధవి.

"రంగుటద్దాలనుండి చూసే తత్వానికి స్వస్తి చెప్పాను డాక్టరుగారూ! వారు నా ప్రాణం." కోపంగా అంది.

మాట్లాడకుండా ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చి వెళ్లాడు డాక్టర్.

ఆ నాటి నుంచి పదిహేను రోజులవరకు నిద్రాహారాలు మాని శ్రీధర్‌కు సేవ చేసింది. మళ్లీ మామూలు మనిషి అయ్యాడు శ్రీధర్. మాధవి ఆప్యాయముగా చూస్తూ టైమ్‌కి టానిక్ పోయిస్తూ ప్రాణానికి ప్రాణంగా చూచుకుంది. పదిహేను రోజులలో శ్రీధర్ ఎవ్వరూహించలేనంతగా పుష్టిగా అందంగా తయారయ్యాడు. భర్తనుచూసి సంతృప్తిగా నవ్వింది మాధవి

•

అద్దము ముందు నిల్చుని తల దువ్వుకుంటూ — "ఈ చిన్న కళ్లలో ఇంత అందం, మొఖంలో ఈ కళ, ఈ శరీరములో ఇంత మెరుపు. ఇదివరకటి కంటె డబల్ అయ్యాను. కారణం ఏమిటో" చిలిపిగా మాధవివైపు చూస్తూ అన్నాడు శ్రీధర్.

"ఏమో. నాకు తెలీదు" అంది మాధవి.

"నే చెప్పనా" అడిగాడు శ్రీధర్.

"చెప్పండి" అంది నవ్వుతూ.

"ఆదరణ అనే టాబ్లెట్స్ — ఆప్యాయత అనే ఇంజక్షను — ప్రేమనే టానిక్ — వాడావుగా. అందువల్లనే ఈ మార్పు. సెకండ్ షోకు వెళదాము వస్తావా? లేక ఈ అనాకారితో ...." మాటలు పూర్తి కాక ముందే తన పొడుగాటి వేళ్ళతో శ్రీధర్ పెదవులను కప్పివేసింది మాధవి.

"అలాంటి మాటలు ఎప్పటికీ అనకండి. నాలో మార్పును గమనించారుగా" అంది చాలా నెమ్మదిగా — బాధపడుతూ.

నవ్వుకుంటూ స్కూటర్ స్టార్ట్ చేసి బయలు దేరాడు నిండుగా పరిపూర్ణత సిద్ధించిన గృహిణిలా కన్పించింది శ్రీధర్‌కి మాధవి ఆ క్షణంలో

శ్రీధర్ ఆ మలుపు తిరిగే వరకూ నిల్చుని లోపలకు వెళ్ళింది మాధవి. సాయంత్రం వరకు భర్తకోసం ఎదురుచూస్తూ కూర్చుంది.

ఆఫీసునుంచి వస్తున్న శ్రీధర్‌కు వాకిలి దగ్గర స్వాగతం పలుకుతున్నట్లు నిల్చున్నది మాధవి. చంద్రుని చూసిన కలువలాగా ఉప్పొంగి పోయింది ఆనందములో అతనిని చూసి

"అలసి వచ్చిన ఆఫీసరుగారు అందుకోండి మా చేతికాఫీ" అంది కొంటెగా నవ్వుతూ శ్రీధర్ లోపలకు రాగానే కాఫీ అందిస్తూ.

"మనసు మార్చుకొన్న సతీమణీ అందుకో ఈ చిన్న ప్రెజెంట్. మన నూతన జీవితానికి కానుకగా" అంటూ ఎరుపు పట్టుచీరను మాధవి భుజముల వారగా వేసి దగ్గరికి తీసుకున్నాడు. గువ్వలా ఒదిగి పోయింది మాధవి శ్రీధర్ కౌగిలిలో.



రాబిన్‌హుడ్

కోనే నాగ వెంకట ఆంజనేయులు

(గతసంచిక తరువాయి)

రాజుగారు తన వాగ్దానాన్ని నిలుపుకున్నారు. ఆయన ఆజ్ఞ ప్రకారం సైనికులు రాబిన్‌హుడ్‌ని పట్టుకోవడానికి ప్రయత్నించలేదు. రాబిన్‌హుడ్ అతని అనుచరులు హాయిగా అడవికి చేరుకున్నారు. నలభై రోజుల వరకూ వాళ్ళనెవరూ పీడించలేదు. నలభై రోజుల తరువాత రాజుగారు ఏ విధంగానైనా రాబిన్‌హుడ్‌ని, అతని అనుచరుల్ని పట్టుకోమ్మని, లేకుంటే ఉద్యోగము వదులుకోవల్సి ఉంటుందని నాటింగ్‌హామ్ కొత్వాలుని హెచ్చరించారు.

కొత్వాలు ముందునుంచీ రాబిన్‌హుడ్ మీద కోపంగా ఉన్నాడు కదా! అతని కుమార్తె కూడా రాబిన్‌హుడ్ మీద చాలా కోపంగా ఉంది. ఎందుచేతనంటే మొదటిసారి పోటీలో రాబిన్‌హుడ్ తను గెలుచుకున్న బంగారు బాణాన్ని తనకు యివ్వకుండా మేరియన్‌కి యిచ్చాడని ఆమెకు కోపం. ఆ రోజునుండీ ఆమె ఎలాగైనా రాబిన్‌హుడ్ మీద పగ తీర్చుకోవాలని ప్రయత్నించ సాగింది.

ఒకరోజున పాడైపోయిన పాత్రలు బాగుచేసే వాడొకడు కొత్వాలు గారింటికి వచ్చాడు. అతని పేరు మిడిల్. వాడు పెద్ద కోతల రాయుడు. వాడు పనికంటే కబుర్లు ఎక్కువ చెబుతాడు. పాత్రలు బాగుచేస్తూ వాడు, "నాకు గాని రాబిన్‌హుడ్ కనబడితే వాడు జీవితాంతం గుర్తుంచుకొనేలా బుద్ధి చెబుతాను." అన్నాడు.

కొత్వాలు కుమార్తె అక్కడే కూర్చొని ఉంది. "నువ్వుగాని రాబిన్‌హుడ్‌ని పట్టుకోగలిగితే నువ్వు కోరినంత ధనం బహుమతిగా యిస్తాను." అన్నదామె.

మిడిల్ యిలాంటి అవకాశం కోసమే ఎదురు చూస్తున్నాడు. వాడు వెంటనే అందుకు ఒప్పుకుని రాబిన్‌హుడ్‌ని పట్టుకోవడానికి అడవికి బయలుదేరాడు. షేర్‌వుడ్ అడవిని సమీపిస్తుండగా అతనికి ఒక యువకుడు ఎదురయ్యాడు.

అతను మిడిల్‌ని, "ఏమయ్యా! ఎవరు నువ్వు? ఎక్కడి నుంచి వస్తున్నావు?" అనడిగాడు.

"నేను రాబిన్‌హుడ్ అనే బందిపోటు నాయకుడిని పట్టుకోవడానికి వచ్చాను. నాకు కొత్వాలుగారి కుమార్తె రాజముద్ర వేసివున్న ఆజ్ఞాపత్రాన్ని కూడా యిచ్చింది. నా పేరు మిడిల్." అని సమాధానం చెప్పాడు.

"అలాగా! ఏదీ ఆ ఆజ్ఞాపత్రం. ఒకసారి చూసి యిస్తాను." అన్నాడా యువకుడు.

"ఇవ్వను. ఆ పత్రం నేనెవ్వరికీ చూపించదలుచుకోలేదు. నువ్వుగాని రాబిన్‌హుడ్‌ని పట్టుకోవడంలో నాకు సాయం చేశావంటే కొత్వాలుగారితో చెప్పి నీకు కూడా మంచి బహుమానం యిప్పిస్తాను." అన్నాడు మిడిల్.

ఆ యువకుడు నవ్వి, "అలాగే; దారి మధ్యలోయిలాంటి మాటలు మాట్లాడుకోవడం బాగుండదు. రా! ఈ ప్రక్కనే సారాయి దుకాణం ఉంది. అక్కడికి వెళ్ళి మాట్లాడు కుందాం." అన్నాడు.

యిద్దరూ సారాయిదుకాణంచేరుకున్నారు. మిడిల్ పెద్ద త్రాగుబోతు ఒకటి తరువాత ఒకటి చొప్పున చాలా సీసాల సారాయి త్రాగి వేశాడు. కాని ఆ యువకుడు తను మాత్రం కొంచెం మాత్రమే త్రాగి మత్తెక్కకుండా చూసుకున్నాడు. అతను రాబిన్‌హుడ్‌ని ఎలా పట్టుకోవాలో మిడిల్‌కి చెప్తున్నాడు ఈ వల పన్నితే రాబిన్‌హుడ్ సరాసరి వచ్చి వలలో చిక్కుకుంటాడు అని చెప్తున్నాడు. మిడిల్ ఆ ఉపాయాలన్నీవిని చాలా ఆనందిస్తున్నాడు వాటికి రాబిన్ హుడ్‌ని పట్టుకోవడం చాలా తేలికైనపనిఅని అనిపించ సాగింది. ఆ ఆనందంలో వాడు చాలాఎక్కువగా త్రాగివేశాడు. కొద్దిసేపట్లోనే అతను మత్తుగా తూలసాగాడు. సమయంచూసి ఆ యువకుడు మిడిల్ జేబులోంచి రాజుగారిచ్చిన ఆజ్ఞాపత్రం సంగ్రహించి వెంటనే అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

కొంచెంసేపట్లో మిడిల్‌కి తెలివివచ్చింది. కాని యింకా అతనికి మత్తువదల్లేదు. "ఊఁ ఏం చెప్తున్నావు నువ్వు? రాబిన్ హుడ్‌ని," ఎలా పట్టుకోవాలి అంటూ ఏదేదో వాగసాగాడు. యింతలో మత్తు దిగి ఉలిక్కిపడి అతను చూట్టూ చూసి, "అరే! ఎక్కడికి వెళ్ళావయ్యా! అరే! జేబులో రాజుగారిచ్చిన ఆజ్ఞాపత్రం లేదేమిటి? ఎవరో దుర్మార్గుడిలా ఉన్నాడే? ఏమయ్యా! యిప్పటి వరకూ నాతో కలసి త్రాగిన యువకుడు ఏడీ?" అని దుకాణదారుణ్ని అడిగాడు మిడిల్.

(సశేషం)

రేడియో ఎందుకు?

— యం. పద్మాదేవి

రేడియో కొనుక్కున్నాం, షోగ్గా ఇంట్లో పెట్టుకున్నాం అనగానే సరికాదు. దానిని సరిగ్గా ఉపయోగించుకోవడం, దానివల్ల మనకి లాభం ఉండేటట్లుగా చేసుకోవడం నేర్చుకోవాలి ఎదుటి వాళ్ళకి ఉందికదా అని వాళ్ళకంటే ఎక్కువ ఖరీదు పెట్టికొనేసి, సమయం. సందర్భంలేకుండ, వినాలనివున్నా లేకపోయినా, పరభాషా పక్షపాతంలేకుండా, అర్థం అయినా కాకపోయినా ఆరవై నాలు గంటలూ పెట్టుకొని రెట్టింపు కరెంటు బిల్లుతో తాము నష్టపడుతూ, అందరికీ వినపడుతోందా లేదా అన్నట్టు ఫుల్ సౌండ్‌తో ఎదుటి వారిని బాధ పెట్టే ఆ రేడియో ఎందుకు చెప్పండి?

ఇంట్లో రేడియోవున్నమాట మరచిపోయి పక్కింటి రేడియో వినపడేసరికి తటాలున గుర్తుకొచ్చి దానికి పోటీగా పెద్ద సౌండ్‌తో

ఆన్ చేసి అటు అదీ వినపడకుండా, ఇటు ఇదీ వినపడకుండా గందరగోళం సృష్టించే ఆ రేడియో ఎందుకు చెప్పండి? ఇంట్లో రేడియో దుమ్ముకొట్టుకుపోతున్నా దాని ముఖం చూడకుండా "అబ్బ ఏం తోచడం లేదు. బోర్‌గా వుంది" అంటూ అమ్మలక్కలతో బాతాఖానీ కొట్టి వృథాగా కాలంగడుపుతూ రేడియో వల్ల లాభం ఏమీ పొందకపోగా పై పెన్నుదండగ చేసే ఆ (ఫారెన్) రేడియో ఎందుకు చెప్పండి?"

ఈ నాడు మనం విజ్ఞాన, వికాసాల కోసం ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నాం. గడప దాటితే డబ్బు నీళ్ళలా ఖర్చయిపోయే ఈ రోజుల్లో సుఖంగా ఇంట్లో కూర్చుని రేడియో వింటూ విజ్ఞానం సంపాదించవచ్చు, వినోదం పొందవచ్చు. పైగా ఆదాకూడా చేయవచ్చు. రేడియో న్యూస్ వింటే పేపర్ కొనే అవసరం అంతగా ఉండదు. హిందీ పాఠం, సంస్కృత పాఠం ఇలాంటివి (కొత్త) శ్రద్ధగా ఓపిగ్గా వింటే డబ్బు పోసి ట్యూషన్ చెప్పించుకోవలసిన బాధ తప్పుతుంది. ఎవరికైనా నేర్చుకోవాలి అన్న శ్రద్ధ ఉండాలేకాని అన్ని తరగతులవారికీ కావలసిన కార్యక్రమాలు, తెలియని క్రొత్తక్రొత్త విషయాలు ఎప్పటికప్పుడు ప్రసారమవుతూనే ఉంటాయి. అవన్నీ మనం విన్నప్పుడే రేడియో సార్థకత. కొంతమంది రేడియో వేసిన తరువాత దానంతట దాన్ని వదిలేసి వీళ్ళు కబుర్లలో పడిపోతారు. వాళ్ళు వినరు సరికదా వినేవాళ్ళని విననివ్వరు. రేడియో వింటే తెలిసే విషయాలు కబుర్లలో తెలుస్తాయా అని వివరంగా ఆలోచించేవారు ఆ పని చెయ్యరు.

ఇక ఈ కాలంలో రికార్డ్స్ అంటే అందరూ చెవి కోసుకొనేవారే. అందులో స్టూడెంట్స్ విషయం చెప్పక్కర్లేదు. రేడియోలో రికార్డ్స్ వచ్చే టైములన్నీ కంఠతా వాళ్ళకి. రికార్డ్స్ వచ్చినంతసేపు శ్రద్ధగా వినేసి ఆపైన వింటే "పాపం" అన్నట్టు టపీమని దానినోరు కట్టేస్తారు. రేడియో ఎందుకు అని ఎవరైనా అడిగినా "రికార్డ్స్ వినడానికి" తడుముకోకుండా జవాబు చెప్పేస్తారు. దానివల్ల ఇంకేం ప్రయోజనం లేనట్టు. ఎప్పుడైనా వింటేగా దాని ప్రయోజనం తెలియడానికి.

అలాగే ఇంకా కొంతమంది ఉంటారు. రేడియో వింటూనే చదువుకుంటూ ఉంటారు. అటు వింటున్నారో తెలియదు, ఇటు చదువుకుంటున్నారో తెలియదు. అందులో ఏ ఒక్క పనిచేస్తున్నా రెండోది నిష్ప్రయోజనమే కదా.

ఒక టైమంటూ లేకుండా ఎప్పుడుపడితే అప్పుడు రేడియో వాగుతూ ఉంటే మనకి దానిమీద ఉన్న విలువ తగ్గిపోతుంది. అవసరమున్నంత వరకు దాన్ని ఉపయోగించుకున్ననాడు దాని విలువ, ప్రయోజనం రెండూ అర్థమవుతాయి. అసలు మనకి రేడియో ఒక మంచి స్నేహితుని లాంటిదని చెప్పినా తప్పులేదనిపిస్తుంది. ఒంటరిగా బాధపడేవారికి, మనసు చికాగ్గా ఉండి, ప్రశాంతత కోరుకొనేవారికి, ఖాళీసమయాల్లో బోర్ కొట్టేవారికి స్నేహమయి రేడియో. చిన్న సౌండ్ పెట్టుకొని రేడియో వింటూ కూర్చుంటే ఎటువంటివారికైనా కాలం ఇట్టే గడిచిపోతుంది. అటువంటి స్నేహమయి నందించిన మాధ్యానికి మనం ఋణపడి ఉన్నాం.

Edited, Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd by M. Nagabhushanam, at Swatantra Art Printers, Vijayawada-4.

Regd. No. H/VJ-5 PRAGATHI ILLUSTRATED WEEKLY